# శుభోదయం

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

అమరావతి,హైదరాబాద్, సంపుటి : 01, సంచిక : 244, పేజిలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు ( 9491020055) సోమవారం - 18 - నవంబర్ - 2024


### బంగ్లాదేశ్‌పై ఆంక్షలు విధించాలి..
## ట్రంప్‌ని కోరనున్న భారత అమెరికన్లు..




ఢిల్లీ: హిందువులతో పాటు మైనారిటీలపై దాడులకు పాల్పడుతున్న బంగ్లాదేశ్ ప్రభుత్వంపై చర్యలు తీసుకోవాలని భారతీయ అమెరికన్లు కోరుతున్నారు. ఈ మేరకు బంగ్లాదేశ్‌పై ఆర్థిక ఆంక్షలు విధించడంతో పాటు చర్యలు తీసుకోవాలని వచ్చే ఏడాది ఏర్పాటు కాబోతున్న ట్రంప్ అడ్మినిస్ట్రేషన్‌ని, యూఎస్ కాంగ్రెస్‌ని సంప్రదించడానికి భారతీయ అమెరికన్లు

### జీ -20 సమ్మిట్ కోసం బయలుదేరిన
## ప్రధాని మోడీ..మూడు దేశాల్లో పర్యటన..



ఢిల్లీ: ప్రధాని నరేంద్రమోడీ బ్రెజిల్‌లో జరిగే జీ-20 సమ్మిట్ కోసం బయలుదేరారు. బ్రెజిల్ సహా గయానా, నైజీరియా దేశాల్లో పర్యటించనున్నారు. గతేడాది జీ-20 సమావేశానికి భారత్ ఆతిథ్యం ఇచ్చింది. 17 ఏళ్ల తర్వాత భారత ప్రధాని నైజీరియాలోలో పర్యటించబో తున్నారు. 5 దశాబ్దాల తర్వాత ఒక భారత ప్రధాని గయానకు

### సునీతా విలియమ్స్‌ను రక్షించడానికి
## నేను అంతరిక్ష కేంద్రానికి వెళ్లవచ్చు.. బైడెన్ సరదా వ్యాఖ్యలు



మా ఆవిడ నన్ను అంతరిక్షానికి పంపిస్తానంటోందని చమత్కరించిన అమెరికా అధ్యక్షుడు

పెరూ అధ్యక్షుడు జెగ్రాతో మాట్లాడుతూ ద్వైపాక్షిక సమావేశంలో సరదా వ్యాఖ్యలు

## నేను మహారాష్ట్ర వచ్చింది ఓట్లు అడిగేందుకు కాదు పవన్ కల్యాణ్



మహారాష్ట్రలో నవంబరు 20న అసెంబ్లీ ఎన్నికలు

ఎన్డీయే అభ్యర్థుల తరఫున పవన్ కల్యాణ్ ప్రచారం

నేడు డెగ్లూరు సభకు హాజరు

అమరావతి: ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ నేడు మహారాష్ట్రలో ఎన్డీయే అభ్యర్థుల తరఫున ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. మహారాష్ట్రలోని డెగ్లూరులో జరిగిన ఎన్నికల సభలో పవన్ కల్యాణ్ మరాఠీలో ప్రసంగించి అందరినీ ఆశ్చర్యానికి గురిచేశారు. మిగతా..2లో

# 2029 ఎన్నికలకు ఇప్పటి నుంచే సిద్ధమవుతున్నాం

- మూడు పార్టీలను పవన్ కల్యాణ్ కలిపారన్న చంద్రబాబు
- ఎన్నికల ఫలితాలు ఏకపక్షంగా వస్తాయని ముందే ఊహించామని వ్యాఖ్య
- కూటమి సుదీర్ఘకాలం కొనసాగుతుందన్న చంద్రబాబు



అమరావతి: ప్రధాని మోదీ తమ నాయకుడని, ఆయన నాయకత్వంలో తామంతా ముందుకు సాగుతామని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఢిల్లీలో జరుగుతున్న హిందుస్థాన్ టైమ్స్ లీడర్ షిప్ సదస్సులో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. గత నెలలో హర్యానా సీఎం ప్రమాణస్వీకారం జరిగిన తర్వాత ఎన్డీయే కూటమి సీఎంలతో మోదీ భేటీ అయ్యారని... ఆ సమావేశం నాలుగు గంటల సేపు కొనసాగిందని చంద్రబాబు తెలిపారు. 2029 ఎన్నికలకు ఏ విధంగా సమాయత్తం కావాలని ఆ సమావేశంలో మోదీ అందరి అభిప్రాయాలను తీసుకున్నారని చెప్పారు. ఏపీలో 2029 ఎన్నికల కోసం తాము ఇప్పటి నుంచే సమాయత్తమవుతున్నామని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి, వ్యతిరేకత వచ్చిందని చంద్రబాబు అన్నారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకుండా పవన్ కల్యాణ్ టీడీపీ, జనసేన, బీజేపీలను కలిపారని చెప్పారు. దాని ఫలితాన్ని ఎన్నికల్లో మనం చూశామని అన్నారు. ఏపీ ఎన్నికల ఫలితాలు ఏకపక్షంగా వస్తాయని తాము ముందుగానే ఊహించామని చెప్పారు. కూటమిలో ఎలాంటి సమస్యలు లేవని... అందరం కలిసికట్టుగా ముందుకు సాగుతామని అన్నారు. కూటమి సుదీర్ఘకాలం పాటు కొనసాగుతుందని చెప్పారు. సోషల్ మీడియాలో విపరీత ధోరణులు కనిపిస్తున్నాయని... మహిళలను కించపరిచే విధంగా పోస్టులు పెడుతున్నారని చంద్రబాబు మండిపడ్డారు. అలాంటి వారిని ఉపేక్షించకూడదని అన్నారు.

### భారీ నీటి ప్రాజెక్ట్‌లకు
## రూ.15,513 కోట్లు..



చిన్న ప్రాజెక్టులకు రూ.1,227 కోట్లు..

టిడ్కో ఇళ్ల నిర్మాణాలపై శాసన సభలో చర్చ కొనసాగుతోంది

జలవనరులు శాఖ మంత్రి రామానాయుడుతో రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్‌రెడ్డి భేటీ

శ్రీనివాసపురం, అడవిపల్లె రిజర్వాయర్ బ్యాలెన్స్ పనులు పూర్తికి 156 కోట్లు మంజూరు చేయాలి మిగతా..2లో

## హైదరాబాదీల చైతన్యానికి శిరసు వంచి పాదాభివందనం చేస్తున్నా : కేటీఆర్



హైదరాబాద్ : అసెంబ్లీ ఎన్నికల్లో హైదరాబాద్ ప్రజలు చూపించిన చైతన్యానికి శిరసు వంచి పాదాభివందనం చేస్తున్నా అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. 24 నియోజకవర్గాల్లో ఒక్క సీటు ఇతర పార్టీలకు ఇవ్వకుండా బీఆర్ఎస్ పార్టీని గెలిపించడం గొప్ప విషయమని కేటీఆర్ అన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని పలువురు కాంగ్రెస్ నేతలు బీఆర్ఎస్ పార్టీలో చేరిన సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. హైదరాబాద్ ప్రజల చైతన్యానికి శిరసు వంచి పాదాభివందనం చేస్తున్నా. రాష్ట్ర వ్యాప్తంగా జిల్లాల్లో కొందరు మోసపోయారు. కానీ హైదరాబాద్ వాళ్లు మాత్రం మోసపోలేదు. మిగతా..2లో



## నా దగ్గర డబ్బుల్లేవు కానీ.. అసెంబ్లీలో ఏపీ సీఎం చంద్రబాబు ఇంట్రెస్టింగ్ కామెంట్స్

అమరావతి: గత ప్రభుత్వం ఆర్థిక ఉగ్రవాదాన్ని సృష్టించిందని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. వారు సంపద సృష్టించే ఒక్క పని కూడా చేయలేదని.. పెట్టుబడులు పెట్టేందుకు వస్తే తరిమేశారని ఆరోపించారు. తాము అధికారంలోకి వచ్చేసరికి మిగతా..2లో

## గీత కార్మికులకు త్వరలో మోపెడులు..

గుడ్ న్యూస్ చెప్పిన పొన్నం ప్రభాకర్

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లో గీత కార్మికులకు కాటమయ్య రక్షక కవచ్ కిట్లను పంపిణీ

తాటి చెట్టు నుండి పడి గీత కార్మికులు చనిపోతున్నారనే ఈ కాటమయ్య కిట్ తయారు చేశారు




హైదరాబాద్: గీత కార్మికులకు మంత్రి పొన్నం ప్రభాకర్ గుడ్ న్యూస్ చెప్పారు. ఆర్థిక ఇబ్బందుల దృష్ట్యా.. వచ్చే ఏడాది మార్చ్ తర్వాత గీత కార్మికులకు మోపెడులు ఇస్తాం తెలిపారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లో గీత కార్మికులకు కాటమయ్య రక్షక కవచ్ కిట్లను పంపిణీ చేసిన మంత్రి మాట్లాడుతూ.. తాటి చెట్టు నుండి పడి గీత కార్మికులు చనిపోతున్నారనే ఈ కాటమయ్య కిట్ మిగతా..2లో

## ప్రధాని నరేంద్ర మోడీ పాకిస్థాన్‌కు పరోక్షంగా సవాల్

- ఉగ్రవాదులు భారత్‌ను భయ పెట్టలేరు..
- ఉగ్రవాదులు తమ ఇళ్లలో కూడా సురక్షితంగా ఉండలేకపోతున్నారు
- ఈ రోజు నేను 26/11 దాడికి సంబంధించిన నివేదికలను ఎగ్జిబిషన్‌లో చూశా



ఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోడీ పాకిస్థాన్‌కు పరోక్షంగా సవాల్ విసిరారు. ఉగ్రవాదులు తమ ఇళ్లలో కూడా సురక్షితంగా ఉండలేకపోతున్నారన్నారు. భయం భయంగా జీవించాల్సిన పరిస్థితి ఏర్పడిందని మోడీ అన్నారు. హిందూస్థాన్ టైమ్స్ లీడర్‌షిప్ సమ్మిట్‌లో ప్రధాని ఉగ్రవాదం, అభివృద్ధి, ప్రభుత్వ విధానాలపై కూలంకషంగా చర్చించారు. సదస్సు ప్రాంగణంలో ప్రదర్శించిన 26/11 ముంబాయి పేలుళ్ల కథనాలను వీక్షించిన ఆయన ఆ ఘటనపై స్పందించారు. "ఈ రోజు నేను 26/11 దాడికి సంబంధించిన నివేదికలను ఎగ్జిబిషన్‌లో చూశాను. ఆ సమయంలో ఉగ్రవాదం భారతీయులకు పెద్ద ముప్పు. ప్రజలు సురక్షితంగా లేరని భావించారు. కానీ ఇప్పుడు పరిస్థితి మారింది. ఇప్పుడు ఉగ్రవాదులు తమ సొంత ప్రదేశాల్లో కూడా సురక్షితంగా లేరు. భయంభయంగా బతుకుతున్నారు. ఇక, వారు మనల్ని భయపెట్టలేరు" అని ఆయన అన్నారు. మిగతా..2లో




## గుజరాత్ గులాంలుగా మారారు.. శిండే..

- మహారాష్ట్రలో ప్రజా తీర్పును ఏక్ నాథ్ శిండే అజిత్ పవార్ కాలరాశారు
- తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ చేసింది
- మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించాం
- ఏడాది కాలంలో తెలంగాణలో 50 వేల ప్రభుత్వ ఉద్యోగాలిచ్చాం



## మూసీ యుద్ధం.. సీఎం రేవంత్ రెడ్డి ఛాలెంజ్‌ను స్వీకరించిన కిషన్ రెడ్డి..

- తెలంగాణ రాజకీయాల్లో మూసీ యుద్ధం మరో లెవల్
- ఈనెల ఎనిమిదో తేదీన నల్గొండ జిల్లాలోని మూసీ నదీ పరీవాహక ప్రాంతంలో పాదయాత్ర
- మూసీ పునరుజ్జీవానికి అడ్డుపడితే బుల్డోజర్లతో తొక్కిస్తాం
- కిషన్ రెడ్డితో పాటు, బీజేపీ ఎంపీలు ఈటెల రాజేందర్, లక్ష్మణ్, కొండ విశ్వేశ్వర్ రెడ్డి ఇతర నేతలు మూసి ఏరియాలోని 20 ప్రాంతాల్లో రాత్రి బస మిగతా..2లో

## ఆ రైతులకు ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు..

- వరంగల్లోని కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం
- రాష్ట్ర ప్రభుత్వ రోడ్లు భవనాల శాఖ కార్యదర్శి డాక్టర్ జ్యోతి బుద్ధ ప్రకాష్ ఉత్తర్వులు జారీ
- కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కులో భూములు కోల్పోయిన రైతులకు శుభవార్త
- ప్రభుత్వ ఉత్తర్వులతో రైతుల్లో సంతోషం




హైదరాబాద్: కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కుకు భూములు ఇచ్చిన రైతులకు శుభవార్త చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి. వరంగల్లోని కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని తాజాగా ఇచ్చిన ఉత్తర్వులతో స్పష్టం చేశారు. 2024 జూన్ 29న ముఖ్యమంత్రి రేవంత్ వరంగల్ జిల్లాకు వచ్చిన సందర్భంగా టెక్స్టైల్ పార్కుకు భూములు ఇచ్చిన రైతులకు ఇంటి స్థలంతో పాటు కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, ఇల్లు మంజూరు చేయాలని నిర్ణయించారు.

వారికి ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు ఉత్తర్వులు

ఈ మేరకు 863 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తూ ఉత్తర్వులిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ రోడ్లు భవనాల శాఖ కార్యదర్శి డాక్టర్ జ్యోతి బుద్ధ ప్రకాష్ మిగతా..2లో

## బంగ్లాదేశ్‌పై ఆంక్షలు విధించాలి..
# ట్రంప్‌ని కోరనున్న భారత అమెరికన్లు..

మొదటి పేజి తరువాయి

భారతీయ అమెరికన్లు కృషి చేస్తున్నారు. బంగ్లాదేశ్‌పై ఇటీవల డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆ దేశంలో హిందువులపై జరిగిన దాడుల్ని ఖండించారు. దీపావళి సందర్భంగా అక్కడ భారతీయ కమ్యూనిటీ సమావేశానికి హాజరైన ట్రంప్ బంగ్లాదేశ్ తీరును ఎండగట్టారు. హిందువులపై జరుగుతున్న హింసకు సంబంధించి బంగ్లాదేశ్‌కి వ్యతిరేకంగా ట్రంప్ వ్యవహరిస్తారనే భారతీయ అమెరికన్ డాక్టర్ భరత్ బరాయ్ విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. హిందువులపై దాడులు విషయంలో పరిస్థితి మెరుగుపడకుంటే ఆర్థిక ఆంక్షలను పరిశీలించే ధైర్యమున్న వ్యక్తి ట్రంప్ అని ఆయన అన్నారు. " వారి వ్యాపారంలో 80 శాతం వాటా కలిగిన వస్త్ర ఎగుమతులు నిలిచిపోతే, బంగ్లాదేశ్ ప్రజలు ఏం తింటారు..? మహ్మద్ యూనస్ తాత్కాలిక ప్రభుత్వం కేవలం సైన్యంచే నియంత్రించబడుతోంది. అతను కేవలం కీలు బొమ్మ. దేశాన్ని నియంత్రించేది సైన్యమే" అని బరాయ్ అన్నారు. అంతకుముందు దీపావళి వేడుకలకు హాజరైన ట్రంప్ మాట్లాడుతూ..కమలా, జోబైడెన్‌లు ఇద్దరూ ప్రపంచ వ్యాప్తంగా, అమెరికాలోని హిందువులను విస్మరించారని, వారు ఇజ్రాయిల్ నుంచి ఉక్రెయిన్ వరకు ఇబ్బందులు కలిగించారని, మేము అమెరికాను బలపరుస్తామని, శాంతిని తిరిగి తీసుకువస్తామని చెప్పారు. "బంగ్లాదేశ్‌లో మొత్తం గందరగోళ స్థితిలో ఉన్న హిందువులు, క్రైస్తవులు మరియు ఇతర మైనారిటీలపై దాడి మరియు దోపిడీకి గురౌతున్న అనాగరిక హింసను నేను తీవ్రంగా ఖండిస్తున్నాను" అని ట్రంప్ అన్నారు. రాడికల్ లెఫ్ట్, మత వ్యతిరేక ఎజెండా నుంచి మేము హిందూ అమెరికన్లను రక్షిస్తామని, మీ స్వేచ్ఛ కోసం పోరాడుతామని ట్రంప్ చెప్పారు.

## జీ -20 సమ్మిట్ కోసం బయలుదేరిన
# ప్రధాని మోడీ..మూడు దేశాల్లో పర్యటన..

మొదటి పేజి తరువాయి

ప్రధాని గయానకు వెళ్లడం ఇదే మొదటిసారి. ప్రధాని తన 5 రోజుల పర్యటనలో మొదటి రెండు రోజులు(నవంబర్ 16-17) నైజీరియాలో గడపనున్నారు. "నైజీరియా అధ్యక్షుడు బోలా అహ్మద్ టినుబు ఆహ్వానం మేరకు, పశ్చిమ ఆఫ్రికా ప్రాంతంలో మా సన్నిహిత భాగస్వామి అయిన నైజీరియాకు ఇది నా మొదటి పర్యటన. మా వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని పెంపొందించడానికి నా పర్యటన ఒక అవకాశంగా నిలుస్తుంది. ప్రజాస్వామ్యం, భాగస్వామ్య విశ్వాసం గురించి నేను భారతీయ సమాజాన్ని, నైజీరియాలోని స్నేహితులను కలవడానికి ఆసక్తిగా ఎదురు చూస్తున్నాను." అంటూ ప్రధాని ట్వీట్ చేశారు. నవంబర్ 18-19 తేదీల్లో బ్రెజిల్ అధ్యక్షుడు లూయిజ్ ఇనాసియో లులా డా సిల్వా ఆతిథ్యం ఇవ్వనున్న జీ+20 సమ్మిట్‌లో పాల్గొనేందుకు ప్రధాని తదుపరి బ్రెజిల్‌లోని రియో డి జెనీరోకు వెళతారు. ఆ తర్వాత ప్రధాని గయానాలో పర్యటించనున్నారు. 1968 తర్వాత ఒక భారత ప్రధాని ఈ దేశానికి వెళ్లడం ఇదే తొలిసారి. అక్కడ ప్రవాసులను ఉద్దేశించి ప్రసంగించడంతో పాటు గయానా పార్లమెంట్‌లో ప్రసంగిస్తారు. తన పర్యటనలో మోడీ 2వ ఇండియా-కారికోమ్ సమ్మిట్‌లో కరేబియన్ దేశాల నాయకులతో చర్చించనున్నారు.

## సునీతా విలియమ్స్‌ను రక్షించడానికి
## నేను అంతరిక్ష కేంద్రానికి వెళ్లవచ్చు.. బైడెన్ సరదా వ్యాఖ్యలు

అమెరికా : అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ నవ్వుల పువ్వులు పూయించారు. 5 నెలల క్రితం అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో (ఐఎస్ఎస్) చిక్కుకున్న వ్యోమగాములు సునీతా విలియన్స్, బారీ విల్మోర్‌లను రక్షించడానికి తాను అంతరిక్షానికి వెళ్లవచ్చంటూ సరదాగా వ్యాఖ్యానించారు. వారిద్దరినీ తాను వెనక్కి తీసుకురావచ్చంటూ చెప్పి అందర్నీ నవ్వించారు. పెరూ అధ్యక్షుడు డీనా బొలార్టే జెగ్రాతో శుక్రవారం జరిగిన ద్వైపాక్షిక సమావేశంలో అంతరిక్ష పరిశోధనలపై చర్చించిన సందర్భంలో బైడెన్ ఈ మేరకు చమత్కరించారు. "ప్రస్తుతం అక్కడ ఉన్న వ్యక్తి, ఫ్లోరిడా మాజీ సెనేటర్ (నాసా అడ్మినిస్ట్రేటర్ బిల్ నెల్సన్‌ను ఉద్దేశించి) నాకు చాలా సన్నిహిత స్నేహితుడు. నన్ను అంతరిక్షానికి పంపించేయమని అతడికి ఫోన్ చేసి చెబుతానంటూ మా ఆవిడ అంటుంది. నన్ను కట్టడి చేయడం కష్టంగా ఉందని ఆమె భావించిన ప్రతిసారీ అంతరిక్షంలోకి పంపిస్తానని చెబుతుంటుంది. అంతరిక్షానికి పంపిస్తారేమోనని నాకు కొంచెం ఆందోళనగా ఉంది. ఎందుకంటే తిరిగి తీసుకురావాల్సిన మన వ్యోమగాములు అక్కడ ఉన్నారు" అని జో బైడెన్ నవ్వుతూ చెప్పారు. ఇక అమెరికా, పెరూ అంతరిక్ష పరిశోధనలో పరస్పరం సహకరించుకుంటున్నాయని బైడెన్ అన్నారు. కాగా అంతరిక్ష వాహక నౌక 'స్టార్‌లైనర్'లో తలెత్తిన సాంకేతిక సమస్యల కారణంగా నాసా వ్యోమగాములు సునీతా విలియమ్స్, బారీ విల్మోర్ ఐఎస్ఎస్‌లో చిక్కుకుపోయారు. ఈ ఏడాది జూన్ నెల నుంచి వారు ఐఎస్ఎస్‌లోనే ఉన్నారు. బోయింగ్‌కు చెందిన స్టార్‌లైనర్ స్పేస్‌క్రాఫ్ట్‌ను జూన్ 5న ప్రయోగించగా.. జూన్ 6న స్పేస్ స్టేషన్‌లో దిగారు. ఇది 8 రోజుల మిషన్ అయినప్పటికీ స్టార్‌లైనర్ అంతరిక్ష నౌకలో హీలియం లీకేజీ, సాంకేతిక సమస్యల కారణంగా తిరుగు ప్రయాణం ప్రమాదకరమని శాస్త్రవేత్తలు అంచనా వేశారు. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో తిరిగి వారిని భూమికి తీసుకురానున్నారు.

## భారీ నీటి ప్రాజెక్ట్‌లకు
# రూ.15,513 కోట్లు..
# చిన్న ప్రాజెక్టులకు రూ.1,227 కోట్లు..

అమరావతి: ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలు కొనసాగుతున్నాయి.. అయితే, అసెంబ్లీలో కీలక తీర్మానం చేశారు మంత్రి నిమ్మల రామానాయుడు.. 2024-25 సంవత్సరానికి ఇరిగేషన్ ప్రాజెక్టులకు నిధుల కేటాయింపుపై అసెంబ్లీలో నోట్ ఆన్ డిమాండ్స్ ప్రవేశపెట్టారు మంత్రి నిమ్మల రామానాయుడు.. భారీ, మధ్య తరహా ప్రాజెక్ట్ లకు 15,513 కోట్ల రూపాయలు కేటాయింపు కోరుతూ తీర్మానం ప్రవేశపెట్టారు నిమ్మల.. అలాగే చిన్న నీటి తరహా ప్రాజెక్టులకు 1,227 కోట్ల రూపాయల నిధులు కేటాయింపు కోరుతూ మరో తీర్మానం ప్రవేశపెట్టారు.. ఇక, టిడ్కో ఇళ్ళ నిర్మాణాలపై శాసన సభలో చర్చ కొనసాగుతోంది.. మరోవైపు.. జలవనరులు శాఖ మంత్రి రామానాయుడుతో రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్‌రెడ్డి భేటీ అయ్యారు.. రాయచోటి నియోజకవర్గ నీటి సమస్యలపై చర్చించారు.. శ్రీనివాసపురం, అడవిపల్లె రిజర్వాయర్ బ్యాలెన్స్ పనులు పూర్తికి 156 కోట్లు మంజూరు చేయాలని కోరారు మంత్రి రాంప్రసాద్‌రెడ్డి.. కాగా, ఈ రోజు శాసన సభ సమావేశాలు ప్రారంభం కాగానే సభలో సంతాప తీర్మానం ప్రవేశపెట్టారు.. ఏపీ శాసనసభ మాజీ సభ్యులు కెంబూరి రామ్మోహనరావు, పాలపర్తి డేవిడ్ రాజు, రుద్రరాజు సత్యనారాయణ రాజు, అడుసుమిల్లి జయప్రకాష్, శ్రీమతి మాగుంట పార్వతమ్మ మరియు శ్రీ రెడ్డి సత్యనారాయణ మరియు మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మృతి పట్ల తీవ్ర విచారాన్ని వ్యక్తం చేస్తూ సంతాప తీర్మానం పెట్టారు.. మృతులకు సంతాపంగా రెండు నిముషాల మౌనం పాటించింది అసెంబ్లీ..

## నా దగ్గర డబ్బుల్లేవు కానీ.. అసెంబ్లీలో ఏపీ సీఎం చంద్రబాబు ఇంట్రెస్టింగ్ కామెంట్స్

రాష్ట్రం వెంటిలేటర్‌పై ఉందని అన్నారు. బడ్జెట్‌పై ఏపీ శాసనసభలో శుక్రవారం చంద్రబాబు మాట్లాడుతూ.. రాష్ట్రంలోని వ్యవస్థలను గాడిలో పెట్టేందుకు ప్రయత్నిస్తున్నామని చెప్పారు. తన దగ్గర డబ్బులు లేవు కానీ.. నూతన ఆలోచనలు ఉన్నాయని సీఎం చంద్రబాబు అన్నారు. ఆ నూతన ఆలోచనలతో సంపద సృష్టించి, పేదలకు పంచుతానని తెలిపారు. గత ఐదేళ్లలో వినూత్న రీతిలో దోపిడీ చేశారని ఆరోపించారు. వాళ్ల దోపిడీ కొనసాగించేందుకు వ్యవస్థలను కూడా నాశనం చేశారని అన్నారు. వైసీపీ చేసిన తప్పులు, అప్పులు రాష్ట్రానికి శాపంగా మారాయని మండిపడ్డారు. స్కామ్‌ల కోసమే స్కీమ్‌లను అమలు చేశారని విమర్శించారు. అమరావతి గొప్ప నగరంగా తయారుకాకుండా ఐదేళ్లు అడ్డుకున్నారని అన్నారు. రాష్ట్ర జీవనాడి పోలవరాన్ని దెబ్బతీశారని అన్నారు. నదుల అనుసంధానం పూర్తయితే రాష్ట్రంలో కరవు అనేదే ఉండదని స్పష్టం చేశారు. కన్నతల్లి శీలాన్ని శంకించేలా పోస్టులు పెట్టించారని ఏపీ సీఎం చంద్రబాబు మండిపడ్డారు. ఆడబిడ్డలను కించపరిచేలా పోస్టులు పెడితే ఉపేక్షించమని హెచ్చరించారు. మహిళలను కించపరిచేలా కూటమి నేతలు ఎవరూ పోస్టులు పెట్టరని.. పెట్టించబోరని తెలిపారు. ఒకవేళ అదే జరిగితే సొంతవాళ్లు అని కూడా చూడకుండా కఠినంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు.

## హైదరాబాదీల చైతన్యానికి శిరసు వంచి పాదాభివందనం చేస్తున్నా : కేటీఆర్

మొదటి పేజి తరువాయి



కాంగ్రెసోళ్ల మాటలు, వ్యవహారం తెలుసు కాబట్టి.. 24 నియోజకవర్గాల్లో మీ చైతన్యాన్ని చూపించారు. రాజేంద్ర నగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే పశ్చాత్తప పడే రోజు వస్తది. రాజకీయాల్లో హత్యలు ఉండవు.. ఆత్మహత్యలు మాత్రమే ఉంటాయి. మీరు గెలిపించిన ఎమ్మెల్యే రాజకీయంగా ఆత్మహత్య చేసుకున్నాడు తప్ప మీరు తప్పు చేయలేదు. మీరంతా పార్టీని వెన్నంటే ఉన్నారు. పార్టీలో ఇవాళ కార్తీక్ రెడ్డి పోరాట పటిమ ప్రదర్శిస్తున్నారు అని కేటీఆర్ పేర్కొన్నారు. మీ అందరితో ప్రార్థన ఒక్కటే.. అధికారంలో ఉన్నప్పుడు ప్రజలకు సేవ చేసే భాగ్యం కలుగుతుంది. కానీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రజల తరపున కొట్లాడి ప్రజల గుండెల్లో శాశ్వతంగా స్థానం సంపాదించుకునే అరుదైన అవకాశం ఉంటుంది. ఆ అవకాశం కార్తీక్ రెడ్డికి వచ్చింది. ఎంత గట్టిగా ప్రజల్లోకి పోతే.. అంత మేలు జరుగుతుంది. కార్తీక్ రెడ్డి.. మూసీ ప్రాజెక్టు వల్ల ప్రజలు బాధపడుతున్నారని తెలిపారు. దాదాపు ఐదారు వందల కుటుంబాలను కలిశాం. హిందూ ముస్లిం అనే తేడా లేకుండా.. మాకు ఎవరు మేలు చేస్తారో ఎవరు చేయరో అర్థం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. 40 ఏండ్ల నుంచి ఇండ్లు కట్టుకున్నాం.. ఇప్పుడేమో కబ్జాదారులు అని అంటున్నారు. అన్ని ట్యాక్స్‌లు కడుతున్నాం. కట్టంగా కూడా ఇవాళ దొంగలు, ఆక్రమణదారులు అని బద్నాం చేస్తున్నారని వారు వాపోయారు. బంగారం లాంటి భూమిని విడిచిపెట్టి పోవాలని కాంగ్రెసోళ్లు బెదిరిస్తున్నారు. కోట్ల ఆస్తి మా పిల్లలకు ఉండిపోతది అనుకుంటే.. ఈ దుర్మార్గుడు ఇట్లా చేస్తాడని ఊహించలేదని ఆవేదన వ్యక్తం చేశారని కేటీఆర్ తెలిపారు.

# గుజరాత్ గులాంలుగా మారారు.. శిండే..



హైదరాబాద్: శిండే.. అజిత్ పవార్ గుజరాత్ గులాంలుగా మారారని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మహారాష్ట్ర చంద్రాపూర్ నియోజవర్గం గుగ్గూస్ లో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ చేసిందని తెలిపారు. ?మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామన్నారు. ఏడాది కాలంలో తెలంగాణలో 50 వేల ప్రభుత్వ ఉద్యోగాలిచ్చామని క్లారిటీ ఇచ్చారు. ఈ దేశంలో గుజరాత్ సహా ఏ రాష్ట్రంలోనూ ఏడాది కాలంలో 50 వేల ఉద్యోగాలు ఇవ్వలేదన్నారు. మహారాష్ట్రలో ప్రజా తీర్పును ఏక్ నాథ్ శిండే అజిత్ పవార్ కాలరాశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. శిండే.. అజిత్ పవార్ గుజరాత్ గులాంలుగా మారారని కీలక వ్యాఖ్యలు చేశారు. చంద్రాపూర్ లో కాంగ్రెస్ అభ్యర్థి ప్రవీణ్ పడ్ వేకర్ ను 50 వేల మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఇక్కడ ప్రవీణ్ ను గెలిపిస్తే మీకు ఇక్కడ ఒక అన్న ఉంటారు హైదరాబాద్ లో మరో అన్నగా నేను ఉంటా అన్నారు. ఇక నేడు ఇక రెండోరోజు ఆదివారం ఉదయం నాగ్‌పూర్ నుంచి నాందేడ్ చేరుకుంటారు. నయగావ్, భోకర్, షోలాపూర్? నియోజకవర్గాల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారు. ప్రచారం అనంతరం అక్కడి నుంచి మళ్లీ హైదరాబాద్ కు తిరిగి రానున్నట్లు తెలుస్తుంది. ఈ నెల 20న జరగనున్న మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో అధికార మహాయుతి, ప్రతిపక్ష మహా వికాస్ అఘాడీ కూటమి మధ్య హెూరాహెూరీ పోరు సాగుతోంది. ఈ నేపథ్యంలో అధికార ఎన్డీయే కూటమి, విపక్ష ఇండియా కూటమి గెలుపు కోసం శతవిధాలా ప్రయత్నిస్తున్నాయి. కాంగ్రెస్ తరపున ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తదితరులు ప్రచారం చేస్తున్నారు. ఎన్డీయే కూటమి తరపున ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హెూంమంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు నడ్డా, యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ ప్రచారం చేస్తున్నారు. తెలుగువారు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో సీఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్‌కు చెందిన రాష్ట్ర మంత్రులు, ఎంపీలు ప్రచారంలో పాల్గొంటున్నారు. ఎన్డీయే నుంచి కేంద్రమంత్రులు జి.కిషన్ రెడ్డి, బండి సంజయ్ ప్రచారంలో సందడి చేశారు. తెలుగు ప్రజలు ఎక్కువగా ఉండే ముంబైలో బీజేపీ నేతలు తమ మిత్రపక్షం ఏపీ సీఎం చంద్రబాబు బాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌లను ప్రచారానికి ఆహ్వానించారు. ఈనేపథ్యంలో నేడు పవన్ కళ్యాణ్ ప్రచారం చేపట్టారు.

## మూసీ యుద్ధం.. సీఎం రేవంత్ రెడ్డి ఛాలెంజ్‌ను స్వీకరించిన కిషన్ రెడ్డి..

హైదరాబద్: తెలంగాణ రాజకీయాల్లో మూసీ యుద్ధం మరో లెవల్‌కు వెళ్లింది. సియోల్ తరహాలో హైదరాబాద్‌లో మూసీని పునరుజ్జీవింపజేస్తామంటూ తెలంగాణ లోని రేవంత్ సర్కార్ చెబుతోంది.. ఇందుకోసం ఆయన ఈనెల ఎనిమిదో తేదీన నల్గొండ జిల్లాలోని మూసీ నదీ పరీవాహక ప్రాంతంలో పాదయాత్ర చేశారు. మూసీ పునరుజ్జీవానికి అడ్డుపడితే బుల్డోజర్లతో తొక్కిస్తామని రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. రేవంత్ కామెంట్స్‌కు బీజేపీ నేత, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి కౌంటర్ ఇచ్చారు. మూసి ప్రాంతం పేదలకు మనోధైర్యం కల్పించేందుకు, వారికి అండగా ఉంటానని కిషన్ రెడ్డి ఘాటుగా రియాక్షన్ అయ్యారు.. సీఎం వ్యాఖ్యలను తప్పుబట్టిన కిషన్ రెడ్డి.. బుల్డోజర్లు వస్తే చావడానికైనా సిద్ధమేనని చెప్పారు. ఈ క్రమంలోనే.. మొన్న రేవంత్ పాదయాత్ర చేస్తే, ఇవాళ మూసీ పరీవాహక ప్రాంతాల్లో బీజేపీ బస్తీ నిద్ర చేపడుతోంది. ఇప్పటికే బీజేపీ నేతలు మూసీ పరివాహక ప్రాంతాల్లో పర్యటించారు. ఇళ్ల కూల్చివేతను వ్యతిరేకించారు. తాము ఉన్నామంటూ ప్రజల తరపున కాషాయ నేతలు గళం విప్పారు. పేదల ఇళ్లు కూల్చొద్దని డిమాండ్ చేస్తున్న బీజేపీ .. మూసీ పునరుజ్జీవంపై సమగ్ర నివేదికకు పట్టు బడుతోంది..

### సీఎం రేవంత్ ఛాలెంజ్.. కిషన్ రెడ్డి రియాక్షన్..

అయితే.. సీఎం రేవంత్ రెడ్డి పర్యటన సమయంలో.. మూసి వద్దా నిద్రపోగలరా అంటూ సీఎం రేవంత్ రెడ్డి చేసిన సవాల్ ను స్వీకరించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి.. దానికి తగినట్లుగా మూసీ పరివాహక ప్రాంతాల్లో బీజేపీ నిద్ర కార్యక్రమం చేపట్టారు. ఈ రోజు రాత్రి అంబర్పేట్ తులసి రామ్ నగర్ మూసి పేదల నివాసం ప్రాంతంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సహా.. ముఖ్యనేతలు బస్తీ నిద్ర చేయనున్నారు. కిషన్ రెడ్డితో పాటు, బీజేపీ ఎంపీలు ఈటెల రాజేందర్, లక్ష్మణ్, కొండ విశ్వేశ్వర్ రెడ్డి ఇతర నేతలు మూసి ఏరియాలోని 20 ప్రాంతాల్లో రాత్రి బస చేయనున్నారు.. శనివారం సాయంత్రం నాలుగు గంటల నుంచి ఆదివారం ఉదయం 9 గంటల వరకు బీజేపీ నేతలు ఆయా ప్రాంతాల్లో రాత్రి బస చేయనున్నారు. తులసీరామ్‌నగర్‌లో కిషన్ రెడ్డి బస్తీనిద్ర చేయనుండగా.. మలక్‌పేట శాలివాహననగర్‌లో లక్ష్మణ్, ఎల్బీనగర్ ద్వారకాపురంలో ఈటల బస్తీ నిద్ర చేయనున్నారు. అటు బీఆర్ఎస్ నేతలు కూడా మూసీ పరీవాహక ప్రాంతాల్లో పర్యటించారు. ప్రజలకు మద్దతు పలికారు. ఇటు బీజేపీ కూడా బస్తీ నిద్రకు రెడీ అయింది. ఈ పరిస్థితుల్లో కాంగ్రెస్ నేతలు ఇచ్చే కౌంటర్లు ఏంటి? మూసీ పరీవాహక ప్రాంత ప్రజలకు ఇచ్చే భరోసా ఏంటి? మూసీ యుద్ధంలో పొలిటికల్ హీట్ పెరిగిన నేపథ్యంలో ఏం జరగబోతోంది అన్నది కీలకంగా మారింది.

# నేను మహారాష్ట్ర వచ్చింది ఓట్లు అడిగేందుకు కాదు పవన్ కల్యాణ్

మొదటి పేజి తరువాయి

దీనికి సంబంధించిన వీడియోలు సామాజిక మాధ్యమాల్లో సందడి చేస్తున్నాయి. జై భవానీ, జై శివాజీ, జై మహారాష్ట్ర అంటూ ప్రసంగం ప్రారంభించారు. తాను మరాఠీలో ప్రసంగిస్తానని, ఏవైనా తప్పులు ఉంటే క్షమించాలని కోరారు. ఇది ఛత్రపతి శివాజీ పరిపాలించిన భూమి, ఇది ఆయన నడిచిన నేల, ఇంతటి వీరత్వం కలిగిన గడ్డ మహారాష్ట్ర... మరాఠా ప్రజలందరికీ నా హృదయపూర్వక నమస్కారాలు అంటూ కొనసాగించారు. తాను ఇక్కడికి ఓట్లు అడిగేందుకు రాలేదని, మరాఠా వీరులకు నివాళి అర్పించడానికి వచ్చానని పవన్ తెలిపారు. మరాఠా యోధుల పోరాటాన్ని గుర్తుచేసుకోవడానికి, శివాజీ మహరాజ్ పరిపాలనను, స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తిని గుర్తుచేసుకోవడానికి వచ్చానని వివరించారు. స్వరాజ్యం అర్థం తెలిపిన నేల, అంబేద్కర్ జన్మించిన నేలపై నివాళులు అర్పించేందుకు వచ్చానని పేర్కొన్నారు. "గత పదేళ్లుగా నేను ఎన్డీయేతో కలిసి ఉన్నాను. బాలాసాహెబ్ ఠాక్రే మరణించినప్పుడు నివాళులు అర్పించిన వ్యక్తిని నేను. శివసేన వ్యవస్థాపకుడు, హిందూ హృదయ సామ్రాట్ బాలా సాహెబ్ ఠాక్రే నుంచి ప్రాంతీయతను విస్మరించని జాతీయవాదాన్ని నేర్చుకున్నాను. అయితే, ఆయన జీవించి ఉన్నప్పుడు ఆయనను కలవలేకపోయాను. ఏ విషయంపై అయినా అధికారంతో సంబంధం లేకుండా పోరాటం చేయడం ఆయన నుంచి నేర్చుకున్నాను. ఇక, ఎన్డీయే ప్రభుత్వం విషయానికొస్తే... ఎన్డీయే హయాంలో డెగ్లూరులో ఎంతో అభివృద్ధి జరుగుతోంది. ప్రతి ఇంటికీ తాగునీటి సౌకర్యం, పోలీస్ స్టేషన్, హేమద్వంతి ఆలయ అభివృద్ధి జరుగుతోంది. అభివృద్ధి కొనసాగాలంటే ఎన్డీయే ప్రభుత్వ ఏర్పాటుకు ప్రజల సహకారం కావాలి. డెగ్లూర్ అసెంబ్లీ అభ్యర్థిగా ఎన్డీయే సభ్యుడి విజయం ఎంతో అవసరం. మనం సనాతన ధర్మం కోసం నిలబడాల్సిన అవసరం ఉంది. సినిమాల్లో గొడవలు పెట్టుకోవడం, పోరాటాలు చేయడం ఎంతో ఈజీ. కానీ రియల్ లైఫ్ లో ధర్మ పోరాటాలు చేయడం ఎంతో కష్టం. మనం సనాతన ధర్మం కోసం పోరాడాలి, నిలబడాలి. మనం మతాలుగా విడిపోయినా సెక్యులర్ దేశంగా అవతరించాం. సనాతన ధర్మం కోసం పనిచేద్దాం. మనం ధైర్యంగా ఉంటే ఎవరు తల్వార్ పట్టుకుని వచ్చినా మనల్ని ఏమీ చేయలేరు" అని పవన్ స్పష్టం చేశారు. అంతకుముందు, మహారాష్ట్ర మాజీ సీఎం అశోక్ చవాన్ ప్రసంగిస్తూ... ఇవాళ డెగ్లూరుకు వచ్చింది పవన్ కల్యాణ్ కాదు... ఆంధీ కల్యాణ్ (తుపాను కల్యాణ్) అని అభివర్ణించారు. ఇటీవల సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీయే కూటమి గెలిచాక... పవన్ ఢిల్లీ వెళ్లారు. ఆ సమయంలోనే ప్రధాని మోదీ మొదటిసారిగా పవన్ ను ఆంధీ (తుపాను) అని అభివర్ణించారు. ఇప్పుడు అశోక్ చవాన్ కూడా అదే ప్రస్తావించారు. ఇక, డెగ్లూరు సభలో ఏపీ ఆరోగ్య మంత్రి సత్యకుమార్ ప్రసంగిస్తూ... ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ గురించి ప్రధాని మోదీ పార్లమెంటులో కూడా చెప్పారని, పవన్ ఆలోచన ఏపీలో 175 సీట్లలో 164 సీట్లు గెలిచేలా చేసిందని కొనియాడారు.



# ప్రధాని నరేంద్ర మోడీ
# పాకిస్థాన్‌కు పరోక్షంగా సవాల్

మొదటి పేజి తరువాయి

ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు..

అనంతరం మోడీ తమ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం ఎప్పుడూ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందని, ఓటు బ్యాంకు రాజకీయాలకు దూరంగా ఉందని అన్నారు. 'ప్రజల కోసం, ప్రజలచే అభివృద్ధి' అనేది తమ ప్రభుత్వ స్పష్టమైన లక్ష్యమన్నారు. తాము ప్రజా ప్రయోజనాల దిశలో మాత్రమే పయణిస్తున్నామన్నారు. భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని ప్రధాని మోడీ అన్నారు. భారతదేశాన్ని సుసంపన్నమైన, అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యం, భారతీయులు తమ నమ్మకాన్ని అందించారని, ఆ నమ్మకాన్ని పూర్తి చిత్తశుద్ధితో నెరవేరుస్తున్నామని ఆయన అన్నారు. సోషల్ మీడియా ద్వారా వ్యాప్తి చెందుతున్న తప్పుడు సమాచారం, పుకార్లను కూడా ఆయన ప్రస్తావించారు.

యువతలో రిస్క్ తీసుకునే స్ఫూర్తి..

స్వాతంత్ర్యానంతరం భారతదేశంలో యువతలో రిస్క్ తీసుకునే స్ఫూర్తి కొరవడిందని, అయితే గత 10 ఏళ్లలో ఇది పూర్తిగా మారిపోయిందని ప్రధాని మోడీ తెలిపారు. ప్రస్తుతం భారతదేశంలో 1.25 లక్షలకు పైగా నమోదైన స్టార్టప్‌లు ఉన్నాయని, మన యువత దేశం గర్వించేలా చేయాలని ఎదురు చూస్తున్నారని ఆయన అన్నారు. తమ ప్రభుత్వం చేపట్టిన పారిశుధ్యం, ఉపాధి కల్పన పథకాలను కూడా ప్రధాని ప్రస్తావించారు. "మన దేశంలో మరుగుదొడ్లు నిర్మించాలనే ప్రచారం ప్రారంభించబడింది. ఈ పథకం పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచడంలో మాత్రమే కాకుండా ఉపాధిని సృష్టించడం, ఆర్థిక వ్యవస్థను పెంపొందించడంలో సహాయపడింది. ఈ పథకం గౌరవం, భద్రతను అందిస్తుంది." అని తెలిపారు.

# గీత కార్మికులకు త్వరలో మోపెడులు..

ఈ కాటమయ్య కిట్ తయారు చేశారన్నారు. తాటి చెట్టు ఎక్కే ప్రతి వ్యక్తికి ఈ కిట్ ఇస్తాం, ప్రభుత్వంతో పాటు శాసనసభ్యుని, పార్లమెంట్ సభ్యుని నిధులు కూడా వెచ్చించి ఈ రక్షణ కవచాలు పంపిణీ చేస్తున్నామన్నారు. తాటి చెట్లు ఎత్తు తక్కువగా ఉండేలా కూడా శాస్త్రీయ పరిశోధనలు జరుగుతున్నాయన్నారు. రోడ్లమీద వేరే చెట్లు పెడితే ఎలాంటి ఉపయోగం లేదని ముఖ్యమంత్రి కలెక్టర్ల సమావేశంలో చర్చించారు. 50% తాటి ఈత చెట్లను కాలువలు, రోడ్ల పక్కన, చెరువుల గట్ల పైన నాటాలని సూచించారు. ఈ కిట్లను గీత కార్మికులు జాగ్రత్తగా వాడుకోవాలని తెలిపారు. ఆర్థిక ఇబ్బందుల దృష్ట్యా మార్చ్ తర్వాత గీత కార్మికులకు మోపెడులు ఇస్తామని మంత్రి తెలిపారు. బాసర శ్రీ జ్ఞాన సరస్వతీ అమ్మవారిని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. విద్యకు పెద్ద పీట వేస్తూ ఈ ప్రభుత్వం ప్రత్యేకమైన శ్రద్ధతో ముందుకు వెళ్తుందన్నారు. ఈ ప్రభుత్వన్నీ ముందంజలో ఉంచడానికి అమ్మ ఆదర్శ పాఠశాలలను ప్రతి నియోజకవర్గనికి ఒక ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ సుమారు 125 నుంచి 150 కోట్లతో పేద పిల్లలకు కళాశాలలు ఏర్పాటు చేస్తామన్నారు. ప్రవేటు కార్పొరేటర్ లకు దీటుగా పేద ప్రజలకు ప్రభుత్వ కాలేజీలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఇంటర్ నేషనల్ కళాశాఖలో వుండే అన్ని వసతులతో ఏర్పాటు చేసే విధంగా చూస్తామన్నారు. అమ్మవారి గుడికి అభివృద్ధికి సంబంధించిన విషయాలు కూడా తెలుసుకోవడం జరిగిందని తెలిపారు. అమ్మవారి ఆలయం అభివృద్ధి గురించి సీఎం రేవంత్ రెడ్డి కలసి తెలియజేస్తా అన్నారు. భద్రాచలంలో ఏ విధంగా అయితే ప్రభుత్వం అభివృద్ధి చేయలని అనుకుంటుందో ఈ అమ్మవారి ఆలయాన్ని అభివృద్ధి చేసే దాంట్లో ఈ ప్రభుత్వం ముందంజలో ఉందన్నారు.

# ఆ రైతులకు ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు..

రాష్ట్ర ప్రభుత్వ రోడ్లు భవనాల శాఖ కార్యదర్శి డాక్టర్ జ్యోతి బుద్ధ ప్రకాష్ ఉత్తర్వులు జారీ చేయడం పట్ల పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ పార్క్ పై ఉన్న చిత్తశుద్ధికి ఇది నిదర్శనమని అన్నారు.

కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కులో భూములు కోల్పోయిన రైతులకు శుభవార్త

ఈ సందర్భంగా పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కులో భూములు కోల్పోయిన రైతులను ఆదుకోవాలని చేసిన విజ్ఞప్తి మేరకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ఇంటికి ఐదు లక్షల రూపాయలతో 863 ఇందిరమ్మ ఇండ్లు మంజూరుచేసిందన్నారు.

ప్రభుత్వ ఉత్తర్వులతో రైతుల్లో సంతోషం

రాష్ట్రంలో రైతు సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏ ఒక్క రైతు ఇబ్బంది పడకూడదని సీఎం రేవంత్ రెడ్డి తో పాటు మంత్రులు చిత్తశుద్ధితో పని చేస్తున్నారని అన్నారు. కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ రైతులను ఆదుకునేందుకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు ఇవ్వాలని అడిగినదే తడువుగా రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు వేస్తూ ఉత్తర్వులు జారీ చేయడంతో రైతులు ఆనందంతో ఉన్నారని అన్నారు.

రేవంత్ చేతుల మీదుగా ఇళ్ళ పట్టాలు


నవంబర్ 19న వరంగల్ జిల్లా పర్యటనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా టెక్స్టైల్ పార్క్ లో భూములు కోల్పోయిన రైతులు ఇండ్ల పట్టాలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. గత పాలకుల నిర్లక్ష్యంతో కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ కు భూములు ఇచ్చిన రైతులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంతో రైతులు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారని అన్నారు.

## దేవుళ్లనే మోసం చేసిన మొదటి వ్యక్తి రేవంత్ రెడ్డినే.. కేటీఆర్ సెటైర్లు



హైదరాబాద్ : రుణమాఫీ విషయంలో దేవుళ్లను కూడా వదలకుండా ఏ దేవుని దగ్గరకు పోతే అక్కడ ఒట్లు వేశాడు రేవంత్ రెడ్డి. దేవుళ్లను మోసం చేసిన మొదటి వ్యక్తి ఈ రేవంత్ రెడ్డినే అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సెటైర్లు వేశారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని పలువురు కాంగ్రెస్ నేతలు బీఆర్ఎస్ పార్టీలో చేరిన సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డికి కొన్ని సాంకేతిక పరమైన సమస్యలు ఉన్నాయి. ఎత్తైన కుర్చీలు వేసుకుని కూర్చుంటున్నారు. లేదంటే రెండు కుర్చీలు వేసుకుని కూర్చుంటున్నారు. ఎత్తయిన కుర్చీలో కూర్చొంటే పెద్దోడివి అయిపోవు రేవంత్ రెడ్డి. ప్రజల గుండెల్లో స్థానం సంపాదించుకోవాలి అని రేవంత్ రెడ్డికి కేటీఆర్ చురకలంటించారు. రైతు భరోసా కింద ఎకరానికి రూ. 15 వేలు ఇస్తా అన్నాడు. దాని కోసం రాష్ట్ర రైతాంగం ఎదురుచూస్తోంది. మూడు పంటలకు రైతు భరోసా ఎక్కడ పోయింది. వానాకాలం రైతుబంధు ఇంకా ఖాతాల్లో పడలేదు. రైతన్నలు మోసపోయామని బాధపడుతున్నారు. రుణమాఫీ 2 లక్షలు చేస్తానని చెప్పి మోసం చేశావు. డిసెంబర్ 9న రుణమాఫీ చేస్తానని మాటిచ్చి తప్పావు. ఇక ఆ తర్వాత ఏ దేవుడి వద్దకు వెళ్తే.. అక్కడ ఒట్లు. నిన్న దేవుళ్లందరూ మీటింగ్ పెట్టుకున్నారట.. వీడు ఎక్కడ దొరికిండ్రా నాయానా.. మనకు ఏడ కనబడితే అడ ఒట్లు వేస్తున్నాడని అనుకున్నారంట. మనషులను మోసం చేసిన వారు ఉన్నారు. దేవుళ్లను మోసం చేసిన తొలి వ్యక్తి ఈయనే. పంద్రాగస్ట్ లోపు రుణమాఫీ అంటివి. ఎగిరెగిరిపడితివి. హరీష్ రావుతో సవాల్ చేస్తివి. ఇప్పుడు ఏమైంది? మరి ఏడ పోయింది రుణమాఫీ.. జేపీ దర్గా వద్ద కూడా ఒట్టు పెడితివి. నీ ఒట్లకు మెదక్ చర్చిలో యేసుక్రీస్తు కూడా బాధపడుతున్నాడు అని కేటీఆర్ విమర్శలు గుప్పించారు.

## రేవంత్ పాలనకు పరాకాష్ట
## లగచర్ల ఘటన : సత్యవతి రాథోడ్



హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పరిపాలనకు పరాకాష్ట లగచర్ల ఘటన అని మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ మండిపడ్డారు. లగచర్ల బాధితులతో కలిసి బీఆర్ఎస్ నేతలు కలిసి ఎస్సీ, ఎస్టీ కమిషన్‌ను శనివారం కలిశారు. కమిషన్ చైర్మన్‌కు పిటిషన్‌ను సమర్పించారు. బాధ్యులపై ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కింద కఠిన చర్యలు తీసుకోవాలని కోరిన నేతలు కోరారు. అనంతరం సత్యవతి రాథోడ్ మీడియాతో మాట్లాడారు. కలెక్టర్, అధికారులపై దాడి చేశారని అమాయకులైన రైతులపై అక్రమ కేసులు పెట్టారని, దాడి చేశారని మండిపడ్డారు. రేవంత్ నియోజకవర్గంలో ఫార్మా కంపెనీ కోసం గిరిజనుల భూమి మాత్రమే ఉందా ? అంటూ ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి అధికారం , దూరంకారం గిరిజనులపై చూపిస్తున్నాడని మండిపడ్డారు. భూమిపుత్రుల భూములను గుంజుకొనే ప్రయత్నం మానుకోవాలని హితవు పలికారు. వారి కడుపుకాలి తిరగపడితే వారిపై హత్యాయత్నం కేసులు పెట్టారని మండిపడ్డారు. ఫార్మా సిటీ ప్రయత్నాన్ని విరమించుకొని.. గిరిజనులపై పెట్టిన కేసులు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అధికారులపై జరిగిన దాడిని వ్యతిరేకిస్తున్నామని.. కానీ, ఒక కలెక్టర్ అక్కడికి వెళ్తే ఒక్క పోలీస్ అధికారి లేకపోవడంపై అనుమానం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఇంటలిజెన్స్ ఏమైంది ? అంటూ నిలదీశారు. ముఖ్యమంత్రి ఇప్పటికైనా కక్ష రాజకీయాలు మానుకొని పాలనపై దృష్టి పెట్టాలని సూచించారు.

దాడులు చేసిన పోలీసులపై కేసులు పెట్టాలి : ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

లగచర్లలో దాడి జరిగింది అధికారులపై కాదని.. గిరిజన ప్రజల మీద అని బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. గిరిజన మహిళలపై దాడులు చేసిన పోలీసులపై ఎస్సీ, ఎస్టీ కేసులు పెట్టాలని కమిషన్‌ను కోరారు. గిరిజన ప్రజలకు ఎస్సీ, ఎస్టీ కమిషన్ న్యాయం చేస్తుందని నమ్ముతున్నామన్నారు. గిరిజన ప్రజల పై లైంగిక దాడులు చేశారని మహిళలు చెపుతున్నారని.. ఈ అంశంపై సమగ్ర దర్యాప్తు జరిపించి న్యాయం చేయాలని కోరారు. అనంతరం ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ.. ఫార్మా కంపెనీకి కమిషన్ వ్యతిరేకం కాదన్నారు. భూములు కోల్పోతున్న గ్రామస్తులు తమను కలిశారని.. భూములు కోల్పోతున్న ప్రజలకు న్యాయం చేయాలన్నారు. స్వేచ్ఛగా జీవించే హక్కు అంబేద్కర్ కల్పించారని.. లగచర్ల గ్రామంలో కమిషన్ త్వరలో పర్యటిస్తుందని.. కమిషన్ ఎస్సీ, ఎస్టీలకు అండగా ఉంటుందని.. అన్యాయం జరిగితే కమిషన్ అసలు ఊరుకోదన్నారు. అధికారులపై జరిగిన దాడులు కమిషన్ ఖండిస్తుందన్నారు. కమిషన్‌ను కలిసిన వారిలో ఎమ్మెల్యేలు కోవలక్ష్మి, అనిల్ జాదవ్, నాయకులు, జాన్సన్ నాయక్, రూప్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## పోలినేని పద్మావతి పార్థివ దేహానికి నివాళులర్పించిన ఇంచార్జి దద్దాల మరియు వైసీపీ నాయకులు



పామూరు, మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): పామూరు మండలం బోట్లగూడూరు ఎంపీటీసీ పోలినేని శ్రీనివాసుల తల్లి పోలినేని పద్మావతి నిన్న మరణించారు. విషయం తెలుసుకొన్న కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ ఈరోజు ఆమె పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి ఆమె పవిత్రమైన ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి, మండల బూతు కమిటీ అధ్యక్షులు గట్లా విజయభాస్కర్ రెడ్డి, పువ్వాడి రాంబాబు, కో-ఆప్షన్ సభ్యులు షైక్ నాయబ్ రసూల్, సీనియర్ నాయకులు జొన్నలగడ్డ గోవిందయ్య, ఎస్టీ సెల్ శ్రీరామ్ శ్రీనివాసులు, పోలినేని శ్రీనివాసులు (చిన్న),ఆవుల రామకృష్ణ, బెన్ని, గుంజి రవీంద్ర, మల్లికార్జున, తలుపుల మాల్యాద్రి,ఎస్సీ నాయకులు కటికల వెంకటరత్నం, నాగిరెడ్డిపల్లి సర్పంచ్ సైకం స్వర్ణ ఏడుకొండలు రెడ్డి, మాజీ సర్పంచ్ గోబ్బిళ్ళ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప మాలలు ధరించిన స్వాములకు దారపనేని అన్న ప్రసాద వితరణ



పామూరు, మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలో వెలసి ఉన్న శ్రీ శ్రీ శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవస్థానంలో ఆదివారం కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ అయ్యప్ప స్వాములకు, శివ స్వాములకు, భవానీ స్వాములకు,



ఆంజనేయ స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ప్రతి సంవత్సరము నవంబర్ 17వ తేదీన అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని దారపనేని తెలిపారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామి దేవస్థానం చైర్మన్లు గుత్తి వెంకటరాజా, కావిటి వెంకట సుబ్బయ్య, దేవస్థానం ప్రధాన అర్చకులు చిమట పట్టాభి స్వామి దారపనేనికి అయ్యప్ప స్వామి వారి చిత్రపటం, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా గుత్తి వెంకటరాజా, కావిటి వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ పామూరు పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవస్థానానికి శాశ్వత అన్నదానం కోసం విశేషంగా 2018 సంవత్సరంలో 26 లక్షలు విరాళాలు సేకరించి ప్రతి సంవత్సరము రెండు నెలలు ఉచిత అన్నదానం నిర్వహించడానికి సహాయ సహకారాలు అందించిన దారపనేని చంద్రశేఖర్ కు ఆ అయ్యప్ప స్వామి వారి కృపాకటాక్షములు ఎల్లవేళలా ఉంటాయని ఆకాంక్షించారు. దారపనేని రాజేంద్ర, నరసింహనాయుడు, మోరు బోయిన గిడ్డయ్య యాదవ్, పోక వినోద్, యరసింగ్ రాయుడు, మట్లే రాహుల్ యాదవ్, ఓగూరి నరసింహారావు, కంబాల రోశయ్య, వాయినేని వైట్ మాల్యాద్రి, వివిధ మాలలు ధరించిన స్వాములు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బంగారు బాల్యాన్ని సంరక్షించాలి - బాలల హక్కులను కాపాడాలి స్వయంకృషి సేవా సంస్థ అధ్యక్షులు డాక్టర్ షేక్ నాయబ్ రసూల్



పామూరు, మండల రిపోర్టర్ - బండి రమేష్ (శుభోదయం న్యూస్): పామూరు నవంబరు 17 నేటి బాలలే రేపటి మన దేశ భవిష్యత్తు బంగారు బాల్యం విలువైనది అని అది బాలల ఉజ్జల భవిష్యత్తుకు నాంది కావాలి అని, విద్య ప్రతి ఒక్కరికి చేరాలని బాలల హక్కులను కాపడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని స్వయంకృషి సేవా సంస్థ అధ్యక్షులు డాక్టర్ షేక్ నాయబ్ రసూల్ అన్నారు. బంగారు బాల్యం 4వ రోజు కార్యక్రమంలో భాగంగా ఆదివారం మండలంలోని డివి పల్లి అంగన్వాడి కేంద్రంలో స్వయంకృషి సేవ సంస్థ మరియు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆదేశాల మేరకు మా పిల్లలు మా బాధ్యత



కార్యక్రమం నిర్వహించారు.అంగన్వాడి సూపర్వైజర్ మూలే.వి ఎస్ పార్వతి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బంగారు బాల్యాన్ని సంరక్షించాలన్నారు. బాల్య వివాహాలు ఎక్కువగా అబ్బాయిల కంటే ఆడపిల్లల్లోనే జరుగుతున్నాయని అన్నారు. బాల్య వివాహాలు స్కూలు డ్రాప్ అవుట్ బాలికల్లోనే , ఎస్సీ ఎస్టీ బీసీ వర్గాల్లో అధికంగా జరుగుతున్నాయని బాల్యవాహాలు జరగకుండా ప్రతి ఒక్కరు కూడా కృషి చేయాలని అన్నారు. బాల్య వివాహాలు జరుగుతున్నప్పుడు చైల్డ్ లైన్ 1098 గాని పోలీసువారికి గాని, ఐ సి డి ఎస్, స్వచ్ఛంద సంస్థలకి ఫిర్యాదు చేయాలన్నారు. ఫిర్యాదు చేసిన వారి సమాచారం గోప్యంగా ఉంచుతారు అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సిహెచ్ రత్తమ్మ, అంగన్వాడీ కార్యకర్తలు ఫణి కుమారి, కృష్ణవేణి, హెల్పర్ మల్లేశ్వరి, గట్ల .కొండారెడ్డి, కే మహేంద్ర, శ్యామల గురవయ్య, డ్వాక్రా మహిళలు, కిశోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.

# పరవాడ ఎస్ఐపై సస్పెన్షన్ వేటు
# సివిల్ తగాదాల్లో జోక్యమే కారణం

### న్యాయం చేయాలని వేడుకున్న బాధితురాలిపై కేసు నమోదు
### కేసు ఎత్తివేతకు లంచం ఇవ్వాలని డిమాండ్
### విచారణ జరిపి ఎస్ఐపై చర్యలు తీసుకున్న డీఐజీ గోపీనాథ్జట్టీ



విశాఖ ఉమ్మడి జిల్లా బ్యూరో (శుభోదయం న్యూస్):అనకాపల్లి పరవాడ మండల కేంద్రంలో ఉన్న పోలీస్ స్టేషన్లో ఎస్ఐగా విధులు




నిర్వహిస్తున్న ఎం.రామారావుపై సస్పెన్షన్ వేటు పడింది. ఆయన గతంలో నర్సీ పట్నం పోలీస్ సబ్డివిజన్ పరిధిలో గల నాతవరం పోలీస్ స్టేషన్లో ఎస్ఐగా విధులు నిర్వహించిన సమయంలో భూ వివాదం(సివిల్ మేటర్)లో అందిన ఫిర్యాదుపై నమోదు చేసిన కేసు విచారణలో లోపాలు, బాధితులకు న్యాయం చేసేందుకు లంచం తీసుకోవడం నిరూపణ కావడం తదితర అభియోగాలపై అతనిని సస్పెండ్ చేస్తూ విశా ఖపట్నం రేంజ్ డీఐజీ గోపీనాథ్జట్టీ శుక్రవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. ఎస్ఐ సస్పెన్షన్కు సంబంధించి వివరాలివి. మొయ్య రామారావు సార్వత్రిక ఎన్నికల అనంతరం సాధారణ బదిలీల్లో పరవాడ పోలీస్ స్టేషన్కు బదిలీపై వచ్చారు. ఆయన బదిలీపై ఇక్కడకు రాక ముందు నర్సీపట్నం సబ్డివిజన్ పరిధిలోని నాతవరం ఎస్ఐగా పనిచేశారు. ఆ సమయంలో అదే మండలా నికి చెందిన లాలం అమ్మాజీ భాగ్యలక్ష్మికి, వేరే వర్గానికి చెందిన వ్యక్తుల మధ్య తలెత్తిన భూ వివాదంలో అమ్మాజీ తనకు న్యాయం చేయాలని ఎస్ఐ రామారావును వేడుకున్నారు. భూమిపై అనుభవ హక్కు కింద రెవెన్యూ శాఖ అధికారులు జారీ చేసిన పొజిషన్ ధ్రువపత్రాన్ని కూడా ఆమె ఎస్ఐకు చూపించి నప్పటికీ పట్టించుకోకుండా క్రిమినల్ కేసు. నమోదు చేశారు. రూ.10 లక్షలు లంచం ఇస్తేనే కేసు ఎత్తి వేస్తానని, లేకుంటే జైలుకు పంపుతానని భయపెట్టారు. ఆమె ప్రభుత్వ ఉద్యోగి కావడంతో కేసు ఎత్తివేయించుకునేందుకు రూ.10 లక్షలు ఇవ్వడానికి అంగీకరించారు. దీనిలో భాగంగా దపదపాలుగా రూ.3 లక్షలు ఎస్ఐకీ చెల్లించింది. అయినా ఆమెపై కేసును యథావిధిగా కొనసాగించారు. ఈలోగా బదిలీపై పరవాడ పోలీస్ స్టేషన్కు వచ్చేశారు. బాధిత మహిళ తన కేసు ఎత్తివే తకు మార్గాలు చూపాలని, సలహాలు ఇవ్వాలని ఎన్నిసార్లు వేడుకున్నప్పటికి ఎస్ఐ రామారావు పట్టించుకోలేదు. దీంతో బాధితు రాలు ఉన్నతాధికారులను సంప్రతించి తనకు జరిగిన ఆన్యాయంపై లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసింది. దీనిపై విచారణకు విశాఖ పట్నం రేంజ్ డీఐజీ ఆదేశించారు. వారం రోజుల క్రితం ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపారు. కేసు విచారణలో లోపా లు, అన్యాయంగా కేసు నమోదు చేయడం, బెదిరించి లంచం తీసుకోవడం, రికార్డులు సమగ్రంగా నిర్వహించలేదని నిర్ధారించారు. నివేదికను విశాఖపట్నం రేంజ్ డీఐజీకి అందజేశారు. దీంతో ఎస్ఐ రామారావుపై సస్పెన్షన్ వేటు పడింది. ఉన్నతాధికారులకు తెలియకుండా హెడ్క్వార్టర్స్ను విడిచి వెళ్లరాదని ఆ ఉత్తర్వులో పేర్కొన్నారు.

# కాలం చెల్లిన మందుల విక్రయాలు.....

### ప్రిస్క్రిప్షన్ లేకుండానే అమ్మకాలు జరుగుతున్నా పట్టించుకోని అధికారులు




విశాఖ ఉమ్మడి జిల్లా బ్యూరో (శుభోదయం న్యూస్):అనకాపల్లి జిల్లా పరవాడ పరవాడ మండల ఎన్నెన్నో మెడికల్ షాపు చిన్నదైనా పెద్దదైనా తేడా లేకుండా అందరూ మందులు షాపు నిర్వహిస్తున్నారు. ఇందులో లైసెన్స్ ఉన్నవి ఎన్ని లైసెన్స్ లేని తెలియని పరిస్థితిలో రోగులు ఆవేదన చేస్తున్నారు ఇంకో విషయం ఏంటంటే గవర్నమెంట్ డాక్టర్స్ కూడా ఈ మెడికల్ షాపు దగ్గరికి వచ్చి ట్రీట్మెంట్ చేస్తున్నారని సమాచారం నేరుగా వస్తుంది గవర్నమెంట్ జీతాలు సరిపోక ఈ మెడికల్ షాప్ వాళ్లు గవర్నమెంట్ ఆఫీసులతో మాట్లాడుకొని ఒప్పందం కుర్చుకొని లక్షల కోలది అమాయక రోగులు దగ్గర ముడుపులు గుంజేస్తున్నారు పెద్ద పెద్ద డాక్టర్లు కింగ్ ఛార్జ్ హాస్పిటల్( కే జే హెచ్ ) హాస్పిటల్ నుంచి వస్తున్నారని డాక్టర్స్ వాళ్ల ఫోన్ నెంబర్లతో ఫ్లెక్సీ మీద నేరుగా టైప్ చేసి సమాచారం చేస్తున్నారు ఇది ఎంతవరకు సాధ్యమని అర్థం కాలేని స్థితిలో భ్రమ పడుతున్న అమాయక రోగులు నిజంగా ( కే జే హెచ్ ) డాక్టర్స్ వస్తారేమో అని నమ్మకంతో ఈ మెడికల్ షాపులు చుట్టూ తిరుగుతున్నారు ఎవరికైనా చిన్న దెబ్బ తగిలితే ఈ మందుల షాపు వారే ట్రీట్మెంట్ చేసి పంపించేస్తున్నారు వీరిపై డ్రగ్ ఇన్స్పెక్టర్ ఎందుకు చర్యలు తీసుకోవట్లేదు ప్రజాసంఘాలు నిలదీస్తున్నారు. ఈ మెడికల్ షాప్ లోనే మొత్తం ఫార్మా లాగా మొదలు పెట్టుకుంటున్నారు లక్షల కొలది వ్యవహారం డేట్లు మార్చలేని మందులు కూడా విక్రయిస్తున్నారు అమాయకమైన వారి ప్రాణాలతో చెలగాటమాడుకుంటున్నారు దిక్కుతోచలేని స్థితి అడిగేవాడు లేడు ప్రశ్నించేవాడు లేడు చదువు లేని వాడు లేడు అని వీరి దేమ మెడికల్ షాప్ వారు ఏవిస్తే అవే వేసుకుంటున్నారు తప్ప తర్వాత ఏం జరుగుతుందని తెలియని అమాయక రోగులు. కానీ ఒక విషయం తెలుసుకోవాల్సింది ఏమనగా మందులు ఎలా వేసుకోవాలో రోగికి విడమర్చి చెప్పాలి. డాక్టర్ ప్రిస్క్రిప్షన్ ఉంటేనే మందులు ఇవ్వాలి. రోగి శారీరక, మానసిక పరిస్థితిని బట్టే అవసరమైన మందులు ఇవ్వాలి. ఇలా మెడికల్ షాపుల నిర్వాహకులు నిబంధలను పాటించాలి. కానీ మందుల దుకాణాల వ్యాపారం కిరాణ షాపుల్లా మారింది. డాక్టర్ రాసిచ్చే చిట్టీతో సంబంధం లేకుండా ఎవరడిగినా మందులు ఇచ్చేస్తున్నారు. డి-ఫార్మసీ/ఎం-ఫార్మసీ సర్టిఫికెట్ ఉంటే చాలు.. మెడికల్ షాపు పెట్టి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. డ్రగ్ కంట్రోల్ అధికారులు పట్టించుకోకపోవడం వల్లే దుకాణదారులు నిబంధనలు పాటించడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఒకటా రెండా పరవాడ గ్రామంలో వందల కొద్ది మెడికల్ షాపులు తలనొప్పి, కడుపునొప్పి గ్యాస్ట్రిక్ సమస్యలు, ఒంటినొప్పులు తదితర సమస్యలకు మెడికల్ షాపుల్లో అడగ్గానే మందలిస్తున్నారు. కార్డియాలజీ, సైక్రియాట్రిక్, న్యూరాలజీ, యూరాలజీ, బ్రెయిన్ స్ట్రోక్, డయాబెటిక్, బీపీ, థైరాయిడ్, యూరిన్ ఇన్ఫెక్షన్ తదితర సమస్యలకు డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు ఇవ్వకూడదు. ఈ వ్యాధుల ఔషధాల్లో హై డోస్.. లో డోస్ అనే రకాలు ఉంటాయి. వ్యాధి తీవ్రత, రోగి వయసు, శరీర తత్వం తదితరాలను బట్టి డాక్టర్లు మెడిసిన్ను నిర్ణయిస్తారు. సాధారణంగా మెడికల్ షాపునకు వెళ్లి అడిగితే ఏ రోగానికైనా, ఎన్ని మందులు కావాలన్నా ఇచ్చేస్తున్నారు. మత్తు పదార్థాలకు అలవాటు పడ్డవారు కొందరు దగ్గుకు వాడే సిర్పలు తాగుతున్నారు. కోరెక్స్, పెన్సిడ్రిల్ వంటి ఔషధాలు కొంత మత్తును కలిగిస్తాయి. ఆల్కహాల్, ఇతర మత్తు పదార్థాలకు బానిసైనవారు అవి దొరకని సమయాల్లో మెడికల్ సిర్పలు వాడుతున్నారు. ఈ తరహా సిర్పలు డాక్టర్ రాసిస్తేనే రోగికి ఇవ్వాలి. కానీ కొన్ని మెడికల్ షాపుల్లో ఎవరెన్ని, ఏమి అడిగినా ఇచ్చేస్తున్నారు.డ్రగ్స్, కాలపరిమితి దాటిన, నకిలీ మందుల విక్రయాలు సైతం జోరుగా సాగుతున్నాయి. డాక్టర్ రాసిన కంపెనీ ఔషధాలు లేకుంటే, వాటికి బదులు వేరే కంపెనీ మందులను అంటగడుతున్నారు. ఏమన్నా అంటే.. 'సేమ్ ఫార్ములా.. కంపెనీ మాత్రమే వేరు. ఇది కూడా దానిలాగే పనిచేస్తుంది.' అని చెబుతున్నారు. పరవాడ గ్రామంలో రీటైల్, హోల్సేల్ మెడికల్ షాపులున్నాయి. రోజూ ప్రతి చిన్న, పెద్ద దుకాణాల్లో రూ.3వేల నుంచి రూ.లక్ష వ్యాపారం జరుగుతుంది. పనిచేసే డ్రగ్ ఇన్స్పెక్టర్ల మాత్రం పట్టించుకోవడం లేదు వారు కావలసింది ముడుపులు వారికి వస్తున్న ఎక్కడ ఉంటారో.. ఏ ప్రాంతంలో తనిఖీలు చేస్తున్నారో ఎవరికీ తెలియదు. అనేక షాపుల్లో కాలం చెల్లిన మందులు యథేచ్ఛగా అమ్ముతున్నారు. అర్హత, అనుభవం లేని వ్యక్తులు ఫార్మసిస్ట్ సర్టిఫికెట్లతో మెడికల్ షాపులను ఏర్పాటు చేస్తున్నారు. ఇష్టానుసారం మెడికల్ షాపులు నిర్వహిస్తున్నా పట్టించుకునే నాథుడు లేకుండా పోయాడు.లైసెన్స్ ఒకరిది.. నిర్వహణ మరొకరిది పరవాడ గ్రామంలో మందుల షాపులు బినామీ వ్యక్తులే నిర్వహిస్తున్నారు. ప్రొఫెషనల్ ఫార్మసిస్టు ఆధ్వర్యంలో అవగాహన ఉన్న సిబ్బందితో మాత్రమే దుకాణాలను నిర్వహించాలి. చాలా మంది తక్కువ వేతనంతో యువకులకు పనిలో పెట్టుకుంటున్నారు. మెడికల్పై పరిజ్ఞానం లేని వ్యక్తులు షాపులను నడుపుతూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. డ్రగ్ కంట్రోల్ అధికారులు, ఏడీలు మెడికల్ షాపుల నిర్వాహకులతో ఒప్పందాలు చేసుకొని నిబంధనలకు పాతరేస్తున్నారు. డ్రగ్ ఇన్స్పెక్టర్లతో ఒప్పందాలు చేసుకొని మందుల దుకాణాలు నిర్వహిస్తున్నారు.డ్రగ్స్ అండ్ కాస్మొటిక్స్ యాక్ట్ ప్రకారం ప్రతీ మెడికల్ షాపులో రిజిష్టర్డ్ ఫార్మసిస్టు ఉండాలి. బి-ఫార్మసీ, ఎం-ఫార్మసీ ఇలా ఏదో ఒక ఫార్మసీ కోర్సు చేసిన వారు మాత్రమే మెడికల్ షాపు నిర్వహించాలి. మెడికల్ షాపులకు అనుమతిచ్చే సమయంలో ఔషధ నియంత్రణ శాఖ అధికారులు ఫార్మాసిస్టు ఉన్నదీ లేనిదీ తనిఖీ చేయాలి. ఏరియా ఇన్స్పెక్టర్లు ఈ బాధ్యత నిర్వర్తించాలి. కానీ కొందరు ఏరియా ఇన్స్పెక్టర్లు మామూళ్ల మత్తులో చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు.పర్సంటేజీలు మాట్లాడుకొని...జనరిక్, నాన్ జనరిక్ అనే తేడా లేకుండా షాపుల వైద్యులతో కుమ్మక్కై ప్రజలను నిలువుదోపిడీ చేస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. ఇప్పటికైనా డ్రగ్ కంట్రోల్ అధికారులు స్పందించి నిబంధనలు పాటించని మెడికల్ షాపులు, వెంటనే చర్యలు తీసుకొని

వీరిపై దృష్టిసారించి నిబంధనలు పాటించాలి అని ప్రజాసంఘాలు ఆరోపిస్తున్నారు.

## ఆంధ్రుల హక్కులను కూడా కాలరాస్తారా.....? ధరణికోట లక్ష్మీనారాయణ,

### బీఎస్పీ పార్టీ రాష్ట్ర కార్యదర్శి



విజయవాడ, (శుభోదయం న్యూస్): 'సిగ్గులేని అధికారపక్ష రాజకీయ నాయకుల్లారా.. అధికారం కోసం, మీ కేసుల కోసం ఆంధ్రుల హక్కులను కూడా కాలరాస్తారా..అధికారం కోసం ఎంత సిగ్గుమాలిన పనులు చేస్తున్నారు. ఆంధ్ర రాష్ట్ర ప్రజల గమనిస్తున్నారు. మీ స్వార్థం కోసం, ప్రత్యేక హోదాని పాచిపోయిన రెండు లడ్డులు ఇస్తారా అని ప్రశ్నించిన పవన్ కళ్యాణ్..అధికారం కోసం నువ్వు ఆడుతున్న నాటకాలు ఆంధ్ర రాష్ట్ర నిరుద్యోగులు గమనిస్తున్నారు..బీసీల పక్షపాతం అని చెప్పుకుంటూ చంద్రబాబు నాయుడు గారు పక్క రాష్ట్రంలో బీసీలు కులగణన చేపడుతుంటే, బీసీలకు 33 శాతం ఇస్తాం 34 శాతం ఇస్తాం అంటూ ఎందుకు..మాకు దయ దక్షిణాల అవసరం లేదు..బీసీ కులగణన చేపట్టి మేమెంతమంది ఉన్నామో మా బీసీలకు అంత వాటా ఇవ్వండి..ఆంధ్ర రాష్ట్ర బీసీలు అంతా గమనిస్తున్నారు.. ఎప్పుడు ఏం చేయాలో అప్పుడు అది చేస్తారు.. కేసుల కోసం భయపడుతున్న జగన్ మోహన్ రెడ్డి గారు, ఆంధ్రుల హక్కుల కోసం మౌనం వీడండి..లేదంటే చరిత్ర హీనులుగా మిగిలిపోతావ్..నీ పార్టీ కోసం పాదయాత్ర చేసిన షర్మిల రెడ్డి గారు ఆంధ్రుల హక్కుల కోసం ఎక్కడికి పోయింది నీ పోరాటం కేంద్రంలో ఏ పార్టీ ఉంటే ఆ పార్టీలోకి వెళ్లి పదవుల పొంది పురందేశ్వరి గారు, మీ నాన్నగారు గౌరవనీయులు ఎన్టీ.రామారావు గారు, తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని కాపాడితే మీ అధికారం కోసం మీ నాన్నగారి ఆత్మగౌరవాన్ని పౌరుషాన్ని కాలరాస్తున్నారు,సమయం వచ్చినప్పుడు మీ అందరికీ సరైన గుణపాఠం చెబుతారు ఆంధ్ర విద్యార్థులు నిరుద్యోగులు ప్రజలు.. రండి తరలి రండి 1-12-2024 ఆదివారం ఉదయం పది గంటలకు విశాఖపట్నంలో బీఎస్పీ పార్టీ చేపడుతున్న మహాధర్నాన్ని జయప్రదం చేయండి, ఆంధ్రుల హక్కు విశాఖ ఉక్కు కాపాడుకుందాం, బిజెపి పార్టీ ఆంధ్రప్రదేశ్కు చేస్తున్న మోసాన్ని ఖండిద్దాం'.

## అయ్యప్ప ఆలయ నిర్మాణం ఈ ప్రాంతానికే ప్రత్యేకం: ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి



రెంటచింతల, మండల రిపోర్టర్- శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్) : రాతిగనుల ప్రదేశంలో భారీ వ్యయంతో నిర్మాణం కానున్న అయ్యప్ప ఆలయ నిర్మాణం వల్ల ఈ ప్రాంతానికి ఆధ్యాత్మికంగా ఓ ప్రత్యేకత రానున్నదని మాచర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండల పరిధిలోని గోలి గ్రామ సమీపంలో రూ.34 కోట్ల అంచనా వ్యయంతో 9 ఎకరాల విస్తీర్ణంలో అధునాతన పద్ధతిలో అయ్యప్ప గుడి నిర్మాణం చేయనున్న శుభసందర్భంలో తెలంగాణ ప్రాంత మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి తో కలిసి ఆయన భూమి పూజ, పూర్ణాహుతి తదితర పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పేద పండితులు సాగి మట్టపల్లి, ధర్మయ్య శాస్త్రి, కార్తికేయల ఆధ్వర్యంలో నవగ్రహ మండపారాధన, వాస్తు హోమం పూజ కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు మంగళ హారతులు అందించారు. అనంతరం ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ మనిషిని సన్మార్గాన్ని నడిపించేందుకు ఆధ్యాత్మిక చింతన రాచబాట అవుతుందన్నారు.ఆధ్యాత్మిక చింతన, భక్తి భావాన్ని పెంపొందించే ఆలయాల నిర్మాణానికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లెడలా ఉంటాయన్నారు. ఇంతటి మహత్కార్యానికి పూనుకున్న త్రిపుర కృష్ణారావును ఆయన అభినందిస్తూ ఆలయ నిర్మాణానికి ఎటువంటి ఆటంకాలు జరగకుండా ఉండేలా నిర్వాహకులకు చేయూత అందిస్తూ దాతలు విరివిగా విరాళాలు అందజేయాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ స్వతహాగా అయ్యప్ప భక్తుడిని అయినందునే ఈ కార్యక్రమంలో పాల్గొనే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు త్రిపుర గోవర్ధన రావు, కోరే నాగేశ్వరరావు, కోటేశ్వరరావు, మణికంఠ, నందిని, గురు స్వామి పటాల సుబ్బారావు, థామస్ పలువురు టీడీపీ, జనసేన నేతలు పాల్గొన్నారు.

## వెంటనే నివేదిక అందజేయాలి

### బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు బత్తుల పద్మావతి




చిలకలూరిపేట,పాలపర్తి శ్రీనివాసరావు(శుభోదయం న్యూస్): తక్షణమే నివేదికను అందజేయాలని ఆదేశించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు బత్తుల పద్మావతి నరసరావుపేట భావన కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థి బిల్డింగ్ పై నుండి దూకి ఆత్మహత్య కు పాల్పడింది. ఇటువంటి సంఘటనలు జరగడం దురదృష్టకరంఇటువంటి సంఘటనలు జరగడం చాలా బాధాకరం. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.తల్లి దండ్రుల కు మా ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ వున్నామని అన్నారు.ఈ సంఘటన పై పోలీస్ శాఖ,విద్యా శాఖ సమగ్ర దర్యాప్తు జరిపి నివేదికను తక్షణమే బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ కు సమర్పించాలని ఆదేశించారు.

## ఉచిత శస్త్ర చికిత్స శిబిరానికి భారీ స్పందన



యాడికి నవంబర్ 17 మండల రిపోర్టర్-బండారు బాలకృష్ణ (శుభోదయం న్యూస్ ):మండల కేంద్రంలోని కోన రోడ్డులో గల శ్రీ వివేకానంద హై స్కూల్లో ఆదివారం నిర్వహించిన ఉచిత శస్త్ర చికిత్స శిబిరానికి భారీ స్పందన లభించని నిర్వాహకులు తెలియజేశారు. మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ మరియు వేడుకాపుర ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరంలో 103 మంది పాల్గొని పరీక్షలు చేయించుకోవడం జరిగిందని మాతృశ్రీ హాస్పిటల్ డాక్టర్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాతృశ్రీ హాస్పిటల్ డాక్టర్ ప్రశాంత్ రెడ్డి మరియు స్త్రీల వ్యాధి నిపుణులు గైనకాలజిస్ట్ డాక్టర్ లలిత దేవి పాల్గొని పేషెంట్లను పరీక్షించి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేయడం జరిగింది.శ్రీ వివేకానంద హై స్కూల్ యాజమాన్యానికి శిబిరాన్ని నిర్వహించుకోవడానికి సహకరించినందుకు మాతృశ్రీ హాస్పిటల్ వారు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుత్తి మాత శ్రీ హాస్పిటల్ మేనేజర్ రాజశేఖర్, సిబ్బంది రాజేష్, ప్రసన్నకుమార్, సురేష్, విజయలక్ష్మి, యశోద, యాడికి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ మరియు వేడుకాపుర ఫౌండేషన్ సభ్యులు బండారు బాలకృష్ణ, ఆలూరు చంద్రశేఖర్ రెడ్డి, చింతా నరసింహ,బడిగించల వేణు, సాకరే శంకరప్ప, సాకరే శ్రీనివాసులు, గాంధీజీ స్కూల్ రామ మోహన్, ఎద్దుల పుల్లయ్య, గుత్తి బ్రాంచ్ ప్రెసిడెంట్ కాయపాటి నరేష్ యాదవ్, పెద్దవడుగూరు బ్రాంచ్ ప్రెసిడెంట్ పర్లపాటి మహేంద్ర, తదితర సభ్యులు పాల్గొనడం జరిగింది.

## భక్తిశ్రద్ధలతో శ్రీతాళికేరప్ప, ఉజ్జినప్పస్వాముల పెద్దపరుష మహోత్సవం



శ్రీసత్యసాయి జిల్లా బ్యూరో పోతులయ్య (శుభోదయం న్యూస్ ): శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండమండలపరిదిలోని రాంపురం (పం) హనుమప్పల్లిలో కురుబకుల ఆరాధ్యదైవం శ్రీబీరలింగేశ్వరస్వామి ప్రతిరూపాలైన శ్రీ తాళికేరప్పస్వామి, ఉజ్జినప్పస్వాములు, హనుమప్పల్లి.నాగాసముద్రంకుర్లపల్లయ్య స్వామి,రాచర్లప్పస్వామి ముష్టేలప్ప స్వామి, కె. లోచర్ల. నాగిరెడ్డిపల్లి పెద్దయ్య స్వామి, కె. నాగిరెడ్డిపల్లి.పెద్దపరుష మహోత్సవం ఆదివారం భక్తిశ్రద్ధలో పెద్దలు నిర్వహించారు.ఈ శ్రీసత్యసాయి జిల్లా కురుబ సంఘం అధ్యక్షులు సామకోటి ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.


## శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో అత్యంత వైభవంగా మహాప్రాకారం.... గాలిగోపురం నిర్మాణాలకు భూమి పూజ



బిట్రగుంట, శుభోదయం న్యూస్), నవంబర్ 17: కొండ బిట్రగుంటలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో అత్యంత వైభవంగా మహాప్రాకారం, గాలిగోపురం నిర్మాణాలకు భూమి పూజ కార్యక్రమం.ఆలయంలో మహాప్రాకారం, గాలిగోపురం నిర్మాణాలకు భూమి పూజ చేసిన శృంగేరి శారద పీఠ జగద్గురువులు శ్రీ శ్రీ శ్రీ విధుశేఖర భారతీ మహా స్వామి వారు.రూ.2.60 కోట్లతో ఆలయ గాలిగోపురం, రూ. 1.65 కోట్లతో ఆలయ మహాప్రాకారం, 23 లక్షలతో రథశాల నిర్మాణ పనులకు శిలాఫలకం ఆవిష్కరించిన స్వామివారు.భక్తుల గోవింద నామస్మరణలు, వేద పండితుల వేద మంత్రోచ్చరణలు, మంగళకర మేళతాళాలతో విధుశేఖర భారతీ మహాస్వామి వారికి పూర్ణకుంభ స్వాగతం పలికిన అర్చకస్వాములు.శ్రీ విధుశేఖర భారతీ మహాస్వామి వారికి వినమ్రపూర్వక స్వాగతం పలికిన రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి.ఆలయంలో వెంకటేశ్వర స్వామి, లక్ష్మి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన శ్రీ విధుశేఖర భారతీ మహాస్వామి వారు..నెల్లూరు జిల్లా విజయయాత్రలో భాగంగా బిట్రగుంట శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని, ఆలయ అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన శృంగేరి శారద పీఠ జగద్గురువులు శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతీ మహాస్వామి వారు.



## అంగరంగ వైభవంగా అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన



సింగరాయకొండ, మండల రిపోర్టర్ - పసుమర్తి జాలయ్య (శుభోదయం న్యూస్ ): సింగరాయకొండ మండలంలోని పాకల చెల్లమ్మ గారి పాలెం లో గత మూడు రోజుల నుండి గ్రామంలో కొనసాగుతున్న విగ్రహ ప్రతిష్టాపనలో భాగంగా ఆదివారం రోజున అగ్నిహోమాలు, జలాభిషేకాలు, వేదపండితుల, పాలేటి రాఘవేంద్ర స్వామి ఆధ్వర్యంలో మంత్రోచ్చరణల మధ్య అభయాంజనేయస్వామి వైభోగంగా కొలువుదీరారు. గ్రామంలోని ఆంజనేయస్వామి దేవాలయ ఆవరణలో విగ్ర ప్రతిష్టాపన కొరకు భక్తులు అధిక సంఖ్యలో తరలిరాగా వేదపండితుల మధ్య ప్రత్యేక పూజలతో శ్రీరామ జయరామ జయజయరామ అంటూ, అంజనేయస్వామి నామస్మరణతో గ్రామ వీధులు మారుమ్రోగాయి. వేలాది మందివీక్షిస్తుండగా స్వామి వారు తీరొక్క పూలతో అందంగా అలంకరించబడి, అంగరంగ వైభవంగా కొలువుదీరారు. విగ్రహ ప్రతిష్టాపనకు తరలి వచ్చిన భక్తులు స్వామి వారిని దర్శించుకొని, మొక్కులు చెల్లించారు. నిర్వహించారు.అనంతరం విగ్రహ ప్రతిష్టకు వచ్చిన సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి కి చెల్లెమ్మ గారి పాలెం గ్రామ కాపులు పెద్దలు మరియు హనుమాన్ మాలధారణ స్వాములుఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ మరియు దాతల ఆధ్వర్యంలో మహాన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు భారీ ఎత్తున తరలివచ్చి మహా అన్నదాన కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. ఈ కార్యక్రమంలో కాపులు గోవిందు రెండో కాపు పోలయ్య మూడో కాపు బాబు మరియు గ్రామ పెద్దలు గురు స్వాములు పెద్దారావు స్వామి జాలరామయ్య స్వామి మరియు గ్రామస్తులు పాల్గొన్నారు



## శ్రీ శైలం అన్నపూర్ణ (ఆర్య వైశ్య) సత్రం కమిటీ చైర్మన్ గోళ్ళ సుబ్బరత్నం (బాబు)

### ఏకగ్రీవానికి కృషి చేసిన మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు



ప్రకాశం జిల్లా బ్యూరో- చంద్ర (శుభోదయం న్యూస్): శ్రీశైలం లోని అన్నపూర్ణ ఆర్యవైశ్య(కంభం) సత్రం నిర్వహణ దశాబ్దాలుగా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. శ్రీశైలంలో శనివారం జరిగిన సత్రం పాలకవర్గం కొత్త కార్యవర్గం ఎన్నికలో సత్రం గౌరవాధ్యక్షులుగా వ్యవహరిస్తున్న మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు కీలకంగా వ్యవహరించారు.వివిధ ప్రాంతాల ఆర్యవైశ్య ప్రముఖులు, ఆశావహులతో రాంబాబు చర్చలు, సంప్రదింపులు జరిపి ఎన్నికలు ఏకగ్రీవం చేశారు. శ్రీశైలం అన్నపూర్ణ ఆర్యవైశ్య(కంభం)సత్రం అధ్యక్షులుగా కంభం పట్టణానికి చెందిన గోళ్ల సాంబశివరావు కుమారుడు గోళ్ల సుబ్బ రత్నం(బాబు) ఏకగ్రీవంగా ఎన్నికయ్యేలా కృషి చేశారు. ఆయన కృషికి సత్రం పాలకవర్గం, కార్యవర్గ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి



దోర్నాల, (శుభోదయం న్యూస్): ప్రకాశం జిల్లా పెద్ద దోర్నాలలోని కర్నూల్ గుంటూరు రహదారి లో పాత ఈద్గా ఎదురుగా ఉన్న గ్రీన్ ఇండియా లాడ్జిలో పిక్కిలి లక్ష్మయ్య అలియాస్ (లక్కీ )24 అనే వ్యక్తి అనుమానాస్పస్థితిలోమరణించాడు మృతుడు అర్ధవీడు మండలం గన్నేపల్లి వాసిగా పెద్దదోర్నాల పోలీసులు గుర్తించారు. లాడ్జి లోని మృతదేహాన్ని పెద్ద దోర్నాల పోలీసులు పరిశీలించి విచారణ చేపట్టారు.

## చలో విజయవాడ బయలుదేరిన..

### జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ (జాప్) శ్రీ సత్య సాయి జిల్లా యూనియన్ సభ్యులు



ధర్మవరం, నియోజకవర్గం ఇంచార్జ్ గోవర్ధన్ రెడ్డి (శుభోదయం న్యూస్):32 వ జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (జాప్) ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సత్యసాయి జిల్లా జాప్ కమిటీ అధ్యక్షులు శ్రీ వైష్ణవ శ్రీనివాసుల ఆధ్వర్యంలో శ్రీ సత్య సాయి జిల్లా జాప్ కమిటీ సభ్యులు చలో విజయవాడ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని స్థానిక ధర్మవరం రైల్వే స్టేషన్ నుండి బయలుదేరడం జరిగింది. జాప్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఉప్పల్ లక్ష్మణ్, మరియు అధ్యక్షులు రవితేజ, రాష్ట్ర కార్యదర్శి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించే 32 జాప్ ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయడానికి ధర్మవరం నుండి బయలుదేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సత్య సాయి జిల్లా అధ్యక్షులు శ్రీ వైష్ణవ శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు గోవర్ధన్ రెడ్డి, దొడ్డ ప్ప, కార్యదర్శి నరసింహులు, సహాయ కార్యదర్శి మూర్తి మడకశిర,ట్రెజరర్ బండి సంజయ్ కుమార్, బత్తిని మధుసూదన్,శివ, అంజన్ రాయుడు, వెంకటరమణ, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ ఆఫీస్ వద్ద నిర్వహించే ధర్నాను జయప్రదం చేయండి

### ఆశా వర్కర్ల యూనియన్ నాయకులు



ధర్మవరం, నియోజకవర్గం ఇంచార్జ్ గోవర్ధన్ రెడ్డి (శుభోదయం న్యూస్): ఆశా వర్కర్స్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సోమవారం కలెక్టరేట్ ఆఫీస్ వద్ద జరుగు ఆశా వర్కర్ల ధర్నాను జయప్రదం చేయాలని సిఐటియు నాయకులు జెవి. రమణ, సిపిఎం నాయకులు అయూబ్ ఖాన్, ఇర్ఫాన, నారాయణమ్మ తెలిపారు. ఈ సందర్భంగా వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, ఆశ రిజిస్టర్లు ప్రభుత్వమే ఇవ్వాలి అని, ఆశా వర్కర్లకు సంబంధం లేని పనులు చేయించరాదని, ఆశా వర్కర్ల నియామకంలో రాజకీయ జోక్యం ఉండరాదని, సెలవులు, ప్రమోషన్లు ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ జీవోను వెంటనే విడుదల చేయాలని తెలిపారు. కనీస వేతనం అమలు చేయాలని ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, ఏఎన్ఎం పోస్టుల భర్తీలు, ఆశా వర్కర్లకు వెయిటేజ్ ఇవ్వాలని, గ్రూప్ ఇన్సూరెన్స్ జీవో ఇవ్వాలని, వేతనముతో కూడిన ప్రసూతి సెలవుల జీవోలు విడుదల చేయాలని వారు తెలిపారు. కావున ఈ డిమాండ్ పరిష్కారానికై జరగబోయే ధర్నాకు ప్రతి ఒక్క ఆశ వర్కర్ పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

### మాల ధారణ భక్తాదులకు భోజన పంపిణీ చేయడం నాకెంతో తృప్తిని ఇచ్చింది

### బిజెపి నాయకుడు డోలా రాజారెడ్డి



ధర్మవరం, నియోజకవర్గం ఇంచార్జ్ గోవర్ధన్ రెడ్డి (శుభోదయం న్యూస్):మాల ధారణ భక్తాదులకు భోజన పంపిణీ చేయడం నాకెంతో తృప్తిని సంతోషాన్ని ఇచ్చిందని బిజెపి నాయకుడు డోలా రాజారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధర్మవరం ఎమ్మెల్యే, ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆశీస్సులతో తాను ఈ భోజన పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతున్నదని తెలిపారు. పట్టణంలోని సాయి నగర్ (పుట్టపర్తి రోడ్డు) లోని శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో ఈనెల 17వ తేదీ నుండి 41 రోజులు దీక్ష కూలిన మాల ధారణ భక్తాదులకు ప్రతిరోజు మధ్యాహ్నం భోజన పంపిణీ చేయబడుతుందని తెలిపారు. నా సొంత ఖర్చులతో ఇటువంటి దైవకార్యాన్ని నిర్వర్తించడం నాకెంతో సంతోషంగా ఉందని తెలిపారు. మాల ధారణ వేసిన భక్తాదులు దైవదూతలతో సమానమని తెలిపారు. ఇటువంటి వారికి సేవ చేయడం నా అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. కావున ఈ అవకాశాన్ని మాల ధారణ వేసిన భక్తాదులు సద్వినియోగం చేసుకొని, తమ ఆశీస్సులను అందజేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో షిరిడి సాయిబాబా కమిటీ అధ్యక్షులు వీరనారాయణ ,ఉపాధ్యక్షులు సీసీ. నారాయణరెడ్డి, కోశాధికారి సూర్యనారాయణ, డైరెక్టర్ సూర్య ప్రకాష్ తోపాటు మాల ధారణ భక్తాదులు పాల్గొన్నారు.

## టీడీపీ ఆధ్వర్యంలో నారా రామ్మూర్తి నాయుడుకు నివాళులు



కనిగిరి, రిపోర్టర్ జీ ప్రసాద్ రావు (శుభోదయం న్యూస్):నారా చంద్రబాబు నాయుడు సోదరుడు, చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే నారా రామ్మూర్తి నాయుడు మృతి పట్ల ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి కొవ్వొత్తులు వెలిగించి నివాళు లర్పించిన టీడీపీ శ్రేణులు.

## తాళ్లూరికి నివాళులర్పించిన కావలి ఎమ్మెల్యే



దగదర్తి(శుభోదయం న్యూస్ ):దగదర్తి మండలానికి చెందిన నెల్లూరు జిల్లా కో-ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ మాజీ చైర్మన్ తాళ్లూరు రమణయ్య నాయుడు గారు ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి గారు ఆదివారం దగదర్తిలోని వారి నివాసానికి చేరుకొని రమణయ్య నాయుడు గారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో దగదర్తి మండల టీడీపీ అధ్యక్షులు అల్లం హనుమంతరావు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి పమిడి రవికుమార్ చౌదరి, కండ్లగుంట మధుబాబు నాయుడు, తదితరులు పాల్గొన్నారు..

## తెలుగుదేశం పార్టీ ఒక మంచి నాయకుడిని కోల్పోవడం దురదృష్టకరం

### తెలుగుదేశం పార్టీ నాయకులు



ధర్మవరం, నియోజకవర్గం ఇంచార్జ్ గోవర్ధన్ రెడ్డి (శుభోదయం న్యూస్): చంద్రగిరి మాజీ శాసనసభ్యుడు తెలుగుదేశం పార్టీ నాయకుడు నారా రామ్మూర్తి నాయుడు ఆకస్మిక మృతి దురదృష్టకరమని, పార్టీకి తీరని నష్టమని ధర్మవరం నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ధర్మవరం పట్టణం తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో నారా రామ్మూర్తి నాయుడు చిత్రపటానికి ధర్మవరం నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా తెలుగుదేశంపార్టీ నాయకులు మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ తీవ్ర సంక్షోభంలో ఉన్న సమయంలో నారా చంద్రబాబు నాయుడు ,నారా రామ్మూర్తి నాయుడు కృష్ణ,అర్జునలులా తెలుగుదేశంపార్టీని ముందుండి నడిపించారని తెలిపారు. నారా రామ్మూర్తి నాయుడు చంద్రగిరి శాసనసభ్యునిగా ఉన్న సమయంలో చంద్రగిరి నియోజకవర్గ అభివృద్ధికి విశేషంగా కృషి చేశారని గుర్తు చేశారు.ఆయన చేసిన సేవలు తెలుగుదేశం పార్టీ ఎన్నటికీ మరువదని తెలిపారు. అనంతరం నారా రామ్మూర్తి నాయుడు కుటుంబానికి భగవంతుడు మనో నిబ్బరాన్ని ప్రసాదించాలని తెదేపా నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో టిడిపి శ్రేణులు పాల్గొన్నారు.

## గిరక రమేష్ అతని కూతురు గిరక సాయి భవిత సంతాప సభ



ధర్మవరం, నియోజకవర్గం ఇంచార్ గోవర్ధన్ రెడ్డి (శుభోదయం న్యూస్):ధర్మవరం పట్టణానికి చెందిన వ్యాయామ ఉపాధ్యాయులు రమేష్ ఇటీవల పెనుకొండ సమీపంలో గుట్టూరు వద్ద జరిగిన ప్రమాదంలో రమేష్ తో పాటు అతని కూతురు సాయి భవిత ఆకస్మిక మరణానికి చింతిస్తూ వారికి శ్రద్ధాంజలి ఘటిస్తూ, ఆదివారం రోజున సంతాప సభ ధర్మవరం పట్టణంలో కాలేజీ గ్రౌండ్ మైదానంలో బాస్కెట్ బాల్ ఆవరణంలో యుటిఎఫ్ శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు శెట్టిపి జయచంద్రా రెడ్డి అధ్యక్షతన సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1992 - 1993 రమేష్ తో పాటు చదువుకున్న 10వ తరగతి బ్యాచ్ మిత్ర బృందం, సహచర వ్యాయామ ఉపాధ్యాయులు, యుటిఎఫ్ నాయకులు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, బాస్కెట్ బాల్, ఫుట్ బాల్ , క్రికెట్ క్రీడాకారులు, హాజరై వారి చిత్ర పటాలకు పుష్ప మాలలతో నివాళులు అర్పించడం జరిగిందన్నారు.తమ సానుభూతిని కుటుంబ సభ్యులకు తెలియజేసి, భవిష్యత్తులో రమేష్ కుటుంబ సభ్యులకు అండదండలుగా ఉంటామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు రామకృష్ణ నాయక్, వెంకట కిషోర్, శ్రీనివాసులు, నారాయణస్వామి, బాస్కెట్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి వాయల్పాడు హి దయ తుల్లా, వ్యాయామ ఉపాధ్యాయులు ఓబులేసు, ఆకులేటి రమేష్, రఘునాథ్ రావు, నాగేంద్ర, శివ కృష్ణ, గోవిందు, రమేష్, 1992 ..1993 మిత్ర బృందం రాయపాటి రామకృష్ణ, జయం రాఘవ, కేశగాల్ల రంజిత్ కుమార్, సాకే రవికుమార్, అన్నం మల్లికార్జున, జింక గిరి, స్టూడియో రామ్మోహన్ , గోల్డ్ హిద్దు,బొగ్గు వెంకటేష్, బిల్లే ప్రసాద్, మైఖేల్, దామోదర్, బాబా, మల్లికార్జున, కపాడం శ్రీనివాసులు, గుర్రం రామాంజనేయులు, రమణారెడ్డి, రామచంద్ర, హాకీ కోచ్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## మహాప్రాకారం గాలిగోపురాలకు భూమిపూజ



బిట్రగుంట, (శుభోదయం న్యూస్): పరిపూర్ణ మానవ జీవితానికి భగవంతుని ఆరాధన అత్యంత ఆవశ్యమని శృంగేరి శారద పీఠ జగద్గురువులు శ్రీ శ్రీ శ్రీ విధుశేఖర భారతీ మహా స్వామి భక్తులకు అనుగ్రహ భాషణం చేశారు.ఆదివారం సాయంత్రం కొండ బిట్రగుంటలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో శృంగేరి శారద పీఠాధిపతి విధుశేఖర భారతీ మహాస్వామి సమక్షంలో అత్యంత వైభవంగా ఆలయ మహాప్రాకారం, గాలిగోపురం నిర్మాణాలకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. నెల్లూరు జిల్లా విజయ యాత్రలో భాగంగా చివరి రోజు బిట్రగుంట క్షేత్రానికి విచ్చేసిన శ్రీ విధుశేఖర భారతీ మహాస్వామి వారికి భక్తుల గోవింద నామస్మరణలు, వేద పండితుల వేద మంత్రోచ్చరణలు, మంగళకర మేళతాళాలతో అర్చక స్వాములు పూర్ణకుంభ స్వాగతం పలకగా, రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి వినమ్రపూర్వక స్వాగతం పలికారు. రూ.2.60 కోట్లతో ఆలయ గాలిగోపురం, రూ. 1.65 కోట్లతో ఆలయ మహాప్రాకారం, 23 లక్షలతో రథశాల నిర్మాణ పనులకు శృంగేరి శారద పీఠ జగద్గురువులు శ్రీ శ్రీ శ్రీ విధుశేఖర భారతీ మహా స్వామి వారు శిలాఫలకం ఆవిష్కరించారు.ఆలయంలో వెంకటేశ్వర స్వామి, లక్ష్మి అమ్మవారిని దర్శించుకుని శ్రీ విధుశేఖర భారతీ మహాస్వామి వారు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా భక్తులను ఉద్దేశించి స్వామి వారు అనుగ్రహభాషణం చేశారు. భగవంతుని సన్నిధికి చేరుకునేందుకు అనేక మార్గాలు ఉన్నాయని, ప్రతి ఒక్కరు కూడా తమకు నచ్చిన మార్గంలో భగవంతుని చేరుకోవాలని ఉద్బోధించారు. తమ శక్తి కొలది భగవంతుడిని పూజించాలని, ఏమీ లేకపోయినా మన మనసును ధ్యాన మందిరంగా మార్చుకోవచ్చని, భగవంతుడి నామస్మరణ కూడా భగవంతుని చేరుకునేందుకు ఒక మార్గంగా ఉపదేశించారు. అత్యంత ప్రాచీనమైన ప్రాంతాల్లో వెలసిన ఆలయాలను కాపాడుకోవడం, సనాతన హిందూ ధర్మ పరిరక్షణకు అందరం కంకణ భక్తులు కావడం మన కర్తవ్యం గా భావించాలని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరు కూడా అత్యంత ప్రసిద్ధి పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న బిట్రగుంట శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి కార్యక్రమాల్లో తమకు తోచిన విధంగా భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ ప్రాంతమంతా సర్వదా స్వామివారి దివ్య అనుగ్రహంతో సస్యశ్యామలంగా వర్ధిల్లాలని ఆయన ప్రార్థించారు. రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ విజయ యాత్రలో భాగంగా శ్రీ విధుశేఖర భారతి మహాస్వామి వారు మన జిల్లాలో పర్యటించడం మనందరి అదృష్టంగా మంత్రి అన్నారు. ఆయన దివ్య ఆశీస్సులతో జిల్లాలో గత రెండు రోజులుగా సోమశిల, పెంచలకోన, బిట్రగుంట క్షేత్రాల్లో అనేక అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారని చెప్పారు. ప్రతి ఒక్కరు కూడా స్వామివారి బోధనలు ఆచరించాలని, భగవత్ సంకల్పంతో సన్మార్గంలో పయనించాలని మంత్రి సూచించారు.కావలి శాసనసభ్యులు కృష్ణారెడ్డి మాట్లాడుతూ విధుశేఖర భారతి మహాస్వామి వారు మన ప్రాంతానికి రావడం మహద్భాగ్యంగా చెప్పారు. ఈ ప్రాంతమంతా ఆయన రాకతో పరవశించిందన్నారు. ఆలయ అభివృద్ధికి అందరూ కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, ఆలయ కార్యనిర్వహణ అధికారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



## బాలల హక్కులను కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది - మంత్రి శ్రీ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి.



సింగరాయకొండ,మండల రిపోర్టర్- పసుమర్తి జాలయ్య (శుభోదయం న్యూస్) : సాంత్వన సేవా సమితి ఆధ్వర్యంలో "బంగారు బాల్యం- బాలల హక్కులు" గోడపత్రికను మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. నేటి బాలలే రేపటి మన దేశ భవిష్యత్తు. బంగారు బాల్యం చాలా విలువైనది అది బాలల ఉజ్వల భవిష్యత్తుకు నాంది కావాలి నాణ్యమైన విద్య ప్రతి ఒక్కరికి అందాలని అన్నారు... బాలల హక్కులు కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. బాలలపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ బంగారు బాల్యం లాంటి కార్యక్రమాలు చేపట్టిన జిల్లా కలెక్టర్ తమిమ్ అన్సారీయా అభినందనలు తెలియజేసినారు.. అలాగే స్వచ్ఛంద సంస్థలు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేస్తున్నందుకు ప్రత్యేకంగా సంస్థ డైరెక్టర్ జయ కుమార్ అభినందనలు తెలియజేసినారు.. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా పంచాయతీ అధికారి, సింగరాయకొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ హజరత్తయ్య , పంచాయతీరాజ్ %ఐజు% మరియు కిషోర్, మదన్, విక్టర్ పాల్ , సుదర్శి చంటి తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ డే సందర్భంగా విలేఖరులకు చిరు సత్కారం



యాడికి, మండల రిపోర్టర్ - బండారు బాలకృష్ణ (శుభోదయం న్యూస్): మండలంలోని రాయల్ చెరువు గ్రామంలో గల లయన్స్ క్లబ్ ఆఫీసు నందు నేషనల్ జర్నలిస్ట్ డే సందర్భంగా విలేఖరులకు చిరు సత్కారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు మాట్లాడుతూ కత్తికన్నా కలం గొప్పదని, సమాజంలో జరిగే అన్యాయాలను అక్రమాలను ఎత్తి చూపడానికి జర్నలిస్టులు ఎంతగానో శ్రమిస్తున్నారని, ఏదైనా సమస్య ఉన్నప్పుడు విలేఖరులు పత్రికలలో మీడియాలో ప్రచురించినప్పుడు అధికారులలో చలనం కలిగి వాటిని పరిష్కరిస్తున్నారని, తద్వారా ప్రజలకు అధికారులకు మీడియా ప్రతినిధులు వారధిగా పనిచేస్తున్నారని, తెలియజేశారు. ఈ సందర్భంగా మండలంలోని విలేఖరులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విలేఖరులు కూడా మాట్లాడుతూ మమ్మల్ని గుర్తించి ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నందుకు లయన్స్ క్లబ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ మెంబర్స్ లైన్ అధ్యక్షులు చల్లా సూర్యనారాయణ, జోన్ చైర్మన్ రవి కుమార్ రెడ్డి, చాటర్ ప్రెసిడెంట్ రవి ప్రసాద్, పాస్ట్ రీజియన్ చైర్మన్ సత్యనారాయణ,లయన్ కులశేఖర్ నాయుడు, సెక్రటరీ రామకృష్ణ, లయన్ కూచి సూర్యనారాయణ, లయన్ ఇస్మాయిల్, లయన్ మనోహర్, లయన్ చేశానంద్ రెడ్డి, లయన్ రాము, లయన్ రాజశేఖర్, లయన్ జయరాం రెడ్డి, లయన్ కె ఎల్ ఎన్ గౌడ్, లయన్ అల్లా బకాష్ తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి సభ్యత్వాన్ని వేగవంతం చేయండి! - బెజవాడ



టంగుటూరు మండల రిపోర్టర్ - వెంకటేశ్వర్లు టీ (శుభోదయం న్యూస్) :- టంగుటూరు మండలంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని స్థానిక తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బెజవాడ వెంకటేశ్వర్లు ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బూత్ కమిటీ కన్వీనర్లు యూనిట్ ఇన్చార్జిలు వివిధ గ్రామస్థాయి నాయకులు ఈ విషయంపై దృష్టి సారించి త్వరితగతిన టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పూర్తి చేయాలని పార్టీ శ్రేణులకు ఆయన పిలుపునివ్వడం జరిగింది.

## బాల బాలికలకు చిత్రలేఖన పోటీలు



రెంటచింతల, మండల రిపోర్టర్- శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్) : 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకొని మండల కేంద్రమైన చింతల లోని శాఖా గ్రంథాలయం ఆధ్వర్యంలో నాలుగోరోజు ఆదివారం బాల బాలికలకు చిత్రలేఖన పోటీలను నిర్వహించారు. ఉదయం జూనియర్స్ కు ప్రకృతి దృశ్యాల పై, సాయంత్రం సీనియర్స్ కు సేవ్ గర్ల్స్ మీద చిత్రలేఖనం పోటీలను నిర్వహించినట్లు గ్రంథాలయ అధికారి ఆర్ రాజ్ కిషోర్ తెలిపారు. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు పోటీలు ఎంతో ఉపయోగపడతాయని గ్రంథాలయాధికారి తెలిపారు. స్థానిక లూథరన్ గర్ల్ హై స్కూల్, బాల వికాస్, సెయింట్ ఆన్స్, అల్ఫోన్స్ తదితర పాఠశాల నుండి 50 మంది విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొని ప్రతిభను ప్రదర్శించారన్నారు. విజేతలకు త్వరలో బహుమతులు అందజేయనున్నట్లు ఆయన వెల్లడించారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## ప్రశాంతంగా గ్రూప్-3 పరీక్షలు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో - శ్రీనివాస్ (శుభోదయం న్యూస్): జిల్లాలో గ్రూప్ 3 పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయని.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష. అన్నారుఆదివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి శాంతి నగర్ లొని ట్రినిటీ డిగ్రీ కళాశాల రామగిరి లోని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల పరీక్ష కేంద్రాలలో జరుగుతున్న గ్రూప్ 3 పరీక్షలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష. పరీక్ష కేంద్రాలలో అభ్యర్థులకు కల్పించిన వసతులు బయోమెట్రిక్ విధానం అభ్యర్థుల చెకింగ్ ప్రక్రియ లైటింగ్ వంటి ప్రక్రియ సజావుగా జరుగుతుందో లేదో పరిశీలించి. జిల్లాలో గ్రూప్ 3 పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయని కలెక్టర్ తెలిపారు. పెద్దపెల్లి జిల్లాలో మొత్తం 8 వేల 947 మంది అభ్యర్థులకు 18 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయగా ఆదివారం ఉదయం జరిగిన మొదటి పేపర్ పరీక్షకు 4557 మంది అభ్యర్థులు హాజరు కాగా. 4390 మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారని మధ్యాహ్నం జరిగిన పరీక్షకు 4440 మంది అభ్యర్థులు హాజరు కాగా. 4507 మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారని కలెక్టర్ తెలిపారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత మెగా మెడికల్ క్యాంప్ కు భారీ స్పందన

### 400 మందికి పైగా రోగులకు పరీక్షలు

### రోగులకు ఉచితంగా మందులు పంపిణీ



ప్రకాశం జిల్లా బ్యూరో - చంద్ర (శుభోదయం న్యూస్): కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలోని మల్లికార్జున రెడ్డి మల్టీ స్పెషాలిటీ వైద్యశాల నందు డాక్టర్ పి మల్లికార్జున రెడ్డి ఆధ్వర్యంలో ఎముకలు కీళ్ల





సంబంధిత సమస్యల ఉచిత మెగా మెడికల్ క్యాంప్ ను ఆదివారం నిర్వహించారు. ఈ క్యాంపుకు పామూరు మండలం నుంచి రోగులు భారీగా హాజరయ్యారు. సుమారు 400 మందికి పైగా రోగులకు ఉచితంగా వైద్య పరీక్షలు, అవసరమైన వారికి ఉచితంగా మందులు కూడా పంపిణీ చేసినట్లు డాక్టర్ పి మల్లికార్జున రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఎముకలు, కీళ్ల సమస్యలకు వందల కిలోమీటర్లు ప్రయాణం చేయాల్సి వచ్చేదని నేడు మండల కేంద్రమైన పామూరులో వైద్యశాల ఏర్పాటు చేయడంతో వేలాదిమందికి తక్కువ ఖర్చుతో వైద్య సేవలు అందించినట్లు అన్నారు. ఈ సందర్భంగా పలువురు రోగులు శుభోదయం జిల్లా బ్యూరో (చంద్ర)తో మాట్లాడుతూ ఎముకలు కీళ్లకు సంబంధించిన సమస్యల బాధితులు మన ప్రాంతంలో ఎక్కువగా ఉన్నారని, డాక్టర్ పి మల్లికార్జున్ రెడ్డి సేవా దృక్పథంతో 400 మందికి పైగా రోగులకు ఉచితంగా వైద్య పరీక్షలు అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేయడం గొప్ప విషయమని వారన్నారు. ఈ కార్యక్రమంలో హాస్పటల్ సిబ్బంది, పలువురు పట్టణ ప్రముఖులు, పలువురు రోగులు పాల్గొన్నారు.

## మా పిల్లలు..మా బాధ్యత అంశంపై అవగాహన నిర్వహించిన ఎంవిఎస్ పార్వతి




ప్రకాశం జిల్లా బ్యూరో - చంద్ర (శుభోదయం న్యూస్): ఆదివారం కనిగిరి నియోజకవర్గం పామూరు మండలంలోని డివి పల్లి అంగన్వాడీ కేంద్రంలో బంగారు బాల్యం వారోత్సవాలలో భాగంగా నాలుగవ రోజు మా పిల్లలు మా బాధ్యత అంశం గురించి ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎం వి ఎస్ పార్వతి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలలకు బంగారు బాల్యాన్ని ఇద్దామని నేటి బాలలే రేపటి పౌరులని బాల బాలికలు అందరూ ముఖ్యంగా చదువుకోవాలని బాలికలకు 18 సంవత్సరములు బాలురకు 21 సంవత్సరంలో నిండువరకు వివాహం చేయరాదని బాల్య వివాహాల వంటి సాంఘిక దురాచారాలను అరికట్టాలని నిర్బంధ ఉచిత విద్య హక్కు చట్టం ప్రకారం అందరికీ



విద్యనందించాలని బాల కార్మికుల నిర్మూలన చట్టం ప్రకారం బాలులను కార్మికులుగా పంపడం తల్లిదండ్రులు చేయకూడదని ఆమె సూచించారు. అంగన్వాడీ కేంద్రంలో అందించే పోషకాహారమును పిల్లలు తల్లులు తీసుకోవడంతోపాటు చౌకగా దొరికే చిరుధాన్యాలు కూరగాయలు పండ్లు ఆకుకూరలు తీసుకోవడం ద్వారా ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. గుడ్ టచ్ బాడ్ టచ్ గురించి వివరించడం జరిగింది. బాలల రక్షణ కొరకు బాలల హక్కులు రక్షణ సమితి ఏర్పాటు చేశారని బాల్యవివాహాలు జరిగిన, లైంగిక వేధింపులు జరిగిన, అనాథ బాలికల సంరక్షణ కొరకు చైల్డ్ హెల్ప్ లైన్ 1 0 9 8 కి ఫోన్ చేయాలని ఆమె సూచించారు. తదుపరి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్వయంకృషి సేవా సంస్థ అధ్యక్షులు డాక్టర్ షేక్ నాయబ్ రసూల్, గ్రామ సర్పంచ్ చల్ల రత్తమ్మ, అంగన్వాడీ కార్యకర్తలు ఎన్వికె పనికుమారి, జి కృష్ణవేణి, మల్లీశ్వరి, గ్రామంలోని కిశోర బాలికలు డ్వాక్రా సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## శ్రీ గాయత్రీ బ్రాహ్మణ సేవ సంఘం ఆధ్వర్యంలో కార్తీక వన సమారాధన






అనకాపల్లి జిల్లా, (శుభోదయం న్యూస్): శ్రీ గాయత్రీ బ్రాహ్మణ సేవ సంఘం మాకవరపాలెం, అనకాపల్లి జిల్లా.మాకవరపాలెం మండలం, అనకాపల్లి జిల్లాలో గల శ్రీ గాయత్రీ బ్రాహ్మణ సేవ సంఘం వారు కార్తీక మాసం సందర్భంగా కార్తీక వన సమారాధన మరియు అనకాపల్లి జిల్లా వారీగా బ్రాహ్మణ సంఘం సభ్యుల కలయిక కార్యక్రమం నిర్వహించారు. దీనిలో సంఘ సభ్యులు ఎంతో మంది పాలుగొని కార్యక్రమాన్ని విజయవంతం చేసారు. ఎంతో మంది పేద బ్రాహ్మణులకు మరియు ఉపాధి లేని వారికీ సంఘం తరపున వీలైనంత వరకు సహకరించినంత వరకు చేసాము అని ఆ సంఘ అధ్యక్షులు- శ్రీ సన్నిధి సత్యనారాయణ, ప్రధాన దళధిపతి - శ్రీ మతి చాగంటి వి. ఎస్. మహాలక్ష్మి మరియు సహాయ కార్యదర్శి - శ్రీ పూళ్ల వెంకట సత్యనారాయణ గారు ఒక ప్రకటనలో తెలిపారు.శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవ సంఘం వారి ఆధ్వర్యంలో రైల్వే రిటైర్డ్ ఎంప్లాయ్ అయ్యిన శ్రీ ఆచంట సత్యశ్రీనివాస్ ని వాళ్ళ తమ్ముడు గారైన శ్రీ మతి శ్రీ ఆచంట వీర రాజా శేఖర్ కుటుంబ సభ్యులు సన్మానం చేసారు.

## శిష్యునికి గురువు ఆర్థిక సహాయం : సి. బుచ్చిరెడ్డి...



దోమ, మండల రీపోటర్ - విజయ్ (శుభోదయం న్యూస్):మండల కేంద్రనీకి చెందిన యం.డి రఫిక్ అనారోగ్యంతో నగరంలోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.ఈ విషయం తోటి శిష్యుల ద్వారా తెలుసుకొన్న దోమ గ్రామ విశ్రాంత ఉపాధ్యాయులు సి.బిచ్చిరెడ్డి వెంటనే ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం యం.డి రఫిక్ కు 5,000 వేల రూపాయలు ఆర్థిక సహాయన్ని తోటి శిష్యులకు అందజేశారు.ఈ సందర్భంగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రఫిక్ అనారోగ్యంతో తొందరగా కోలుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో శిష్యులు మాజీ కో అప్షన్ సభ్యుడు ఖాజాపాష,బోసు,శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు..

## పెళ్లి వేడుకల్లో దోమ మాజీ సర్పంచ్ కె రాజిరెడ్డి



దోమ, మండల రిపోర్టర్ - విజయ్ (శుభోదయం న్యూస్ ): కరీంనగర్ పరిసరాల్లోనీ తిరుమల గార్డెన్ లో ఆదివారం జరిగిన తమ సమీప బంధువులైన కొండాపురం రోహిత్ కుమార్ రెడ్డి,మనీషా రెడ్డి పెళ్లి వేడుకల్లో రాష్ట్ర సర్పంచుల నాయకులు,దోమ మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు కె.రాజిరెడ్డి,వైష్ణవి హోటల్ గ్రూప్స్ చైర్మన్ వెంకట్ రాంరెడ్డితో కలిసి నూతన వదువరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి,బాలవర్ధన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ జి వన్ కాంట్రాక్టు కార్మిక సంఘం మహిళా ఇంచార్జిగా పోరండ్ల శారద నియామకం



రామగుండం మండలం రిపోర్టర్ - తిరుపతి, (శుభోదయం న్యూస్) : ఐఎన్టీయూసీ అనుబంధ సింగరేణి కోల్ మైన్స్ కాంట్రాక్టు అండ్ అవుట్సోర్సింగ్ లేబర్ యూనియన్ ఆర్ జి వన్ కాంగ్రెస్ మహిళ ఇంచార్జిగా పోరండ్ల శారద నియమితులయ్యారు. ఈఅవకాశం కల్పించిన జాతీయ అధ్యక్షులు సంజీవరెడ్డి, సెంట్రల్ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్, తన నియామకాన్ని సహకరించిన రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ లకు పోరండ్ల శారద కృతజ్ఞతలు తెలిపారు.

## మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో భాగంగా ముంబై లోని చార్కోప్ ప్రవాసిగా సోమారపు లావణ్య



రామగుండం మండలం రిపోర్టర్-తిరుపతి, (శుభోదయం న్యూస్ ): మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో భాగంగా తెలంగాణ రాష్ట్ర మహిళా మోర్చా 6 గురు రాష్ట్ర మహిళ నాయకులతో పాటు పెద్దపల్లి జిల్లాకు చెందిన మహిళా మోర్చా రాష్ట్ర నాయకులు సోమారపు లావణ్య రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు ముంబై లోని



చార్కోప్ అసెంబ్లీ లో నరేంద్ర మోడీ గారి నాయకత్వంలో ప్రవాసిగా 5 రోజులు ఇన్చార్జ్ గా పనిచేస్తూ చాలా చురుగ్గా మహిళాలను కలుస్తూ పని చేస్తున్నారు. బీజేపీ ని బలోపేతం చేస్తూ వారి విజయానికి కృషి చేస్తున్నారు. 11 సంవత్సరములుగా పేద మధ్యతరగతి కుటుంబాలకు మోడీ అందిస్తున్న సంక్షేమ పథకాలను అలాగే ప్రపంచ స్థాయిలో భారతదేశాన్ని అగ్రగామిగా నిలపడానికి ప్రపంచ దేశాలతో మోడీ వ్యవహరిస్తున్న తీరును ,మహారాష్ట్ర లో మోడీ చేసిన అభివృద్ధిని వివరిస్తూ చురుకుగా ప్రచారంలో పాల్గొనడం జరుగుతుంది చార్కోప్ అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థి యోగేష్ సాగర్ నీ అధిక మెజార్టీతో గెలిపించి అసెంబ్లీకి పంపించాలని ఆయన తరపున ఇంటింటి ప్రచారము, బూత్ కమిటీలు, శక్తి కేంద్రాలతో మరియు స్ట్రీట్ కార్నర్ మీటింగ్లలో పాల్గొనడం జరుగుతున్నది. మహారాష్ట్ర అసెంబ్లీ ప్రచారంలో మహిళా మోర్చా రాష్ట్ర జనరల్ సెక్రటరీ సుధ, స్టేట్ మెంబర్స్ మాధవి, నీలిమ ,సంగీత తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం



దోమ, మండల రిపోర్టర్ - విజయ్ (శుభోదయం న్యూస్):దోమ మండలం ,మోత్కూరు గ్రామానికి చెందిన బైండ్ల వెంకటయ్య చిన్న కూతురు ఎల్లమ్మ గత ఒక సంవత్సరం నుండి ఆరోగ్యం బాలేక ఇంట్లోనే ఉంటుంది. వాళ్ళ ఇంటి పరిస్థితి బాగాలేక ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ విషయం తెలుసుకున్న మోత్కూరు గ్రామ నివాసి చాకలి శ్రీనివాస్ వారి భార్య తమ వంతు సహాయంగా ఆ కుటుంబానికి 5వేల రూపాయలు ఎల్లమ్మకు ఇంటికి వెళ్లి పరామర్శించి అందజేశారు . వీరు హైదరాబాదులో సొంతంగా హొటల్ నడిపించుకుంటున్నారు వారికి వచ్చిన ఆదాయంలో మా నాన్న (చాకలి మూలింటి అనంతయ్య) జ్ఞాపకార్థంగా తమకు తోచిన సహాయం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వి5 న్యూస్ రిపోర్టర్ సురేష్, చిన్నయ్య రాములు, మొగులయ్య, మల్లేష్ విజయ్, తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ ఎంపీ రఘునందన్ రావును కలిసిన ఈర్ల రాజు ముదిరాజ్



అమీన్పూర్ (శుభోదయం న్యూస్ ):మెదక్ పార్లమెంట్ సభ్యులు గౌరవనీయులు రఘునందన్ రావు ని అమీన్పూర్ బిజెపి మండల అధ్యక్షులు ఈర్ల రాజు ముదిరాజ్ అమీన్పూర్ మండలంలో గల వివిధ కాలనీలో నీ



సమస్యల గురించి కలవడం జరిగింది. ముఖ్యమైన సమస్యలు ఎలక్ట్రిసిటీ ట్రాన్స్ఫార్మర్స్,రోడ్లు ,డ్రైనేజీ, మిషన్ భగీరథ వాటర్,క్రీడా మైదానం కొరకు,మరియు శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి టెంపుల్ సమస్య పైన కాలనీ నాయకులతో కలిసి ఎంపీకి వినతి పత్రము ఇవ్వడం జరిగింది. ఎంపీ గారు సానుకూలంగా స్పందిస్తూ అతి తొందరలో దశలవారీగా ప్రతి సమస్యను తీరుస్తామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రామగుండంలో ప్రజపాలనకు బదులుగా పోలీస్ పాలన నడుస్తోంది

### రామగుండం మాజీ ఎంఎల్ఏ పెద్దపల్లి జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్



రామగుండం మండలం రిపోర్టర్-తిరుపతి,(శుభోదయం న్యూస్) : రామగుండం లో ప్రజపాలనకు బదులుగా పోలీస్ ర్యాజం... పోలీస్ పాలన నడుస్తుందని,రామగుండంలో ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ కక్ష్యపూరిత రాజకీయాలు చేస్తూ బి ఆర్ఎస్ నాయకులపై పోలీసులతో దాడులు చేయిస్తూ, అక్రమ కేసులు పెడుతూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని రామగుండం మాజీ ఎంఎల్ఏ కోరుకంటి చందర్ గారు ధ్వజం మెత్తారు. అదివారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రామగుండంలో ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ ప్రజాపాలన బదులు పోలీస్ పాలన, నియంత పాలనను కొనసాగిస్తున్నారని ఆరోపించారు. ప్రజలకు జరుగుతున్న అన్యాయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని ప్రతిపక్ష పార్టీగా నిరసన కార్యక్రమం చేపట్టకుండా పోలీసులతో తమను ఎక్కడికి అక్కడ అడ్డుకుంటూ, దాడులు చేస్తూ తమపై కేసులు పెడుతూ వస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలపై తమ మున్సిపల్ కార్యాలయంలో నిరసన తెలిపే హక్కును కూడా కాలరాస్తూ ఎమ్మెల్యే ప్రోద్బలంతో మహిళా కార్పొరేటర్లపై కేసులు పెట్టించడమే కాకుండా పోలీస్ స్టేషన్ కు వెళ్లిన మహిళా కార్పొరేటర్లను, దళిత మహిళలను సీఐ దుర్భాలాడడం దుర్మార్గమని అన్నారు. ట్రస్ట్ కు సంబంధించిన భూమిలో ఆలయాన్ని నిర్మాణం చేయాలని పూనుకుంటే ఎమ్మెల్యే తనకు సంబంధించిన వ్యక్తితో తమపై, తన తండ్రిపై, అక్కడ ఉన్న వారిపై పెట్రోల్ పోసి హత్యచేయాలని చూసారని అయినా పోలీసులు అతనిపై హత్యాయత్నం కేసు పెట్టకుండా కాపాడుతున్నారని ఆరోపించారు. ఈ విషయంలో పోలీస్ పై అధికారులు చర్యలు తీసుకోకపోతే %×+% వరకు వెళుతామని అప్పటికి న్యాయం జరగకపోతే ప్రజా క్షేత్రంలో పోరాటాలకు సిద్దమవుతామని హెచ్చరించారు. ఈ విలేఖరుల సమావేశంలో డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు అంతర్గ%శీ% మాజీ జెడ్పీటీసీ అముల నారాయణ, కార్పొరేటర్లు కల్వచర్ల కృష్ణవేణీ,కవితా సరోజినీ నాయకులు నూతి తిరుపతి,పిల్లి రమేష్, బోడ్డు రవీందర్ నారాయణదాసు మారుతి అచ్చే వేణు తోకల రమేష్ సట్టు శ్రీనివాస్ జహిద్ పాషా నీరటి శ్రీనివాస్ కిరన్ జీ రమ్య యాదవ్,ముద్దసాని సంద్యారెడ్డి,గుర్రం పద్మ, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## నవంబర్ 19న గోదావరిఖని ఆర్టీసీ డిపో ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయండి

### సిఐటియు రాష్ట ఉపాధ్యక్షులు భూపాల్



గోదావరిఖని టౌన్ రిపోర్టర్-సురేష్,(శుభోదయం న్యూస్): ఈరోజు శ్రామిక భవన్,సీఐటీయూ కార్యాలయం లో సీఐటీయూ జిల్లా కమిటీ సమావేశం జరిగింది.జిల్లా అధ్యక్షులు వేల్పుల కుమారస్వామి ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ గారు మాట్లాడుతూ గత ప్రభుత్వం ఆర్.టి.సి.లో కార్మిక సంఘాలను నిషేధించారని గుర్తుచేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే కార్మిక సంఘాలను పునరుద్ధరిస్తామని చెప్పి ఇప్పటికీ 10 నెలలు గడుస్తున్నా గత ప్రభుత్వ విధానాలనే అవలంభిస్తోందని అన్నారు. దీనివల్ల డిపో మేనేజర్లు,అధికారులు ఆర్.టి.సి. కార్మికులపై కటినంగా వ్యవహరిస్తూ పనిభారం మోపుతున్నారని అన్నారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడంతో తగినన్ని బస్సులు లేక కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.ఆర్.టి.సి. లోనికి కార్మిక సంఘాలను అనుమతించక పోవడంతో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల్ని పరిష్కరించే పరిస్థితి లేకుండా పోయిందని అన్నారు.ఆర్.టి.సి.లో కార్మిక సంఘాలను అనుమతించాలని, వెంటనే గుర్తింపు ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆర్.టి.సి. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సీఐటీయూ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 19న తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని డిపోల వద్ద ధర్నాలకు పిలుపునివ్వడం జరిగింది.అందులో బాగంగా గోదావరిఖని బస్ డిపో వద్ద ధర్నా నిర్వహించడం జరుగుతుందనిఈ ధర్నాలో ఆర్.టి.సి. కార్మికులు,సీఐటీయూ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు. ఈశమవేశంలో జిల్లా కార్యదర్శి ఏ.ముత్యం రావు,జిల్లా ఉపాధ్యక్షులు. ఎన్.బిక్షపతి,సహాయ కార్యదర్శులు అంజయ్య,రవీందర్,జ్యోతి పాల్గోన్నారు.

## 25వ డివిజన్ పద్మావతి కాలనీ సమస్యలు వెంటనే పరిష్కరించండి



గోదావరిఖని టౌన్ రిపోర్టర్-సురేష్,(శుభోదయం న్యూస్) పద్మావతి కాలనీవాసులు సుమారు వంద మంది కుటుంబ సమేతంగా గత పది సంవత్సరాల నుండి పరిష్కారం కానీ రోడ్లు మరియు డ్రైనేజీ సమస్యలపై స్థానిక శాసనసభ్యులు గౌరవనీయులైన మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ ని వారి క్యాంప్ ఆఫీస్ లో కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది, రాజీవ్ రహదారి స్కూప్స్ (కవిత టాకీస్) ఐస్ క్రీమ్ పార్లర్ నుండి కోర్టు వెనకాల



వరకు గల మెయిన్ రోడ్డు ను తవ్వి మట్టి తీసి ఉంచడం వల్ల కాలనీకి స్కూల్ వ్యాన్సు మరియు ఆటో మరియు అండర్ గ్రౌండ్ కుండీలు పగిలి నీరు రోడ్డు మీదకు రావడం వల్ల పలు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని ఎమ్మెల్యే కి విన్నవించుకోవడం జరిగింది. దీనికి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి త్వరలోనే వాటి పరిష్కారము అయ్యేవిధంగా చూస్తానని కాలనీవాసులకు హామీ ఇవ్వడం జరిగింది. దీనికి పద్మావతి కాలనీవాసులు అందరూ కుటుంబ సమేతంగా ఎమ్మెల్యే కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలపడం జరిగింది.

## ప్రజా పాలన విజయోత్సవ సభను సక్సెస్ చేద్దాం..: ఎమ్మెల్యే జీఎస్సార్



రేగొండ మండలం రిపోర్టర్:మంతెన సురేష్ (శుభోదయం న్యూస్) : రేగొండ మండల కేంద్రంలోఈనెల 19న హన్మకొండ పట్టణంలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో జరపతలపెట్టిన ప్రజా పాలన విజయోత్సవ సభకు ముఖ్య అతిథిగా సీఎం రేవంత్ రెడ్డి రానున్నారని, ఇట్టి సభకు ఉమ్మడి రేగొండ మండలం నుండి పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ శ్రేణులు, మహిళలు తరలిరావాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర



సత్యనారాయణ రావు పిలుపునిచ్చారు. ఈరోజు సాయంత్రం రేగొండ మండల కేంద్రంలో మండల ప్రెసిడెంట్ నర్సయ్య అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ విజయోత్సవ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోనే మొదటి సభ హన్మకొండ లో నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. కావున, ఉమ్మడి రేగొండ మండలంలోని అన్ని గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో ప్రజలు, మహిళలు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఇప్ప కాయల నరసయ్య, గుంటోజు కిష్టయ్య, పున్నాం రవి, పట్టెం శంకర్, బ్రహ్మం, దేవేందర్, వినోద్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## నాందేడ్ ఎంపీ స్వర్గీయ వసంతరావు చావన్ చిత్రపటానికి నివాళులర్పించిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

### కార్యక్రమంలో పాల్గొన్న నీలం మధు ముదిరాజ్



పటాన్చెరు(శుభోదయం న్యూస్ ):ఇటీవల అనారోగ్యంతో కన్నుమూసిన నాందేడ్ ఎంపీ వసంత్ రావు చావన్ చిత్రపటానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం నాయగవ్ అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రచారానికి సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్



రెడ్డి,మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,జూపల్లి కృష్ణారావు,జహీరాబాద్ ఎంపీ అభ్యర్థి సురేశ్ షెట్కర్, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్,మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్, టీ ఎం ఆర్ ఈ ఐ ఎస్ బోర్డు వైస్ చైర్మన్ మహ్మద్ ఫహీమోద్దీన్ ఖురేషి మరియు స్థానిక నాయకులతో కలిసి వసంతరావు చావన్ నివాసంలో వారి కుటుంబాన్ని పరామర్శించారు. నాందేడ్ లోక్ సభతో పాటు నయగావ్ నియోజకవర్గంలో ఓటమెరుగని నేతగా ప్రజా పక్షపాతిగా అభివృద్ధి ప్రదాతగా అత్యుత్తమ సేవలందించి అభివృద్ధి బాటలో పయనింపచేసిన వసంత్రావు చావాన్ ఆశయాలను నాందేడ్ లోక్ సభ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వసంతరావు చవాన్ వారసుడు రవీంద్ర చవాన్, నాయగావ్ అసెంబ్లీ అభ్యర్థి మీనల్ పాటిల్ కొనసాగించాలని సీఎం సూచించారు. మహారాష్ట్ర ప్రజల నుంచి వస్తున్న స్పందన చూస్తే మహారాష్ట్రలో కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఏర్పడడం ఖాయమని సీఎం ధీమా వ్యక్తం చేశారు.

## ఆరోగ్య సమాజాభివృద్ధికి తోడ్పడాలి అయ్యప్ప ఆలయ అభివృద్ధికి లక్ష విరాళం ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి



ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో- శ్రీనివాస్ (శుభోదయం న్యూస్) నవంబర్ -17: ఆరోగ్య సమాజాభివృద్ధికి ప్రతి ఒక్కరూ సమిష్టిగా ముందుకు పోవాలని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత కరీంనగర్ పట్ట బాద్రులు ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ వి నరేందర్ రెడ్డి అన్నారు ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం సుల్తానాబాద్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానసికంగా శారీరకంగా పటిష్టంగా ఉంటేనే ఆరోగ్య సమాజాన్ని నిర్మించవచ్చు నని అన్నారు. క్రీడా రంగాన్ని ప్రాత్యాంశంగా గుర్తించి. ప్రవేశపెట్టాల్సిన అవసరం ఉందన్నారు దీంతో విద్యార్థి దశ నుంచే వ్యాయామం పట్ల విద్యార్థులను ఆసక్తి పెంచుకునే అవకాశం తోపాటు పటిష్టంగా ఎదిగే అవకాశం ఉంటుందన్నారు. రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మద్దతు తెలిపి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వాకర్స్ ను కోరారు తాను ఎన్నికైతే వాకర్స్ ఎదుర్కొంటున్న సమస్యల పట్ల ప్రత్యేక దృష్టి పెట్టి పరిష్కరిస్తానన్నారు. ప్రతి ఒక్కరిని పరిచయం చేసుకొని తనకు మద్దతు తెలపాలని ఆకాంక్షించారు. అనంతరం పట్టణంలోని నీరుకుల్ల రోడ్డులోని అయ్యప్ప ఆలయ అభివృద్ధికి ఒక లక్ష రూపాయల విరాళాన్ని ప్రకటించారు. అలాగే విజ్ఞాన్ స్కూల్ కరస్పాండెంట్ బుచ్చిరెడ్డి మాజీ ఎంపిటిసి సూర శ్యామ్ స్థానిక కౌన్సిలర్ గొట్టం లక్ష్మీ లను మర్యాదపూర్వకంగా కలిసి మద్దతు తెలిపాలని కోరారు. వేరువేరుగా జరిగిన కార్యక్రమాల్లో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ అయ్యప్ప ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు బుచ్చిరెడ్డి సాయిరి మహేందర్. గొట్టం మహేష్, కందుకూరి ప్రకాష్ రావు. కానిపర్తి తిరుపతిరావు మునీందర్. అమీరిశెట్టి తిరుపతి. పెగడ పరుశురాం వేముల కిరణ్. కాసర్ల మధుసూదన్ రెడ్డి. పిడుగు పోచాలు. గరిగే శ్రీనివాస్ లెక్కల గంగాధర్. తొర్రికొండ తిరుపతి తదితరులున్నారు.

## జాతర లో తప్పిపోయిన బాలుని తల్లిదండ్రులకు అప్పగింత



రేగొండ, మండల రిపోర్టర్:-మంతెన సురేష్, (శుభోదయం న్యూస్ ):రేగొండ మండలం శ్రీ బుగులోని జాతరకి వెంకటేశ్వర స్వామి జాతర దర్శనానికి ఓ భక్తురాలు తన కుమారునితో వచ్చి దర్శనం చేసుకొని జాతరలో షాపింగ్ చేస్తుండగా బాబు తప్పి పోవడం జరిగింది. జాతర ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోలీస్ కంట్రోల్ రూం స్థానిక ఎస్ఐ ఎన్. సందీప్ కుమార్ సమాచారం తెలుసుకొని, బాబు కోసం అరా తీశారు. వెంటనే రేగొండ పోలీస్ సిబ్బందితో కలిసి జాతరలో కలియతిరిగి తప్పిపోయిన బాలుని తిరిగి వారి కుటుంబానికి అప్పగించడం తో మండలం ప్రజలు పోలీస్ సిబ్బందికి అభినందనలు తెలిపారు ....

## పెద్దపల్లి జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా కొలిపాక శ్రీనివాస్ ఉపాధ్యక్షులుగా పెద్దపల్లి సీఐ ప్రవీణ్ కుమార్ ఏక గ్రీవ ఎన్నిక



ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో - శ్రీనివాస్ (శుభోదయం న్యూస్) నవంబర్ -17: ఈరోజు పెద్దపల్లి పట్టణ కేంద్రంలో పెద్దపల్లి జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ వారు నిర్వహించిన ఎన్నికలలో కొలిపాక శ్రీనివాస్ అధ్యక్షుడిగా ఉపాధ్యక్షులుగా పెద్దపల్లి సిఐ ప్రవీణ్ కుమార్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం కొలిపాక శ్రీనివాస్ మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలో స్పోర్ట్స్ గ్రౌండ్ ఏర్పాటుకు కృషి చేసి పిల్లలు స్పోర్ట్స్ లో



రానిచ్చేలా చుస్తానన్నారు. స్పోర్ట్స్ ఆడడం వల్ల ఆరోగ్యంతో పాటు భవిష్యత్తులో స్పోర్ట్స్ కోటా కింద ఉద్యోగాలు వచ్చే అవకాశం కూడా ఉంటాయి. కాబట్టి విద్యార్థిని. విద్యార్థులు స్పోర్ట్స్ పై. దృష్టి పెట్టాలని అన్నారు. పెద్దపల్లి సీఐ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు రోజు ఉదయమే లేచే అలవాటు చేసుకోవాలి తల్లిదండ్రులు కూడా పిల్లలను గ్రౌండ్ అలవాటు చేయాలి. అలా చేయడం వల్ల ఆరోగ్యంతో పాటు వారికి నచ్చిన ఆటను నేర్పించినట్లయితే తప్పకుండా జీవితంలో ఉన్నత స్థాయిలో ఉంటారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ ఎన్నిక కు. రాష్ట్ర అబ్జర్వర్. రాజా గౌడ్ వ్యవహరించారు . అతలెటిక్స్ జిల్లా అధ్యక్షుడిగా కొలిపాక శ్రీనివాస్ ఉపాధ్యక్షులుగా పెద్దపల్లి సిఐ ప్రవీణ్ కుమార్. ప్రధాన కార్యదర్శిగా కొమ్ము గట్టయ్య సహాయ కార్యదర్శులుగా సురేష్ కుమార్.ప్రణయ్ దుర్గాప్రసాద్ అన్వేష్. కోశాధికారిగా ఎండి జావిద్ కార్యవర్గ సభ్యులుగా మౌనిక అజయ్ రాజేందర్ రాజు సురేష్ విష్ణు రాజా గౌడ్ ప్రకటించారు.

## సమగ్ర సర్వే చేసి ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేద్దాం కే.ఎస్.ఎన్ ఎస్ రాజు



బుచ్చియ్యపేట మండల రిపోర్టర్ జి. శ్రీను (శుభోదయం న్యూస్): స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఆదివారం ఎంపీపీ దాకవరపు నాగేశ్వరి దేవి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక శాసనసభ్యులు కేఎస్ఎన్ఎస్ రాజు వచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమగ్ర సర్వే చేసి ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేయాలని అన్నారు. నియోజకవర్గంలోని బుచ్చియ్య పేట మండల అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. ప్రతి గ్రామంలోని అధికారులు నాయకులు సమన్వయంతో సమస్యలను గుర్తించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని నాయకులకు అధికారులకు సూచించారు. మండలంలోని అన్ని గ్రామాలలో వాటర్ ట్యాంక్ క్లీనింగ్ లను ఒకరోజు



కేటాయించాలని అధికారులను ఆదేశించారు. శాకలవారీగా నివేదికను అధికారులు చదివి వినిపించారు. పలు గ్రామాల్లో తాగునీటి సమస్యలు ఉన్నాయని సర్పంచులు ఎంపీటీసీలు అధికారులకు రాతపూర్వకంగా అందించారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి దొండా రాంబాబు, తాసిల్దార్ లక్ష్మీ ,ఎంపీడీవో విజయలక్ష్మి, ఎంపీపీ దాకవరకు నాగేశ్వరీ దేవి, అన్ని శాఖల అధికారులు ఎంపీటీసీలు సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజల ఇళ్ల స్థలాలకై పోరాడుతాం.. సిపిఐ ఏరియా ఇన్చార్జి కార్యదర్శి తాళ్లూరు బాబురావు



చిలకలూరిపేట,పాలపర్తి శ్రీనివాసరావు(శుభోదయం న్యూస్): పేద ప్రజల ఇళ్ల స్థలాల కోసం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అహర్నిశలు పోరాటం చేస్తుందని సిపిఐ చిలకలూరిపేట ఏరియా ఇంచార్జ్ కార్యదర్శి తాళ్లూరు బాబురావు తెలిపారు.జాగుపాలెం లో ప్రజల నుంచి అర్జీలను సేకరించిన ఆయన మాట్లాడుతూ సిపిఐ ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పేద ప్రజల ఇళ్ల స్థలాల కోసం రేపు తాసిల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో భాగంగానే పేద ప్రజల నుంచి అర్జీలు సేకరించి తహసిల్దార్ కార్యాలయంలో అందజేయడం జరుగుతుందని గత ప్రభుత్వం ఇచ్చినటువంటి ఇంటి స్థలం జీవించడానికి ఏమాత్రం సౌకర్యవంతంగా ఉండదని గ్రామాల్లో మూడు సెంట్లు పట్టణాల్లో రెండు సెంట్లు చొప్పున స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణం కోసం ఐదు లక్షల చొప్పున మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ వై ఎఫ్ పలనాడు జిల్లా కన్వీనర్ షేక్ సుభాని, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఏరియా కార్యదర్శి చెరుకుపల్లి నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## రెండు రోజులు కనపడకుంటే ఇంత రాద్ధాంతం చేయాలా..



**హైదరాబాద్, :** కాళ్ళ నొప్పితో రెండు రోజులు కనపడలేదు దానికి ఇంత రాద్ధాంతం చేయాలా అని బీఆర్ఎస్ శ్రేణులపై కేంద్ర మంత్రి బండి సంజయ్ మండిపడ్డారు. లేచినా, పడుకున్నా.. బీఆర్ఎస్ నేతలకు నేనే గుర్తుకువస్తున్నా.. అందుకే బీఆర్ఎస్ సంగతి చెబుతామని వచ్చానని తెలిపారు. కలెక్టర్ పై దాడి అనేది దారుణం అన్నారు. రైతులు కలెక్టర్ పై దాడి చేయలేదని స్పష్టం చేశారు. ఈ దాడి వెనుక కేటీఆర్, బీఆర్ఎస్ నేతలు ఉన్నారని కాంగ్రెస్ చెప్పింది.. అయిన చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు? అని ప్రశ్నించారు. ఇది ప్రభుత్వం చేతగాని తనానికి నిదర్శం అన్నారు. కేటీఆర్ నక్క వినయం ప్రదర్శించి అన్ని ఛానెళ్లను కేటీఆర్ ఇంటర్వ్యూ ఇచ్చారన్నారు. కేసీఆర్ కొడుకు నటసార్వభౌముడన్నారు. ఢిల్లీకి పోయి ఇద్దరు ఒక్కటయ్యారని మండిపడ్డారు. కేటీఆర్ ఢిల్లీ వెళ్లి కాంగ్రెస్ హైకమాండ్ ని కలిశారని కీలక వ్యాఖ్యలు చేశారు. గతంలో కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్ కేసుని ఇలానే నీరు గార్చారని గుర్తుచేశారు. ఫోన్ ట్యాపింగ్ అనేది సిరిసిల్ల కేంద్రంగా జరిగిందని తెలిపారు. కేటీఆర్ కి తెలియకుండా ఇది జరుగుతుందా? అని ప్రశ్నించారు. అప్పుడు, ఇప్పుడు సీఎం కేటీఆరే అన్నారు. దీపావళి బాంబులు ఎక్కడికి పోయాయి అని ప్రశ్నించారు. ఈ ఫార్ములా కేసు, ధరణి కేసు, జన్వాడ ఫామ్ హౌస్ కేసు, డ్రగ్స్ కేసు ఇవన్నీ ఎక్కడికి పోయాయన్నారు. జనాలని, మీడియాని కాంగ్రెస్, బీఆర్ఎస్ వాళ్ళు పిచోళ్ళు చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణకి ఇద్దరు ముఖ్యమంత్రులు ఒకటి రేవంత్ రెడ్డి, రెండు కేటీఆర్ అన్నారు. కేటీఆర్ కి బండి సంజయ్ సవాల్ చేశారు. రేవంత్ కుటుంబానికి, కేసీఆర్ కుటుంబానికి సంబంధం లేదని నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటా అన్నారు. నేను నిరూపిస్తా మీరు రేడినా అన్నారు. తెలంగాణలో ఆర్కే పాలన నడుస్తుందన్నారు. తెలంగాణలో బీజేపీని అడ్డుకోవాలని కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి నాటకాలు ఆడుతున్నాయన్నారు. బీఆర్ఎస్ పార్టీని తెలంగాణలో బ్యాన్ చేయాలన్నారు. విధ్వంసాలు చేసి ఎదో రకంగా తెలంగాణలో అధికారంలో రావాలని బీజేపీ చూస్తోందన్నారు. లగచర్ల విషయంలోనూ బీఆర్ఎస్ ఇదే చేసిందన్నారు. చేతగాని ముఖ్యమంత్రి ఉన్నందుకు ఇలా జరుగుతుందన్నారు. మూసీ ప్రక్షాలనకు మేం వ్యతిరేకం కాదన్నారు. కానీ మూసీ పేరుతో లక్షల కోట్లు దోచుకునేందుకు ప్లాన్ చేస్తున్నారు..దీనికి మేం వ్యతిరేకం అన్నాఉ. పేదల ఇండ్లు కూల్చవద్దు అని మేం డిమాండ్ చేస్తున్నామన్నారు. రాష్ట్ర అధ్యక్ష పదవిపై బండి మాట్లాడుతూ.. నేను కేంద్ర మంత్రిని నాకు రాష్ట్ర అధ్యక్ష పదవి ఇచ్చే అవకాశం లేదన్నారు. బీజేపీ సభ్యత్వం గతంలో కంటే ఎక్కువగా అయ్యిందన్నారు. ధాన్యం కొనుగోలు చేయట్లేదని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం 95 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు టార్గెట్ పెట్టుకుందని తెలిపారు. ప్రభుత్వం ధాన్యం కొనకపోవడంతో దళారులకు తక్కువ ధరకు రైతులు అమ్ముకున్నారన్నారు. ఎన్నికల సమయంలో ధాన్యానికి 500 బోనస్ అని చెప్పి ఇప్పుడు సన్న వడ్లకే అని అంటున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరిస్తోందన్నారు. ప్రభుత్వం ప్లాన్ ప్రకారం కొనుగోళ్లు ఆలస్యం చేస్తుందన్నారు. ఒక 50 శాతం మందికే బోనస్ ఇవ్వాలని ప్రభుత్వం కుట్ర చేస్తుందని తెలిపారు. రైతులు ఇబ్బందులు పడుతుంటే ధాన్యం సజావుగా కొనసాగుతుందని తెలిపారు. ధాన్యం కొనుగోలు సజావుగా సాగితే ముక్కు నేలకు రాస్తా మీరు రేడినా అని ప్రభుత్వానికి బండి సంజయ్ సవాల్ విసిరారు. తరుగు లేకుండా ధాన్యం కొనుగోలు చేస్తారా? అని ప్రశ్నించారు. రైతు భరోసా లేదు..కౌలు రైతులకు సహాయం లేదన్నారు. రైతులకు బోనస్ లేదన్నారు. దళారి వ్యవస్థను కాంగ్రెస్ ప్రోత్సహిస్తుందన్నారు. దళారుల నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం కమిషన్ తీసుకుంటుందని తెలిపారు. రైతు సమస్యను పట్టించుకోకుండా డైవర్షన్ పాలిటిక్స్ చేస్తుందన్నారు. లగచర్ల ఫార్మసిటికి మేం వ్యతిరేకం కాదన్నారు. కానీ రైతులకు అన్యాయం జరగకుండా చూడాలన్నారు. రైతుల గురించి ఆలోచించకుండా దౌర్జన్యం చేస్తే ఇది రాచరిక పాలనా..? అని మండిపడ్డారు. గతంలో బీఆర్ఎస్ కూడా ఇలానే చేసిందన్నారు. ఇది కూడా టాపిక్ డైవర్షన్ కోసమే కాంగ్రెస్, బీఆర్ఎస్ చేస్తున్నాయన్నారు.

## 120 మంది జిల్లా కార్యదర్శులను నియామకం కోసం విజయ్ పార్టీ సన్నాహాలు..



న్యూఢిల్లీ: సినీ నటుడు దళపతి విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం పార్టీ బలోపేతానికి సన్నాహాలు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా 120 మంది జిల్లా కార్యదర్శులను నియమించేందుకు ఆ పార్టీ హైకమాండ్ ప్లాన్ చేస్తుంది. విల్లుపురం జిల్లా విక్రవాండిలో టీవీకే తొలి మహానాడు సక్సస్ కావడంతో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని అన్ని జిల్లాల్లో చేపడుతున్నట్లు తెలిపారు. పార్టీ ప్రధాన కార్యదర్శిగా బుస్సీ ఆనంద్‌ను నియమిస్తూ పార్టీ చీఫ్ విజయ్ ప్రకటించారు. అలాగే, మరి కొంత మంది రాష్ట్రస్థాయి నిర్వాహకులను కూడా మహానాడుకు ముందు టీవీకే పార్టీ అధ్యక్షుడు విజయ్ నియమించారు. జిల్లా స్థాయిలో నిర్వాహకులను ఇప్పటి వరకు టీవీకే నియమించలేదు. ఇదిలా ఉండగా, 2026లో తమిళనాడు రాష్ట్ర అసెంబ్లీకి జరిగే ఎన్నికల్లో టీవీకే తరఫున ఆయా నియోజకవర్గాల్లో గెలుపు అవకాశాలు ఉన్న వారి వివరాలను సేకరించేందుకు ప్లాన్ చేస్తున్నారు. విజయ్ పార్టీలో 60 శాతం మందికి పైగా ఆయన ఫ్యాన్స్ సభ్యులుగా కొనసాగుతున్నారు. పార్టీకి జిల్లా కార్యదర్శులు వెన్నెముకలాంటి వారు కావడంతో డీఎంకే, అన్నాడీఎంకే పార్టీల్లో లాగే టీవీకేలో కూడా జిల్లా కార్యదర్శులను నియమించాలని విజయ్ అనుకుంటున్నారు. ఇక, పార్టీ తరఫున 120 జిల్లా విభాగాలకు సంబంధించిన జాబితాను రెడీ చేస్తున్నారు. ఇందులో తొలి విడతగా జిల్లా కార్యదర్శులను ఎంపిక చేయనున్నారు. ఇందు కోసం విజయ్ అభిమాన సంఘంగా ఉన్నప్పటి నుంచి ప్రతిఫలం ఆశించకుండా సమాజ సేవలో పాల్గొన్న వారు.. పార్టీ స్టార్ట్ చేసినప్పటి నుంచి పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తున్న వారి పేర్లను ఎంపిక చేసి త్వరలోనే వారిని ఇంటర్వ్యూ చేయనున్నట్లు సమాచారం. డిసెంబరు మొదటి వారం వరకు జిల్లా కార్యదర్శుల ఎంపిక ప్రక్రియ పూర్తయ్యే ఛాన్స్ ఉందని తమిళగ వెట్రి కళగం నిర్వాహకులు చెప్పుకొచ్చారు.

## మూసీ నివాసితులకు భరోసాగా బీజేపీ ఉంటుంది..



**హైదరాబాద్, :** మూసీ నివాసితులకు భరోసాగా బీజేపీ ఉంటుందని బీజేపీ ఎంపీ డా. లక్ష్మణ్ అన్నారు. బీజేపీ మూసి నిద్రలో భాగంగా మలక్ పేట శాలివాహన నగర్ లో నిద్ర చేశారు. ఉదయం కార్యకర్తలతో కలిసి అల్పాహారం సేవించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ఇప్పటికైనా అప్రమత్తం అవ్వాలన్నారు. కాదని పేదలతో చెలగాటం ఆడితే మాత్రం ఉపేక్షించేది లేదన్నారు. మూసీ నివాసితుల ఇండ్లు కూల్చే ప్రయత్నం చేస్తే.. బుల్డోజర్ లకు అడ్డం నిలబడుతామన్నారు. మూసీ ప్రక్షాళన చేయాలంటే అనేక మార్గాలు ఉన్నాయన్నారు. మూసీ నివాసాలపై ప్రభుత్వం నిర్ణయం మార్చుకోవాలని హెచ్చరిస్తున్నామన్నారు. అధికారంలోకి వచ్చిన తరువాత కాంట్రాక్టర్ల జేబులు నింపే మార్గాలు అన్వేషిస్తున్నారని మండిపడ్డారు. అందులో భాగంగానే ఈ మూసి ప్రక్షాళన అని తెలిపారు. మూసీ ప్రక్షాళన కు బీజేపీ వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు. మూసీ శుద్ధీకరణ చేయాలి.. పరిశుద్ధంతో ప్రవహించి నల్గొండ, భాగ్యనగర్ ప్రజలకు ఉపశమనం కల్గించాలన్నారు. అందుకు అనేకమైన మార్గాలు ఉన్నప్పట్టికీ.. లక్షా యాభై వేల కోట్లతో మూసీ శుద్ధీకరణ అంటున్నారని తెలిపారు. వారసత్వంగా మూసీ నివాసితులు ఇక్కడ నివసిస్తున్నారని గుర్తుచేశారు. మూసీకి ఇరువైపులా గోడలు నిర్మించి.., ఎస్టీపీ లు ఏర్పాటు చేసి, డ్రైనేజీ వ్యవస్థను మార్చే అవకాశం ఉందన్నారు. కానీ పేదల ఇండ్లు బుల్డోజర్ల తో కూల్చి వేస్తామని ముఖ్యమంత్రి, మంత్రులు అహంకార పూరితంగా మాట్లాడడం దేనికి సంకేతం అని ప్రశ్నించారు. మీ ప్రతాపం పేదల మీదనా అని ప్రశ్నిస్తే.. బీజేపీ నీ కూడా విమర్శిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ఎన్నికల్లో ప్రకటించిన గ్యారెంటీల విషయంలో హిమాచల్ ప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ ప్రజలు అనుభవిస్తున్నారన్నారు. హిమాచల్ ప్రదేశ్ లో కనీసం జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితి ఉందన్నారు. అక్కడి మంత్రులే బాహాటంగా విమర్శిస్తున్నారని తెలిపారు. కర్ణాటక దీన స్థితి చూసి.. హామీలు ఇచ్చి ముందు ఒకటికి రెండుసార్లు అలోంచాలని స్వయంగా ఖర్గేనే అంటున్నాడని తెలిపారు. ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కావస్తుంది.. ఇప్పుడు విజయోత్సవాలు చేస్తామని అంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేనికోసం ఈ విజయోత్సవాలు.. ఏం సాధించారని విజయోత్సవాలు చేస్తున్నారు. అని ప్రశ్నించారు. రైతులను నమ్మించి నట్టేట ముంచినందుకు విజయోత్సవాలు జరుపుతారా? అని మండిపడ్డారు. రైతులకు భరోసా పేరు పై 15 ఇస్తామన్నారు ఇవ్వలేదన్నారు. కౌలు రైతులకు, కూలీలకు వర్తింపజేస్తామన్నారన్నారు. కానీ ఒక్క రైతుకు కూడా భరోసా ఇవ్వలేకపోయారన్నారు. వ్యవసాయాన్ని లాభసాటిగా చేయాలని మోది 6 వేల రూపాయలు ఇస్తున్నారని, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతుల గోడు వింటే కళ్ళల్లో నీళ్ళు వస్తున్నాయన్నారు. ఆరుగాలం కష్టపడి పండిస్తే నెలల తరబడి కొనుగోలు చేసే దిక్కు లేదన్నారు.

# జైలుకు వెళ్లే... బీఆర్ఎస్ లీడర్ ఎవరు?



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మళ్లీ దూకుడు పెంచిందా? ప్రస్తుతం తెలంగాణలోని హై ఓల్టేజ్ రాజకీయ పరిస్థితులు చూస్తే అట్లానే అనిపిస్తుంది. అధికారంలోకి వచ్చిన తొలి నాళ్లలో గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన అవినీతి అక్రమాలపై విచారణలతో హడావుడి చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆ తరువాత కాస్త స్లో మోషన్‌లో పడిపోయిందని అందరు అనుకున్నారు, కానీ మెల్లిమెల్లిగా ఎలాంటి తప్పులు లేకుండా పకడ్బందీ వ్యూహంతోనే ముందుకు సాగారని ఇప్పుడు అర్థమవుతోంది. ప్రస్తుతం తెలంగాణలో ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ పార్టీ అగ్రనాయకత్వంతో పాటు పార్టీ కేడర్ కూడా ఉక్కిరిబిక్కిరి అవుతున్నది. ఏం చేస్తా రో చేసుకోండి.. భయపడేది లేదంటూ ప్రభుత్వ ఆరోపణలను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కొట్టిపారేస్తున్నప్పటికి బీఆర్ఎస్ నేతల్లో మాత్రం తీవ్రమైన ఆందోళన వ్యక్తమవుతోంది.

### కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్..

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అక్రమాల లెక్క తేల్చే పనిలో పడింది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య స్కామ్‌లు, కేసులు అంటూ ఎత్తుకు పైఎత్తు రాజకీయాలు కొనసాగుతున్నాయి. బీఆర్ఎస్‌ను కార్నర్ చేసేందుకు ఇటు కాంగ్రెస్ పార్టీ... అటు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టేందుకు గులాబీ పార్టీ, మీరు తప్పులు చేశారంటే..మీరు స్కామ్‌లు చేస్తున్నారంటూ ఒకరి మీద ఒకరు దుమ్మెత్తి పోసు కుంటూ..చలి కాలంలో హీట్ పెంచుతున్నాయి. బీఆర్ఎస్ సర్కార్ హయాంలోని కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి విచారణతో పాటు ధరణి పోర్టల్, విద్యుత్ కొనుగోలులో గోల్‌మాల్ వ్యవహారాలు, ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం, మరోవైపు హైదరాబాద్‌లో ప్రతిష్టాత్మకంగా నిర్వ హించిన ఫార్ములా కారు రేసులోనూ భారీ ఎత్తు న అక్రమాలు జరిగాయని విమర్శలు వచ్చాయి. ఈ కేసుల్లో విచారణ ఫైనల్ స్టేజికి వచ్చింది. ఈ అవినీతి కేసుల్లో కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావుతో పాటు మరికొందరి అధికారుల ప్రమే యం ఉందని ప్రభుత్వం భావిస్తోంది. దీంతో వారిపై క్రిమినల్ కేసులు పక్కాగా నమోదయ్యే అవకాశం ఉంది. అదే జరిగితే గత ప్రభుత్వ పెద్దల అరెస్టులు కాంట్రాక్టు సంస్థలకు చిక్కులు తప్పేలా లేవు. ఈ కేసుల్లో కేసీఆర్, కేటీఆర్‌లలో ఎవరో ఒకరు ముందుగా అరెస్టు అయ్యే అవ కాశం ఉందన్న చర్చ బీఆర్ఎస్ వర్గాల్లో గట్టిగా వినిపిస్తోంది.

### ముందుగా అరెస్టు చేసేదెవరిని?

గవర్నర్ నుంచి అనుమతి రాగానే కేటీఆర్‌పై చర్యలు ఉంటాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ అన్న మాటలు తెలంగాణ వ్యాప్తంగా సంచలనం సృష్టించాయి. గత ప్రభుత్వంలో మున్సిపల్ శాఖ మంత్రిగా ఉన్న కేటీఆర్ 2023 ఫిబ్రవరిలో హైదరాబాద్‌లో తొలిసారిగా ఫార్ములా ఈ-రేసింగ్ నిర్వహించారు. అయితే ప్రమోటర్‌గా బాధ్యత తీసుకున్న ఒక కంపెనీ డబ్బులు చెల్లించడానికి వెనుకాడటంతో హెచ్‌ఎండీఏ తన ఖజానా నుంచి రూ. 55 కోట్లను ఎలాంటి అనుమతులూ లేకుండా, చట్టవిరుద్ధంగా చెల్లించారని ప్రస్తుత ప్రభుత్వం ఆరోపిస్తున్నది. అయితే, ఈ-రేసింగ్ నిర్వహించే వేదికల జాబితాలో హైదరాబాద్ పేరు లేకపోతే దాని గురించి ప్రాసెస్ చేయమని అధికారి అర వింద్ కుమార్‌కు మౌఖికంగా ఆదేశాలు ఇచ్చా నని ఆ యనే ఫైల్ పంపితే నేను సంతకం పెట్టా నని, ఇందులో తన తప్పేమీ లేదు. మంత్రిగా అది నా బాధ్యత, హెచ్‌ఎండీఏ స్వతంత్ర ప్రతిపత్తి గల బో ర్డు హెచ్‌ఎండీఏ నిధుల వినియోగానికి కేబినెట్, ఆర్థిక శాఖ అనుమతి అవసరం లేదు" అంటూ ప్రెస్ మీట్లు పెట్టీ మరీ చెప్పుతుండటం తో, తన అరెస్ట్ ఖాయమనే ఆలోచనలో కేటీఆర్ ఉన్నట్లు అతను చేస్తున్న హడావుడీ తెలియజేస్తోంది.

### గవర్నర్ అనుమతి ఎందుకు?

ఐతే ఇప్పటి వరకు కేటీఆర్ అరెస్ట్ అనుమతి కోసం మాత్రమే గవర్నర్ దగ్గర ఫైల్ పెండింగ్‌లో ఉందన్న విషయం అందరికి తెలిసిందే. మరో వైపు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, సీఎం రేవంత్ రెడ్డిపై ఆఫీస్ ఆఫ్ ప్రాఫిట్ నిబంధనను ఉల్లంఘించి తన బావమరిది సృజన్ రెడ్డికి చెందిన శోధా కంపెనీకి రూ.1,137 కోట్ల విలువైన అమృత్ స్కీమ్ టెండర్లను కట్టబెట్టారని, వాటి ద్వారా పెద్ద మొత్తంలో అవినీతి జరిగిందని కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌కు ఫిర్యాదు కూడా చేశారు. అయితే, ఈ రేసింగ్‌లో అవకతవకలు జరిగాయని స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చెబుతున్నపుడు విచారణ కోసం గవర్నర్ అను మతి ఎందుకంటే..? అవినీతి నిరోధక శాఖ చట్టం లోని సెక్షన్ 17-ఎ ప్రకారం.. ఎవరైనా పబ్లిక్ సర్వెంట్ తన విధి నిర్వహణలో భాగంగా అవినీతికి పాల్పడినట్లుగా, అధికారం దుర్వినియోగం చేసినట్లుగా ఆరోపణలు వచ్చినా, ఏ పోలీసు అధికారి కూడా అధీకృత వ్యక్తుల లేదా వ్యవస్థల అనుమతి లేకుండా విచారించడానికి వీలు లేదు. ఆ నిబంధనల ప్రకారం చూస్తే, ప్రస్తుత లేదా మాజీ ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలపై విచారణ చేపట్టాలంటే గవర్నర్ అనుమతి తీసుకోవాలని చట్టం చెబుతోంది.

### అనుమతి లేకుండా అరెస్టు చేయలేమా?

గత ప్రభుత్వ హయాంలో మంత్రిగా (పబ్లిక్ సర్వెంట్) ఉన్నప్పుడు విధి నిర్వహణలో అవతకవలకు పాల్పడినట్లు, పబ్లిక్ సర్వెంట్ అనే ప్రాతిపదికన తెలంగాణ సర్కార్ గవర్నర్ అనుమతిని కోరుతున్నారు. అయితే, కొన్ని సందర్భాల్లో ఐపిసి సెక్షన్ 21 వర్తించదు. ముఖ్యంగా విధి నిర్వహణలో భాగంగా లంచాలు తీసుకుంటూ రెడ్ హ్యాం డెడ్‌గా పట్టుబడినా లేదా లంచం తీసుకునేందుకు ప్రయత్నిస్తున్న సందర్భంలో పోలీసులు పట్టుకున్నపుడు ఈ సెక్షన్ ఎంత మాత్రం వర్తించదు. అధికార దుర్వినియోగం చేసి అవినీతికి పాల్పడిన కేసుల్లో తప్ప, ఇతర ఏ కేసుల్లోనైనా ఎమ్మెల్యే, ఎంపీలు, సీఎం, పీఎంలను కూడా ముందస్తు అనుమతి లేకుండా విచారించవచ్చు. కేవలం రాష్ట్రపతికి, గవర్నర్‌కు మాత్రమే దీన్నుంచి మినహాయింపు ఉంది. ఇతర కేసుల్లో కేసు నమోదు చేసి ఆ ఎమ్మెల్యేను నిరభ్యంతరంగా పోలీసులు అదుపులోకి తీసుకోవచ్చు. ఒకవేళ ఆ సమయం లో అసెంబ్లీ సమావేశాలు నడుస్తుంటే మాత్రం స్పీకర్ అనుమతితో ఆయనను అదుపులోకి తీసుకోవాల్సి ఉంటుంది.

# దోచుకునేవాళ్ల వద్ద అడుక్కోవడమా?



దేశీయ ఉత్పత్తులను ఘోరంగా నిర్లక్ష్యం చేస్తున్న దేశ, రాష్ట్ర పాలకులు, ఆయా పాలక వర్గాల ప్రతినిధులు ఇతర దేశాలకు వెళ్లి మా దేశం, మా రాష్ట్రం పెట్టుబడులకు స్వర్గధామం.. రండి పెట్టుబడులు పెట్టండి అని అభ్యర్థిస్తున్నారు. నిజానికి వీరు అభ్యర్థిస్తున్న దేశాలన్నీ, భారతదేశాన్ని రెండు శతాబ్దాలుగా దోచుకున్నవే. భారతదేశాన్ని దోచుకున్న దేశాల్లో బ్రిటన్, కెనడా, అమెరికా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ దేశాలున్నాయి. మన దేశాన్ని దోచుకున్న సామ్రాజ్యవాద శక్తులనే వెళ్లి మా దేశంలో పెట్టుబడులు పెట్టండి అని అడగకుండా మన దేశంలో ఉత్పత్తి అవుతున్న అనేక ఆహారోత్పత్తి సాధనాలను విస్తృతం చేసి ప్రజల్లో జనజీవన సంస్కృతి విప్లవాన్ని తీసుకురావాలని అంబేద్కర్ చెప్పాడు. రైతు అప్పుల బాధతో ప్రకృతి వైపరీత్యాలతో పండించిన పంటకు మద్దతు ధర లేక అల్లాడి పోకుండా చూడడం ప్రభుత్వాల బాధ్యత. పారిశ్రామిక వేత్తలకు ప్రభుత్వాలు సమకూర్చిన వనరులకు సమానంగా రైతులకు కూడా ఇచ్చినప్పుడే దేశం ప్రపంచానికి అన్నం పెట్టే స్థాయిలో ఉంటుంది. భారతదేశం ఈనాడు ఆర్థిక సామాజిక దోపిడీతో అణచివేయబడుతుంది. దేశీయ ఉత్పత్తులను దేశ, రాష్ట్ర పాలకులే నిర్లక్ష్యం చేస్తున్నారని మనకు అర్థం అవుతుంది. భారతదేశంలో 40 కోట్ల మందికి ఉండటానికి జాగ లేదు. 70 కోట్ల మందికి సాగుభూమే లేదు. గ్రామీణ వ్యవ సాయం తగ్గిపోతూ వస్తుంది. నాబార్డ్ నివేదిక ప్రకారం గ్రామీణ భారతంలో 56.7 శాతం కుటుంబాలే ఇప్పుడు సాగు రంగంలో ఉన్నాయి. అందులోనూ చిన్న, సన్నకారు రైతుల సంఖ్యే ఎక్కువ. దేశవ్యాప్తంగా వ్యవసాయ కుటుంబాల చేతిలో ఎక్కువ భూముల్లేవు. కార్పొరేట్ సంస్థ చేతుల్లోకే ఎక్కువ భూములు పోతున్నాయి. నిజా నికి భారతదేశంలో వ్యవసాయం తగ్గిపోవడానికి కారణం పాలకుల కుటిలనీతే. కొంతమంది పాలకులు వ్యవసాయం దండగా అని ప్రచారం కూడా చేస్తున్నారు. కానీ భారతదేశం వ్యవసాయక దేశం. ముఖ్యంగా గిరిజనులు, దళితులు ఇంకా 90% కంటే ఎక్కువ వ్యవసాయ కూలీలుగానే జీవిస్తున్నారు.

### దళితుల పేదరికం రెట్టింపు

నిజానికి 1989 నుంచి దళిత గిరిజన పల్లెలు ఎంత విస్తీర్ణంలో ఉన్నాయో నేడూ అంతే విస్తీర్ణం లో జీవిస్తున్నారు. ఒక కుటుంబంలో ఈలోపు జీవించిన కుటుంబ సభ్యుల సంఖ్య విపరీతంగా పెరిగింది. ఒంటి నిట్టాడి ఇంట్లో 5 కుటుంబాలు జీవించేవారు ఉన్నారు. ప్రతి గుడిసెల్లో 3 కుటుంబాలకు పైగా ఉన్నాయని ప్రభుత్వాలకు తెలియ దం లేదు. అవి పెను మురుగువాడలుగా మారిపోయాయి. నిజానికి భార్యభర్తలకు కూడా ప్రైవసీ లేదు. అందుకనే మొత్తం భారతదేశంలో ఈనా డు అనారోగ్యం పెరగడానికి కారణం. ఇక ఒక సెంటు భూమి కూడా ఇవ్వకూడదనే కుల వివక్ష పూరితా అగ్రకుల రాజ్యాధిపత్య భావనే..! ఒక ఇంట్లో వంద బల్బులు వెలుగుతున్నవారు ఉ న్నారు. ఒక ఇంట్లో ఒక బల్బు కూడా లేనివారు ఉన్నారు. చీకట్లో మగ్గుతున్న వారి సంఖ్య పెరుగుతుందని, సర్వేలు చెప్తున్నాయి. దళితులను పేదరికంలోనే ఉంచాలి. వారికి భూములు పంచకూడదని, పరిశ్రమలు, కుటీర పరిశ్రమలు పెట్టకూడదని. వారు అస్తిపంజరంలా జీవించాలి అని అగ్రకుల పాలకులు భావిస్తున్నారు. నిజానికి మధ్య తరగతి రైతు కూడా వ్యవసాయం చేయలేని పరిస్థితులకు నెట్టబడుతున్నాడు. మధ్య తరగతి జీవన సంక్షోభంలోకి రైతు వెళుతున్నాడు.

### ఆకలి సూచీలో 105వ స్థానం

ఐరాస ఆహార, వ్యవసాయ సంస్థ (ఎఫ్ఏవో) పరిశీలన ప్రకారం 74.1 శాతం భారతీయులు పోషకాహారాన్ని పొందలేని నిస్సహాయ పరిస్థితుల్లో ఉన్నారు. ఇందులో దళిత గిరిజనులు ఎక్కువ. దళిత గిరిజనులకు పౌష్టికాహార లోపం పెరగడం వల్ల వారి పిల్లలకు రక్తలేమి పెరగడం వల్ల కడుపులు బూరలై, కాళ్లు సన్నబడి బతుకు భారమై, పిల్లలను పెంచలేని స్థితిలో వారు ఎటో వెళ్లిపోయి అనాధలుగా మిగిలిపోతున్నారు. ఆహార ధాన్యాల ఉత్పత్తిలో భారతావని స్వయం సమృద్ధి సాధించింది. 2023-24లో 33.2 కోట్ల టన్నుల తిండిగింజల దిగుబడిని కళ్ల జూసింది. 3.89 లక్షల కోట్ల డాలర్ల జీడీపీతో ప్రపంచంలోనే అయిదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఇండియా అలరారుతోంది. అయితే ధాన్యాలు సమృద్ధిగా పండు తున్నా ప్రభుత్వం బియ్యం 80 కోట్ల మందికి ఇచ్చే పరిస్థితి ఎందుకొచ్చింది. 2024 ప్రపంచ ఆకలి సూచీలో 127 దేశాల సరసన 105వ స్థానంలో నిలిచి పరువు తీసింది. పోషకాహార లేమి, పిల్లల్లో ఎదుగుదల లోపాలు, శిశు మర ణాల లెక్కల ఆధారంగా రూపొందించే ఈ సూచీ లో ఇండియా ఎందుకు ఏటా చతికిల పడు తోంది. ఐసిడీఎస్‌లో లోపాల పరిహరణ తదితరాలపై ప్రభుత్వాలు దృష్టి సారించనంత కాలం జన భారతం భవిత గిడసబారిపోతూనే ఉంటుం ది. మన ఆహార ధాన్యాలు ఓడల నిండా ఎగుమతి చేసి ప్రపంచంలో సుమారు 150 దేశాలకు కడుపునిండా మన రైతు అన్నం పెట్టగలుగుతున్నాడు. అన్నదాతను ఆదు కుంటే దేశ పురోగతి అధికమవుతుంది. జీవన సౌందర్యం ఆహారం సంపూర్ణంతోనే ఉంటుంది. అలాంటి సుఖ సంతోషాలు అందించే రైతు అప్పుల బాధతో ప్రకృతి వైపరీత్యాలతో పండించిన పంటకు మద్దతు ధర లేక అల్లాడిపోకుండా చూడడం ప్రభుత్వాల బాధ్యత. పారిశ్రామిక వేత్తలకు ప్రభుత్వాలు సమకూర్చిన వనరులకు సమానంగా రైతులకు కూడా ఇచ్చినప్పుడే దేశం ప్రపంచానికి అన్నం పెట్టే స్థాయిలో ఉంటుంది.

### అభివృద్ధికి అంబేద్కర్ పంథానే మార్గం!

భారతదేశానికి ఆర్థిక సామాజిక వాణిజ్య శాస్త్రాన్ని రూపొందించిన డా?బి.ఆర్.అంబేద్కర్ వ్యవసాయాన్ని విస్తృతి చేయాలని, మన దేశంలో వున్న నదులను అనుసందానం చేయాలని, దేశీయ పరిశ్రమలను పెంచాలని, దేశీయ సంపదను పెం చాలని ప్రతి మనిషికి పని కల్పించాలని, ప్రజలు సోమరులైతే దేశం దారిద్ర్య దావానాలంలో దహించబడుతుందని చెప్పారు. సోమరితనం దేశానికి శత్రువు అని, పాలకులు నిరంతరం ప్రజలను ఉత్సాహపరుస్తూ, ఉత్తేజపరుస్తూ, బలహీనతలను నివారిస్తూ, ఉత్పత్తి రంగంలో, సాంకే తిక రంగంలో ప్రజలను ఇన్వాల్వ్ చేస్తూ ముందు కు తీసుకువెళ్లాల్సిన బాధ్యత ఉందని చెప్పారు. మన దేశాన్ని దోచుకున్న సామ్రాజ్యవాద శక్తులనే వెళ్లి మా దేశంలో పెట్టుబడులు పెట్టండి అని అడగ కుండా మన దేశంలో ఉత్పత్తి అవుతున్న అనేక ఆహారోత్పత్తి సాధనాలను విస్తృ తం చేసి ప్రజల్లో జనజీవన సంస్కృతి విప్లవాన్ని తీసుకురావాలని అంబేద్కర్ చెప్పాడు. అంబేద్కర్ ఆలోచనలతో ముందుకు వెళ్లినప్పుడే భారతదేశం సామా జిక ఆర్థిక సౌభాగ్యాన్ని కలిగి వుంటుందని పాలకవర్గాలు ఆయన ఆలోచనలను అధ్యయనం చేసి కుల నిర్మూలనకు, పేదరిక నిర్మూలనకు పాటు పడతారని ఆశిద్దాం.

# ఉద్ధృతం.. 'మహా'యుద్ధం



మరో వారం రోజుల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో మహారాష్ట్రలో ప్రచారం వాడివేడిగా కొనసాగుతోంది. అధికార మహాయుతి కూటమి, విపక్ష మహావికాస్ అఘాడీల మధ్య పోరు నువ్వానేనా అన్నట్లుగా సాగుతోంది. మహాయుతి తరఫున తాజాగా ప్రధాని నరేంద్ర మోడీ కూడా రంగంలోకి దిగి, సుడిగాలి పర్యటనలు మొదలుపెట్టడంతో ఎన్నికల జోష్ అమాంతం పెరిగిపోయింది. కేవలం ప్రచారమే కాదు, పార్టీల మేనిఫెస్టోలు కూడా కొత్త పుంతలు తొక్కుతున్నాయి. ఒకే రోజు బిజెపి, మహావికాస్ అఘాడీ (ఎంవిఏ) విడుదల చేసిన ఎన్నికల ప్రణాళికల్లో రకరకాల హామీలను గుప్పించాయి. కేంద్ర హోం మంత్రి అమిత్ షా 'సంకల్పపత్ర- 2024' పేరిట ఆవిష్కరించిన బిజెపి మేనిఫెస్టోలో రైతులు, నిరుద్యోగులను ఆకట్టుకోవడమే లక్ష్యంగా హామీల వర్షం కురిపించారు. ఉద్యోగ నియామకాలతోపాటు ఏటా 10 లక్షల మందికి పదివేల రూపాయల చొప్పున ఉపకార వేతనాలు అందజేస్తామని కమలనాథులు నమ్మబలుకుతున్నారు. మహావికాస్ అఘాడీ 'మహారాష్ట్రనామా' పేరిట వెలువరించిన మేనిఫెస్టోలో మహిళల ఓట్లను గంపగుత్తగా కొల్లగొట్టే దిశగా రకరకాల హామీలను వండివార్చింది. 9- 16 ఏళ్ల మధ్య వయసున్న బాలికలకు గర్భాశయ ముఖద్వార కేన్సర్ నిరోధక టీకాలను ఉచితంగా అందజేస్తామని, నెలసరి సమయంలో ఉద్యోగినులకు రెండు ఐచ్ఛిక సెలవులు, రూ. 500కే గ్యాస్ సిలిండర్ ఇస్తామంటూ ఎంవిఏ అభయమిస్తోంది. మహారాష్ట్రలో ప్రధాన పార్టీలుగా చెలామణీ అవుతున్న శివసేన, నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీల్లో చీలికలు రావడం గత మూడేళ్లలో జరిగిన కీలకమైన పరిణామాలుగా చెప్పుకోవచ్చు. ప్రస్తుత ముఖ్యమంత్రి ఏక్ నాథ్ షిండే శివసేనను చీల్చి, వేరు కుంపటి పెట్టి అధికార పగ్గాలు చేపట్టగా, ఎన్‌సిపిని ఆ పార్టీ అధినేత శరద్ పవార్ మేనల్లుడు అజిత్ పవార్ నిలువునా చీల్చి అధికార కూటమిలో చేరారు. ఈ రెండు పరిణామాల కారణంగా ఓటర్లలో 'ఇండియా' కూటమి పట్ల సానుభూతి పెరిగింది. ఆ ప్రభావం మొన్నటి పార్లమెంటు ఎన్నికల్లో కనిపించింది కూడా. మొత్తం 48 స్థానాల్లో ఇండియా కూటమి 29 సీట్లను గెలుచుకోగా, ఎన్‌డిఏ 17 స్థానాలకు పరిమితమైంది. ఇదే ఊపును అసెంబ్లీ ఎన్నికల్లోనూ కొనసాగించాలని మహావికాస్ అఘాడీ పట్టుదలతో ఉంది. హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో వెంట్రుకవాసి తేడాతో అధికారానికి దూరం కావడం కూడా 'ఇండియా' కూటమి నేతలను జాగృతం చేసింది. మళ్లీ అలాంటి పొరబాట్లు పునరావృతం కాకుండా ముందునుంచే జాగ్రత్త పడుతున్నారు. రాహుల్ గాంధీ, ఖర్గే, ప్రియాంక వంటి కాంగ్రెస్ అగ్రనేతలు ప్రచారాన్ని పరుగులెత్తిస్తున్నారు. అయితే, లోక్‌సభ ఎన్నికల్లో ఓటమి చెందినా, ఓట్ల శాతంలో మాత్రం 'ఇండియా' కూటమికి, తమకూ మధ్య పెద్ద తేడా లేదని, కాబట్టి ఈసారి విజయం తమదేనని ఎన్‌డిఏ నేతలు ఢంకా బజాయిస్తున్నారు. పైగా లోక్‌సభ ఎన్నికల్లో ప్రభుత్వ వ్యతిరేకతను గమనించిన ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే అసెంబ్లీ ఎన్నికలకు తెర లేవడానికి ముందే అనేక సంక్షేమ పథకాలను ప్రకటించి, ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేశారు. షిండే తనకు వెన్నుపోటు పొడిచారంటూ శివసేన (యుబిటి) నేత ఉద్ధవ్ థాకరే, మేనల్లుడు చేసిన 'నమ్మకద్రోహా'న్ని శరద్ పవార్ విడమరచి చెప్పి ఓటర్ల సానుభూతి పొందడంలో విజయం సాధించారు. అసెంబ్లీ ఎన్నికల్లోనూ అదే సానుభూతి అస్త్రం పనిచేస్తుందో లేదో వేచిచూడాలి. తనకు ఇవే చివరి ఎన్నికలని శరద్ పవార్ చెప్పడం కూడా సానుభూతి పొందే యత్నమే. ఐదు లక్షల కోట్ల డాలర్ల ఆర్థికశక్తిగా ఎదగాలని ఉవ్విళ్లూరుతున్న భారతదేశం కల నెరవేరాలంటే ఆర్థిక రాజధాని ముంబయి ప్రధాన కేంద్రంగా ఉన్న మహారాష్ట్రలో సుస్థిర ప్రభుత్వం ఏర్పడటం ఎంతయినా అవసరం. గత ఐదేళ్లలో ముగ్గురు ముఖ్యమంత్రులు మారిన నేపథ్యంలో మహారాష్ట్రలో రాజకీయ సుస్థిరత కొడిగట్టిన దీపంలా మారింది. రెండు ప్రధాన పార్టీలు నిట్టనిలువునా చీలిపోయాయి. ఉపాధి లేమి, ధరల పెరుగుదల, రిజర్వేషన్ల కోసం మరాఠాల పోరాటం వంటివి రాష్ట్రాభివృద్ధికి పగ్గాలు వేస్తున్నాయి. దీనికితోడు అనేక ప్రాజెక్టులు గుజరాత్‌కు తరలిపోవడం కూడా రాష్ట్ర ఆర్థిక ప్రగతిపై ప్రభావం చూపే అంశమే. ఈ నేపథ్యంలో నవంబర్ 20న ఓటర్లు ఇచ్చే తీర్పు మహారాష్ట్ర అభివృద్ధికి అత్యంత కీలకం కానున్నదని చెప్పవచ్చు.

## రెండో రాజధానిగా వరంగల్: మంత్రి కొండా సురేఖ



వరంగల్: దుష్టపాలన అంతమొందించి ఏడాది పాలన సందర్భంగా విజయోత్సవ సభ నిర్వహిస్తున్నామని మంత్రి కొండా సురేఖ అన్నారు. హన్మకొండ ఆర్ట్స్ కళాశాల మైదానంలో సభ ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం మంత్రులు కొండా సురేఖ, సీతక్క మీడియాతో మాట్లాడారు. ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా లక్ష మంది మహిళలతో విజయోత్సవ సభ నిర్వహిస్తున్నామని కొండా సురేఖ తెలిపారు. వరంగల్‌ను తెలంగాణకు రెండో రాజధాని కోసం అడుగులు పడుతున్నాయని ఆమె తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి వరంగల్ అభివృద్ధిపై దృష్టి సారించారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులపాలు చేసింది. గతంలో ఇక్కడ నిర్వహించిన రాహుల్ గాంధీ సభ విజయవంతమైంది. ఈ సభ కూడా విజయవంతం చేయాలి" అని కొండా సురేఖ పిలుపునిచ్చారు.

### బీఆర్ఎస్ పార్టీకే ఆ చరిత్ర ఉంది: మంత్రి సీతక్క

బీఆర్ఎస్, బీజేపీకి రాజకీయ లబ్ధి తప్ప వేరే ఆలోచన లేదని.. అందుకే అధికారులపై దాడులు చేస్తున్నారని మంత్రి సీతక్క మండిపడ్డారు. మేము మంచి పనులు చేస్తే బీఆర్ఎస్ అడ్డుకుంటోంది. హైడ్రాకు అడ్డుపడుతున్నారు. మీరు చేసిన సకల జనుల సర్వే ఏమైంది?. లిమ్కా బుక్ రికార్డు కోసమే బీఆర్ఎస్ సకల జనుల సర్వే చేసింది. కానీ మేము చేసే కులగణన ప్రభుత్వ పథకాలు సక్రమంగా అందించడానికే. బీఆర్ఎస్ పార్టీకే మూటలు ఇచ్చిన చరిత్ర ఉంది. దేశంలో అత్యధికంగా దోచుకున్న పార్టీ బీఆర్ఎస్. మాకు మూటలు మోసే అలవాటు లేదు. వాళ్లు అధికారంలో ఉన్నప్పుడు పోలీసులను మెచ్చుకున్నారు.. ఇప్పుడు తిడుతున్నారు..కొన్ని యూట్యూబ్ ఛానెల్స్ పెట్టి తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ప్రజలకు వాస్తవాలు తెలియజేసేందుకే వరంగల్ సభ నిర్వహిస్తున్నాం. ఉక్కు మహిళ ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ప్రగతి సభ నిర్వహిస్తున్నాం. మహిళలకు సంబంధించిన ప్రగతి నివేదిక వివరిస్తాం. ఆర్టీసీ బస్సులు కూడా మహిళలే నిర్వహించేలా సీఎం చర్యలు చేపడుతున్నారు. మహిళలను కోటీశ్వరులు చేయడమే మా లక్ష్యం. ఆరు గ్యారంటీల్లో... ఉచిత బస్సు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ, ఆరోగ్యశ్రీ పెంపు అమలు చేశాం" అని సీతక్క తెలిపారు.

## ఎన్నికలకు ముందు కేజ్రీవాల్ పార్టీకి కోలుకోలేని షాక్..!




**న్యూఢిల్లీ,:** ఆమ్ ఆద్మీ పార్టీ ఢిల్లీ ప్రభుత్వ మంత్రి కైలాష్ గెహ్లాట్ అకస్మాత్తుగా తన పదవికి రాజీనామా చేశారు. దీంతో పాటు ఆమ్ ఆద్మీ పార్టీని కూడా విడిచిపెట్టారు. రాజీనామాతో పాటు, పార్టీ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్‌కు రాసిన లేఖలో.. ఆప్ పనితీరుపై తీవ్రమైన ప్రశ్నలు లేవనెత్తారు. షీష్‌మహల్ నుండి యమునా నది దుర్భర స్థితి వరకు ప్రతిదానికీ ఆమ్ ఆద్మీ పార్టీదే బాధ్యత అన్నారు. గెహ్లాట్ రాజీనామాను ముఖ్యమంత్రి అతిషి ఆమోదించారు. కైలాష్ గెహ్లాట్ రాజీనామాపై ఆమ్ ఆద్మీ పార్టీ స్పందించింది. గెహ్లాట్‌పై ఈడీ, ఆదాయపు పన్ను శాఖ చర్యలు కొనసాగుతున్నాయని.. ఆయనకు బీజేపీలో చేరడం తప్ప మరో మార్గం లేదని ఆప్ పేర్కొంది. రాజ్యసభ ఎంపీ, ఆప్ నేత సంజయ్ సింగ్ మాట్లాడుతూ.. 'కైలాష్ గెహ్లాట్ రాజీనామా బీజేపీ నీచ రాజకీయాలు, కుట్రలో భాగమేనన్నారు. ఈడీ-సీబీఐ దాడులు నిర్వహించి కైలాష్ గెహ్లాట్‌పై ఒత్తిడి తేవడంతో బీజేపీ ఇచ్చిన స్క్రిప్టు ప్రకారం ఆయన మాట్లాడుతున్నారు. ఢిల్లీ ఎన్నికలకు ముందు మోదీ వాషింగ్ మెషిన్ యాక్టివేట్ అయింది. ఇప్పుడు ఈ మెషీన్ ద్వారా చాలా మంది నేతలు బీజేపీలో చేరనున్నారని అన్నారు. కేబినెట్ మంత్రి గెహ్లాట్ ఆప్‌కి రాజీనామా చేస్తూ కేజ్రీవాల్‌కు రాసిన లేఖలో ఆప్‌పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. అయితే.. ఎమ్మెల్యేగా, మంత్రిగా అవకాశం కల్పించినందుకు కేజ్రీవాల్‌కు మర్యాదపూర్వకంగా ధన్యవాదాలు తెలిపారు. అయితే అదే సమయంలో ఆమ్ ఆద్మీ పార్టీ పనితీరుపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. గెహ్లాట్ తన లేఖలో యమునా నది కాలుష్యం, ఆమ్ ఆద్మీ పార్టీని ఎక్కువగా కలవరపెడుతున్న 'షీష్‌మహల్' వివాదం గురించి కూడా ప్రస్తావించారు. ఆప్ ప్రభుత్వ మంత్రి ఒకరు మంత్రి పదవిని మాత్రమే కాకుండా పార్టీని కూడా వదిలిపెట్టడం గత ఎనిమిది నెలల్లో ఇది రెండోసారి. అంతకుముందు.. ఏప్రిల్ 10న లోక్‌సభ ఎన్నికలకు ముందు అప్పటి ఢిల్లీ ప్రభుత్వ మంత్రి రాజ్‌కుమార్ ఆనంద్ కూడా తన మంత్రి పదవితో పాటు పార్టీని విడిచిపెట్టారు. పార్టీ అగ్రనాయకత్వంపై ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. దీని తర్వాత దక్షిణ ఢిల్లీలోని ఛతర్‌పూర్ స్థానం నుండి ఎమ్మెల్యే కర్తార్ సింగ్ కూడా సెప్టెంబర్ 24న ఆప్‌ని వీడారు. అయితే ఈ ఇద్దరు నేతలు ఇప్పుడు బీజేపీలో చేరారు.

## గ్రూప్-3 పేపర్ లో సినిమాకు సంబంధించిన ప్రశ్నలు..!





**హైదరాబాద్, :** తెలంగాణలో గ్రూప్-3 పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతోన్నాయి. సోమవారంతో పరీక్షలు ముగుస్తాయి. 1,380 గ్రూప్-3 పోస్టులకు నోటిఫికేషన్ రాగా.. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 5,36,477 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. గ్రూప్-3 పరీక్షలు నవంబర్ నేటి నుంచి రెండు రోజుల పాటు నిర్వహిస్తున్నారు. మూడు పేపర్లుగా పరీక్ష ఉండగా.. ఆదివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు మొదటి పేపర్ పూర్తయింది. మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు రెండో పేపర్ నిర్వహించారు. రెండో రోజు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల మూడో పేపర్ నిర్వహిస్తారు. ఒక్కో పేపరుకు 150 మార్కులు ఉంటాయి. మొత్తం 450 మార్కులు ఉంటాయి. ప్రతి పేపర్‌లోనూ 150 ప్రశ్నలు ఉండగా.. ఒక్కో ప్రశ్నకు ఒక మార్కు కేటాయించారు. ఈ పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన అభ్యర్థులను పోస్టులకు ఎంపిక చేస్తారు. తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ భాషల్లో పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఈ పోస్టులకు ఇంటర్వ్యూ ఉండదు. కాగా పేపర్ వన్ లో సినిమాలకు సంబంధించి ప్రశ్నలు వచ్చాయి. 2024లో ప్రకటించిన 70వ జాతీయ చలనచిత్ర అవార్డుల్లో 2022 సంవత్సరానికి గాను ఉత్తమ డాక్యుమెంటరీ అవార్డు పొందినది ఏది అని ఒక ప్రశ్న వచ్చింది. దీనికి ఆప్షన్ ఏగా బ్రహ్మాస్త్ర, ఆప్షన్ బీగా కాంతార, ఆప్షన్ సీగా ముర్ ముర్స్ ఆఫ్ ది జంగల్, ఆప్షన్ డీగా ఆట్టం ఇచ్చారు. ఈ ప్రశ్నకు సమాధానం ఆట్టం. ఈ సినిమా 2024లో విడుదల అయింది. దీంతో పాటు మరొక ప్రశ్న కూడా సినిమాకు సంబంధించి ఉంది. ఆస్కార్ అవార్డు 2024కి నామినేట్ అయిన డాక్యుమెంటరీ చలనచిత్రం టు కిల్ ఎ టైగర్ దర్శకుడు ఎవరు అని ప్రశ్న వచ్చింది. ఇందులో ఆప్షన్ ఏగా కార్తికి గొన్సాల్వ్స్, ఆప్షన్ బీగా నిషా పహుజా, ఆప్షన్ సీగా ఆర్. మహదేవన్, ఆప్షన్ డీగా నిఖిల్ మహాజన్ ఇచ్చారు. ఈ ప్రశ్నకు సమాధానం నిషా పహుజా. కాగా టీజీపీఎస్సీ ఇప్పటికే విజయవంతంగా గ్రూప్-1 పరీక్షలు నిర్వహించిన సంగతి తెలిసిందే. త్వరలో గ్రూప్-2 పరీక్షలు కూడా నిర్వహించనున్నారు. డిసెంబర్ 15, 16 తేదీల్లో గ్రూప్-2 పరీక్షలు నిర్వహిస్తామని టీజీపీఎస్సీ ప్రకటించింది. ఉదయం, మధ్యాహ్నం రెండు సెషన్లలో పరీక్షలు నిర్వహిస్తామని సర్వీస్ కమిషన్ ప్రకటించింది. మొత్తం 783 గ్రూప్- 2 పోస్టుల భర్తీకి పరీక్షలు నిర్వహించనున్నారు.

## శివసేన, జనసేన ప్రజల రక్షణ కోసం ఏర్పాటైన సేనలు



**హైదరాబాద్, :** మహారాష్ట్ర బల్లార్ పూర్ బహిరంగ సభలో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్.. మరాఠీ, హిందీ, తెలుగు భాషలు కలిపి మాట్లాడారు. నా మరాఠీ లో ఏమైనా తప్పులు దొర్లితే క్షమించండి అని మొదలుపెట్టిన పవన్ కళ్యాణ్.. ఈ రెండు రోజుల్లో మరాఠీ బాగానే తెలుసుకున్నాను. శివాజీ మహరాజ్ భూమి ఐన మరాఠా గడ్డ కు నా శిరస్సు వంచి నమస్కరిస్తాను. అయోధ్య రామంమదిరం ప్రతీ అంగుళం మహత్వపూర్ణం చేసారు ఇక్కడి వారు. 500 సంవత్సరాల నిరీక్షణ ఫలితంగా రాముడికి తన స్థానం దక్కింది. మోదీ, అమిత్ షా, హైవే మేన్ ఆఫ్ ఇండియా నితిన్ గడ్కరీ ల ప్రయత్నాల ఫలితం ఇక్కడి రహదారులను చూస్తే తెలుస్తుంది. ఇక వేయడానికి రోడ్లు లేవనేంతగా రోడ్లు వేసామని చెప్పారు. నేనిక్కడకి ఓట్లు అడగడానికే రాలేదు.. ఈ నేలకు నా గౌరవం తెలపడానికి వచ్చాను. మహారాష్ట్ర అభివృద్ధి కోసం మీ అందరి సహకారం కోరడానికి వచ్చాను. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలలో ఐదో స్థానంలో ఉన్నాం.. మూడో స్థానానికి చేరుకునే ప్రయత్నంలో నిమగ్నమై ఉన్నాం. బాహుబలిలో శివగామి నడక ఆగలేదు మహేంద్ర బాహుబలిని రాజ్యాధికారానికి చేర్చడానికి.. అదే విధంగా ఇక్కడ పది సంవత్సరాల ఎన్డీఏ అధికారం కూడా కొనసాగించాలి. శివసేన, జనసేన ప్రజల రక్షణ కోసం ఏర్పాటైన సేనలు అని పవన్ కళ్యాణ్ తెలిపారు.

# రాజకీయ అస్థిరతే జార్ఖండ్‌కు శాపం




కొత్త సహస్రాబ్ది తొలి సంవత్సరంలో సరికొత్త రాష్ట్రంగా అవతరించిన జార?ండ్ మరోసారి శాసనసభ ఎన్నికలకు సిద్ధమైంది. రెండు విడతలుగా జరిగే ఎన్నికల్లో తొలి దఫా పోలింగ్‌కు బుధవారం తెర లేవనున్నది. ఐదేళ్ల క్రితం చేజారిన అధికారాన్ని తిరిగి చేజిక్కించుకునేందుకు ఎన్‌డిఎ, అధికారాన్ని నిలబెట్టుకునేందుకు జార?ండ్ ముక్తిమోర్చా హెూరాహెూరీ పోరాడుతున్నాయి. ఈసారి జార?ండ్‌లో పరిస్థితి కాస్త భిన్నంగా కనబడుతోంది. మొన్నటి లోక్ సభ ఎన్నికల్లో ఒక్క సీటూ గెలవకపోయినా ప్రధాన పార్టీలకు జార?ండ్ భాషా ఖటియాన్ సంఘర్షసమితి ముచ్చెమటలు పోయించింది. ఎనిమిది స్థానాల్లో పోటీ చేయగా, ఆరు స్థానాల్లో ఆ పార్టీ అభ్యర్థులు మూడో స్థానంలో నిలబడటం ప్రధాన రాజకీయ పక్షాలను ఆశ్చర్యానికి గురిచేసింది. విద్యావంతుడు, విద్యార్థి నాయకుడు అయిన శ్రీరామ్ మహతో ఇప్పుడు జార?ండ్ లోక్ తాంత్రిక్ క్రాంతికారి మోర్చా పార్టీని ఏర్పాటు చేసి, అభ్యర్థులను ఎన్నికల బరిలోకి దింపారు. రాష్ట్రంలో గిరిజనుల తర్వాత జనాభాలో 15 శాతానికి పైగా ఉన్న కుర్మీ కులస్థులకు ప్రాతినిధ్యం వహిస్తున్న మహతో భాష నివాసం, ఉద్యోగాలు వంటి స్థానిక అంశాలను ప్రస్తావిస్తూ ఓటర్లను ఆకట్టుకుంటున్నారు. మహతో పార్టీ ఎవరి ఓట్లను చీలుస్తుందోనని రెండు కూటములూ ఆందోళన చెందుతున్నాయి. నెల రోజులపాటు నువ్వా నేనా అన్నరీతిలో సాగిన ప్రచారపర్వంలో బిజెపి తరఫున ప్రధాని మోడీ, హెూం మంత్రి అమిత్ షా, 'ఇండియా' కూటమి తరఫున రాహుల్ గాంధీ, ఖర్గే వంటి అగ్రనేతలు వీలైనన్ని హామీలు గుప్పించి, ఓటర్లకు గాలం వేసేందుకు ప్రయత్నించారు. అమిత్ షా ఒక అడుగు ముందుకువేసి, ఎన్‌డిఎ గెలిస్తే జార?ండ్‌లో ఉమ్మడి పౌరస్మృతి అమలు చేస్తామనడం గమనార్హం. లోక్‌సభ ఎన్నికల్లో ఎస్‌టి నియోజకవర్గాల్లో బిజెపి ఓటమి చవిచూసిన నేపథ్యంలో ఆదివాసీల ఓట్లను సాధించే దిశగా ఆ పార్టీ నేతలు పడరాని పాట్లు పడుతున్నారు.బంగ్లా చొరబాటుదారులకు జెఎంఎం ఆశ్రయమిస్తూ రాష్ట్రాన్ని ధర్మసత్రంగా మార్చేస్తోందని, తాము అధికారంలోకి వస్తే చొరబాటుదారులు లాక్కున్న భూములను స్వాధీనం చేసుకుని ఆదివాసీలకు అప్పజెబుతామని నమ్మబలకడం ద్వారా గిరిజనుల ఓట్లను గంపగుత్తగా పొందేందుకు కమలనాథులు వేసిన ఎత్తుగడ ఎంతవరకూ ఫలిస్తుందో వేచిచూడాల్సిందే. ముఖ్యమంత్రి సోరెన్ జైలుకు వెళ్లాక అధికార పగ్గాలు చేపట్టిన చంపై సోరెన్‌కు బిజెపి గాలం వేసి తమ పార్టీలో చేర్చుకోవడం కూడా గిరిజనుల ఓట్ల కోసమే. ఆదివాసీలలో చంపైకి గల పలుకుబడితో జెఎంఎం ఓట్లకు గండి కొట్టాలన్నది బిజెపి ఎత్తుగడ. జార?ండ్‌లో మహిళా జనాభా కూడా తక్కువేం కాదు. ప్రస్తుత శాసనసభలో 81 స్థానాల్లో 10 చోట్ల మహిళలు అధికారంలో ఉన్నారు. జీవనోపాధి వెతుక్కుంటూ యువకులు ఇతర రాష్ట్రాలకు వలసపోవడం తో మహిళల ఓట్లే అధిక సంఖ్యలో పోలయ్యే అవకాశం ఉంది. దీనిని పసిగట్టిన బిజెపి, జెఎంఎం నేతలు మహిళల కోసం తమ మేనిఫెస్టోల్లో అనేక వరాలు కుమ్మరించారు. ఇప్పటికే ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ మహిళల ఖాతాలో నెలకు వెయ్యి రూపాయలు జమ అయ్యేలా 'మయ్యా సమ్మాన్' పథకాన్ని అమలు చేస్తున్నారు. తాము గెలిస్తే ఈ మొత్తాన్ని రూ. 2100కు పెంచుతామని బిజెపి, రూ. 2500కు పెంచుతామని జెఎంఎం హామీ ఇస్తున్నాయి. మనీలాండరింగ్ కేసులో ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ అరెస్టు కావడం తమకు కలసివస్తుందని బిజెపి పెద్దలు భావిస్తుండగా, అన్యాయంగా తనను అరెస్టు చేశారని చెబుతూ సానుభూతి పొందేందుకు సోరెన్ ప్రయత్నిస్తున్నారు. రాజకీయాలే పరమావధిగా భావిస్తూ, ప్రజా సంక్షేమాన్ని, అభివృద్ధిని విస్మరిస్తున్న నేతల పుణ్యమాని జార?ండ్ ఇప్పటికీ వెనుకబడే ఉంది. మానవాభివృద్ధి, మౌలిక వసతుల కల్పన, పరిపాలన వంటి అంశాలలో దేశంలోని అన్ని రాష్ట్రాల కంటే అట్టడుగున ఉంది. అపారమైన ఖనిజ సంపద ఉన్నా, దానిని వినియోగించుకుని రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలన్న పట్టుదల రాజకీయ నేతల్లో కొరవడిన కారణంగా రాష్ట్రాభివృద్ధి నానాటికీ తీసికట్టు నాగంభొట్లు చందంగా మారింది. అధికారం కోసం పార్టీల మధ్య కొట్లాటలు, రాజకీయ నాయకుల అవినీతి శాపంగా పరిణమించాయి. ఈ నేపథ్యంలో రాజకీయ సుస్థిరతను నెలకొల్పడంతోపాటు రాష్ట్రాన్ని ప్రగతిబాటలో నడిపించగల నేతలకు ఓటర్లు పట్టం గడితే రాష్ట్రం కొంత వరకూ తెరపినపడే అవకాశం ఉంటుంది.

# కాప్-29 సదస్సులో వివాదాల వేడి




పారిశ్రామిక యుగం కన్నా ముందటి స్థాయికి భూతాపాన్ని కనీసం 1.5 డిగ్రీల సెంటిగ్రేడ్‌కు తగ్గించాలని పారిస్ వాతావరణ సదస్సులో కుదిరిన ఒప్పందం లక్షాలను సాధించడానికి ఏటా ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యాన వాతావరణ సదస్సులు (కాప్) జరుగుతుండడం పరిపాటిగా వస్తోంది. భవిష్యత్తులో భూగోళాన్ని ఎలా రక్షించుకోవాలన్న ప్రధాన అంశాలు ఈ సదస్సుల్లో చర్చిస్తారు. వాతావరణ మార్పులను నివారించడానికి ఎలాంటి ప్రణాళికలు చేపట్టాల్సి ఉంటుందో సదస్సులోని 193 సభ్యదేశాలు చర్చించవలసి ఉంటుంది. వాతావరణ మార్పుల కట్టడికి కట్టుబడి ఉండటం ఎంతో వ్యయంతో కూడుకున్న లక్షం అయినందున వర్ధమాన దేశాలకు ఏటా 100 బిలియన్ డాలర్ల ఆర్థిక సాయాన్ని అందిస్తామని అభివృద్ధి చెందిన దేశాలు 2009 కొపెనెహెగెన్ వాతావరణ సదస్సులో ప్రతిజ్ఞ చేసినా అది ఇంతవరకు సరిగ్గా అమలు కావడం లేదు. ఈసారి వంద బిలియన్ డాలర్లకు బదులు ఒక ట్రిలియన్ డాలర్ల వరకు ఆర్థిక సాయాన్ని పెంచవలసిన అవసరం ఉందని ఐక్యరాజ్యసమితి సూచిస్తోంది. ఈ నేపథ్యంలో కాప్ 29 సదస్సు అజెర్‌బైజాన్ దేశరాజధాని బాకూలో సోమవారం ప్రారంభమైంది. ప్రారంభంలోనే 12 రోజుల ఎజెండాపై దేశాల మధ్య వివాదం తలెత్తింది. ఉక్రెయిన్, గాజా యుద్ధాలు, వాతావరణ సదస్సులంటే గిట్టని డొనాల్డ్ ట్రంప్ మళ్లీ అమెరికా అధ్యక్షునిగా అఖండ విజయం సాధించడం వంటి పరిణామాలు ఈ కాప్ 29 సదస్సుపై ప్రభావం చూపనున్నాయి.అమెరికా ప్రస్తుత అధ్యక్షుడు జో బైడెన్, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్, యూరోపియన్ యూనియన్ కమిషన్ అధ్యక్షుడు యుర్సులా వాన్‌డెర్ లెయెన్ తదితర ప్రముఖులు ఈ సదస్సుకు దూరంగా ఉంటారన్న అపోహలు వెంటాడుతున్నాయి. ఈ కాప్ 29 సదస్సుకు అజెర్‌బైజాన్ ఆతిథ్యం ఇవ్వడం కూడా వివాదాస్పదమైంది. ప్రపంచంలోనే అత్యధికంగా చమురుబావులు కలిగిన దేశంగా అజెర్‌బైజాన్ చరిత్రకెక్కింది. గత ఏడాది కాప్ 28 సదస్సు నిర్దేశించిన శిలాజ ఇంధనాల తగ్గింపు లక్షం నెరవేర్చడంలో ఈ దేశం విఫలమైంది. 2023లో ఈ దేశం ఆదాయంలో 35% చమురు, సహజవాయువుల నుంచే లభించింది. అంతకు ముందు రెండు సంవత్సరాలు ఆదాయం 50% చమురు నుంచే లభించడం గమనార్హం. అయితే 2028 నాటికి ఈ ఆదాయం 22 శాతానికి తగ్గిస్తామని అజెర్‌బైజాన్ చెబుతోంది. కాప్ 29 ఎజెండాలో ఒకటైన యూరోపియన్ యూనియన్ తాలూకు కార్బన్ బార్డర్ అడ్జస్ట్‌మెంట్ మెకానిజం(కార్బన్ సర్దుబాటు వ్యవస్థ) వంటి ఏకపక్ష వాణిజ్య చర్యలు తీసుకుంటున్నారని దేశాల మధ్య వివాదం తలెత్తింది. కార్బర్ బార్డర్ అడ్జస్ట్‌మెంట్ మెకానిజం (సిబిఎఎం) అంటే ఉద్గార ఇంటెన్సివ్ వస్తువులను ఎగుమతి చేసే దేశాలపై జరిమానా విధించడానికి యూరోపియన్ యూనియన్ ప్రవేశపెట్టిన కార్బన్ టారిఫ్‌ను సూచిస్తుంది. కానీ కార్బన్ ధరలపై విధానాలు లేవు. ఐరన్, స్టీల్, సిమెంట్, ఎరువులు, అల్యూమినియం వంటి తీవ్రమైన ఇంధనాన్ని ప్రేరేపించే ఉత్పత్తులు ఎక్కువగా భారత్, చైనా నుంచే ఆయా దేశాలకు దిగుమతి అవుతుంటాయి. ఈ ఉత్పత్తుల నుంచి వెలువడే కర్బన ఉద్గారాల ఆధారంగా పన్ను విధిస్తారు. అయితే సిబిఎఎం వల్ల కర్బన ఉద్గారాలను నిరోధించవచ్చని యూరోపియన్ కమిషన్ వాదిస్తోంది. కానీ మిగతా దేశాలు ఈ పన్ను విధానం తమ ఆర్థిక పరిస్థితికి హాని కలిగిస్తుందని, ఐరోపా దేశాలతో వాణిజ్యం మరింత భారం అవుతుందని ఆందోళన చెందుతున్నాయి. ఐక్యరాజ్యసమితి వాతావరణ నిబంధనల ప్రకారం ఏ దేశమూ మరో దేశంపై ఉద్గారాల తగ్గింపు నిబంధనలను విధించకూడదని వాదిస్తున్నాయి. ఎజెండాలో మరో వివాదాస్పద అంశం ఏమంటే వాతారణ మార్పులపై పోరాడేందుకు తగిన ఆర్థిక సాయం. అభివృద్ధి దేశాల నుంచి రావలసిన ఆర్థిక సాయానికి ప్రాధాన్యం ఇవ్వాలని భారత్, చైనాతో సహా ఆఫ్రికా దేశాలు కోరుతున్నాయి. శిలాజ ఇంధనాల వాడకం మానుకోవడంతోపాటు ఇతర సమస్యలను బ్రిటన్, అమెరికా, ఐరోపా దేశాలు పరిష్కరించేలా చూడాలని కోరుతున్నాయి. ఈ సదస్సు మొదటి రోజు సోమవారం దాదాపు 200 దేశాల దౌత్యవేత్తలు ఎజెండా పోరాటంలో గడిపినప్పటికీ, చివరగా సిబిఎఎం ప్రతిపాదనను ఇతర సంప్రదింపుల ఫోరమ్‌లకు తరలించడంతో ఒక ఒప్పందం కుదుటపడడమే కాక, ఎజెండా ఆమోదించబడింది. అయితే కొంతమంది ప్రముఖ నేతలు ఈ సమావేశం నుంచి తప్పించుకోడానికి ప్రయత్నిస్తున్నారు. ఆర్థిక నిధుల కేటాయింపులు, వాణిజ్యం, తదితర ముఖ్యమైన అంశాలపై వచ్చే 12 రోజుల్లో చర్చించి విధానపరమైన నిర్ణయాలు తీసుకోవలసి ఉంది. గత ఏడాది ప్రకృతి వైపరీత్యాలతో అల్లకల్లోలమైన వర్ధమాన దేశాల డిమాండ్లను అగ్రదేశాలు నెరవేర్చవలసి ఉంటుంది.

# ఇక అమెరికా వీసా కష్టమే!



అమెరికా అధ్యక్షునిగా డొనాల్డ్ ట్రంప్ 'అమెరికా ఫస్ట్' అనే నినాదంతోనే రెండోసారి విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఈసారి తన ప్రభుత్వ విధానాల్లో వలసదారుల విషయంలో కఠినంగానే వ్యవహరించవచ్చనే ఊహాగానాలు వెలువడుతున్నాయి. ముఖ్యంగా హెచ్1బి వీసా విషయంలో కఠినమైన నిబంధనలు అమలులోకి తెస్తారని భావిస్తున్నారు. దేశాలన్నిటికన్నా అమెరికాయే తమ భవిష్యత్ గమ్యస్థానంగా భారతీయ యువత కలలు కంటుంటారు. చదువుల కోసం, అక్కడ ఉపాధి కోసం తహతహలాడుతుంటారు. అయితే ఈ విధంగా వలస జీవితాన్ని కోరుకునే వారికి ట్రంప్ విధానాలు అడ్డంకి కావచ్చన్న ఆందోళనలు చెలరేగుతున్నాయి. ఏటా దాదాపు 10,000 మంది హెచ్1బి వీసా హెూల్డర్లతో పాటు 60,000 నుంచి 70,000 మంది విద్యార్థులు అమెరికాకు వస్తుంటారు. వీరిలో 80% కంటే ఎక్కువ మంది యువత ఐటి, ఫైనాన్స్ సంస్థల్లో పని చేస్తున్నారు. హెచ్1బి ప్రోగ్రామ్‌ను ట్రంప్ మొదటి నుంచి వ్యతిరేకిస్తూనే ఉన్నారు. అమెరికాలోని సంస్థలు వృత్తిలో నైపుణ్యం కలిగిన ఇతర దేశాలకు చెందిన వారిని హెచ్1బి వీసా ద్వారా రప్పించుకుని తాత్కాలికంగా పనిచేయించుకుంటాయి. ఇదంతా నాన్ ఇమ్మిగ్రెంట్ ప్రక్రియ. ఇప్పుడు ట్రంప్ ఈ హెచ్1బి వీసా ప్రక్రియపై ఆంక్షలు విధించవచ్చని భావిస్తున్నారు. ఈ విధంగా ట్రంప్ ఆంక్షలు విధిస్తే అమెరికాలోని భారత ఐటి సంస్థలు, ఉద్యోగులకు కష్టాలు తప్పవని ఎస్‌బిఐ తన నివేదికలో పేర్కొంది. వర్క్ వీసాల విషయంలో ట్రంప్ ఇమ్మిగ్రేషన్ నిబంధనలను మరింత కట్టుదిట్టం చేస్తే వీసా నిబంధనల్లో చెప్పుకోతగిన మార్పులు వస్తాయి. మన దేశం నుంచి అమెరికాకు వెళ్లడానికి ముఖ్యంగా తెలుగు రాష్ట్రాలకు సంబంధించి హెచ్1బి వర్క్ పర్మిట్, ఎఫ్1 స్టూడెంట్ వీసా, విజిటర్ వీసా, హెచ్ 4 డిపెండెంట్ వీసా, హెచ్3 వీసా, 1 వీసా, 01 వీసా, పివీసా, ఆర్1 రెలీజియస్ వీసా ఈ విధంగా అనేక నాన్‌ఇమ్మిగ్రెంట్ వీసాల ద్వారా అమెరికాకు వెళ్తుండటం పరిపాటిగా వస్తోంది. ఇప్పుడు ఈ వీసా నిబంధనలను పటిష్టం పేరుతో ట్రంప్ కఠినం చేస్తే ఈ అవకాశాలు చాలావరకు తగ్గిపోతాయి. ముఖ్యంగా భారత్‌లోని ఐటి ప్రొఫెషనల్స్‌కు సమస్యలు ఎదురవడమే కాకుండా ఐటి కంపెనీల ఖర్చులు పెరుగుతాయన్న ఆందోళన వినిపిస్తోంది. అమెరికాలో పనిచేస్తున్న భారత ఐటి కంపెనీల నియామక సామర్థ్యాలపై ట్రంప్ ఆంక్షల ప్రభావం తీవ్రంగా ఉండవచ్చు. దీనివలన అమెరికాలో స్థానికంగా ఉద్యోగాల కోసం భారత సంస్థలు అత్యధికంగా వనరులను కేటాయించాల్సి ఉంటుంది. ఇది కంపెనీల లాభాలపై ప్రభావం చూపుతుందని ఎస్‌బిఐ నివేదిక పేర్కొంది. అమెరికా ఫస్ట్ అన్న ఆశయానికి ఈ హెచ్1బి ప్రక్రియ దెబ్బతీస్తుందని ట్రంప్ అభిప్రాయం. ఆయన మొదటి దఫా అమెరికాను పాలించినప్పుడు వీసా తిరస్కరణలు అత్యధికంగా పెరిగాయి. అప్పుడు జారీ చేసిన నాన్‌ఇమ్మిగ్రెంట్ వీసాల సంఖ్య ఏడాదికి దాదాపు 10 లక్షల చొప్పున ఉన్నాయి. 2023లో దాదాపు 14 లక్షల మంది భారతీయులు హెచ్1బి వీసాను పొందారు. దీనికి తోడు ఇటీవల అమెరికా తీసుకున్న నిర్ణయం భారతీయ కుటుంబాలకు చెందిన వేలాది మంది పిల్లల భవిష్యత్‌కు త్రిశంకు స్వర్గంగా మారింది. చిన్న వయసులోనే తల్లిదండ్రులతో కలిసి అమెరికాకు వచ్చినవారు అక్కడే పెరిగి, చదువులు పూర్తి చేసుకుని తమకు 21 ఏళ్లు రాగానే అమెరికా ప్రభుత్వం వారిని స్వదేశానికి దయచేయండి అని చెప్పడం వివాదాస్పదంగా తయారైంది. ఇదిలా ఉండగా, అమెరికాలో ఆశ్రయం పొందడానికి దరఖాస్తులు చేసుకున్న వారి సంఖ్య ఏటేటా పెరుగుతోంది. యుఎస్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ హెూం ల్యాండ్ సెక్యూరిటీ సమాచారం ప్రకారం 2021లో భారతీయుల నుంచి వచ్చిన దరఖాస్తుల సంఖ్య 4330 గా ఉండగా, 2023 నాటికి ఈ సంఖ్య 41,330 కి పెరిగింది. మొత్తమ్మీద 202123 మధ్య ఈ దరఖాస్తుల పెరుగుదల అత్యధికంగా ఉండడం గమనార్హం. అమెరికాలో ఆశ్రయం కోసం 2021లో 63,340 దరఖాస్తులు రాగా, వీటిలో 16,550 మందికి ఆశ్రయం కోసం అనుమతులు లభించాయి. 2023 నాటికి ఈ విధమైన దరఖాస్తుల సంఖ్య ఏకంగా 4,56,750 కి పెరిగింది. ఇందులో 54,350 మందికి మాత్రమే అనుమతి లభించింది. యుఎస్ కస్టమ్స్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్ ఏజెన్సీ సమాచారం ప్రకారం గత ఏడాది అక్టోబర్ నుంచి ఈ ఏడాది సెప్టెంబర్ మధ్య కాలంలో ఎలాంటి అధికారిక ధ్రువీకరణ పత్రాలు లేకుండా అమెరికాలో అక్రమంగా ప్రవేశించడానికి ప్రయత్నించే వారిలో దాదాపు 29 లక్షల మంది దొరికిపోయారు. ఇలా పట్టుబడిన వారిలో భారతీయులు 90,415 మంది వరకు ఉండడం గమనార్హం. ఈ పరిస్థితుల నేపథ్యంలో ట్రంప్ ప్రభుత్వం ఎలాంటి విధానాలు తీసుకుంటుందో చర్చనీయాంశంగా మారింది.